ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
fb.com/vaartha
Published from Rajahmundry, Kurnool, Kadapa, Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
27-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 56 పేజీలు: 12 వెల: 6.50

పాక్‌లో ఆత్మాహుతి దాడి: ఐదుగురు చైనీయుల మృతి 5లో

ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండోసారి ఆదేశం

## ఇంటింటి ప్రచారానికి
# అనుమతి తప్పనిసరి

ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టీకరణ

అన్ని పార్టీలు నిబంధనలు పాటించాలి

స్టార్ క్యాంపెయినర్లు కూడా అనుమతి తీసుకోవాలి

సభలు, సమావేశాలకు 48 గంటలు ముందుగా దరఖాస్తు చేయాలి




**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో ఇంటింటి ప్రచారానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారుల అనుమతి తప్పనిసరని రాష్ట్రఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.సభలు,సమావేశాలతో పాటు ఇంటింటికి కరపత్రాలు పంపిణీచేయాలన్నా సువిధ యాప్ ద్వారా/నేరుగా రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలని వెల్లడించారు.ఇది కచ్చితంగా తప్పనిసరి పాటించాల్సిన నిబంధనన్నారు. ఈ విషయాన్ని సీఈవో ముఖేష్‌కుమార్ మెయిల్ సమాచారంలోను ఆయా పార్టీలకు రాసినలేఖల్లోను స్పష్టీకరించారు.ప్రతి రాజకీయ పార్టీ నిబంధనవళిని గుర్తించి అమలు చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించే స్టార్ క్యాంపెయినర్లు, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వీడియో కవరేజ్ వాహనాల అనుమతులను ప్రధాన ఎన్నికల అధికారి వద్ద తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి అనుమతులు కూడా సీఈవో వద్దనే పొందాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకటి అంతకంటే ఎక్కువ జిల్లాల్లో ఊరేగింపులు,యాత్రలు, ర్యాలీలు నిర్వహించినట్లయితే ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరి అన్నారు.ప్రతి రిటర్నింగ్ అధికారి వద్ద ప్రచార అనుమతులు దరఖాస్తులు,పర్యవేక్షణ అనుమతులు లభిస్తాయన్నారు. సభలు, సమావేశాలకు 48గంటల ముందు అంటే రెండురోజుల ముందు ఎన్నికల రిటర్నింగ్ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు.పోలింగ్ ముగిసే సమయానికి 48గంటలు ముందు ఎటువంటి ప్రచారాలకు అనుమతులు ఉండవు, పోలింగ్ రోజు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించడానికి ఒక్కో అభ్యర్థి ఒక వాహనంతో పాటు ఆయన తరపున ఎన్నికల ఏజెంట్‌కు మరో వాహనానికి అనుమతినిస్తామన్నారు. లోక్‌సభ అభ్యర్థులకైతే వీరితోపాటు ఆయన పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆ పార్టీ కార్యకర్తలు/ఏజెంట్ వాహనానికి అనుమతి ఉంటుంది.ఇందులో డ్రైవర్‌తో పాటు ఐదుగురు వ్యక్తుల కంటే ఎక్కువమంది వెళ్ళడానికి వీలులేదు,ఏస్థాంఅధికారుల వద్ద ఎటవంటిఅనుమతులకు దరఖాస్తులుచేసుకోవచ్చునేది ఎన్ని >>2

## 21 జిల్లాల్లో విస్తృతంగా
# 'బస్సు యాత్ర'

నేడు ఇడుపులపాయలో ఆరంభం

21 రోజుల తర్వాత ఇచ్ఛాపురంలో ముగింపు

'మేము సిద్ధం' యాత్రకు కదలివస్తున్న జనం: సిఎం జగన్



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ప్రజల్లో ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వసనీయత ఉందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.గత ఎన్నికలల్లో దాదాపు చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి వారి అవసరతలు, అభిప్రాయాలను తీసుకున్న తరువాతనే నూతన మేనిఫెస్టో పూర్తిస్థాయిలో రూపకల్పన చేస్తామన్నారు.ఎన్నికలు రాగానే విపక్షాలు జనం మధ్యకు వచ్చి అయిదేళ్ళ మన ప్రజాప్రభుత్వ విధానాలపై విషం చిమ్ముతున్నాయన్నారు.వారు చేసే బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏ హామీలను ప్రజలకు ఇచ్చిందో కుడా గుర్తించలేని స్థితిలో ఉంటుందన్నారు.ఎన్నికల ప్రచారంలో తప్ప ఆపార్టీ మేనిఫెస్టో మళ్ళీ కన్పించదన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు.అధికార వైకాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి సిద్ధమగుతుంది.ఇప్పటికే పలు పర్యాయాలు ఇంటింటికి ప్రచారం నిర్వహించిన అధికారపార్టీప్రాంతీయంగా "సిద్ధం'భారీబహిరంగ సభలను >>2



మంగళవారం రాష్ట ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాకు వినతిపత్రం అందజేస్తున్న వర్ల రామయ్య

# గీత దాటుతున్న ప్రభుత్వ అధికారులు

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వర్ల రామయ్య ఫిర్యాదు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అధ్యక్షతన అన్ని రాజకీయపార్టీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి టిడిపి తరపున పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, విశ్రాంత ఐఎఎస్ అధికారి కృష్ణయ్య, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘానికి ఎన్నో ఫిర్యాదులు చేశామని కానీ నేటికీ వాటిపై చర్యలు లేవని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన, బేఖాతరు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ప్రభుత్వ అధికారిగా ఉన్న సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి బహిరంగంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. >>2

## మా జెండాలు మూడయినా
# అజెండా ఒక్కటే

అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో డ్రగ్స్, గంజాయి వ్యవస్థల్ని ప్రక్షాళన చేస్తా

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, రెండు నెలల్లోనే డిఎస్సీ నిర్వహణ

మేం బిజెపితో కలిస్తే తప్పేంటి?: కుప్పం 'తెలుగుయువత' సమావేశంలో చంద్రబాబు



మంగళవారం కుప్పంలో తెలుగుయువత కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త:** తాము భారతీయ జనతా పార్టీతో జతకలిశామని తమను కొందరు ప్రశ్నిస్తున్నారని అయిదేళ్ల వైఎస్సార్సీ చేసింది ఏంటని ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు ప్రశ్నించారు. మంగళవారం కుప్పం టిడిపి కార్యాలయ ఆవరణలో జరిగిన తెలుగుయువత కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్సీ భాజపాకు పార్లమెంటులో మద్దతు పలకలేదా?అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలరాదని ముందుకు వచ్చారని అలాగే బిజెపి సైతం ముందుకు రావడంతో మూడుపార్టీల కలయిక జరిగిందన్నారు. తమ జెండాలు మూడుఅయినా అజెండా మాత్రం ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలన్నారు. కేంద్రం సహకారం లేకుంటే అభివృద్ధి జరగదని చంద్రబాబు పేర్కొన్నారు. గాడి తప్పిన పాలన గాట్లో పెట్టేందుకు తాను ఏ త్యాగానికి అయినా సిద్ధమన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యంకాదన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు,పెట్టుబడులు రాలేదన్నారు.అమరా >>2



అనకాపల్లి వైఎస్సార్సీ అభ్యర్థిగా
## ముత్యాలనాయుడు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి పార్లమెంటు స్థానానికి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది.ఇక్కడ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పోటీచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంల 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాలు వైఎస్సార్సీపీ ప్రకటించింది. అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిని ప్రకటించలేదు.లోక్‌సభ నియోజకవర్గంలోని సామాజిక వర్గాల సమీకరణ ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని బూడి ముత్యాల నాయుడిని ఇక్కడ నుంచి వైఎస్సార్సీపీ పోటీకి నిలబెట్టింది.సీఎం జగన్ అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గంలోని కీలక నేతలు, పార్టీ శ్రేణులతో సంప్రదింపుల తరువాత బూడిని ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసారంటున్నారు.నియోజకవర్గంలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకుని కొప్పుల వెలమ వర్గానికి చెందిన >>2

## తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత

లిక్కర్ స్కాంలో రెండు వారాల రిమాండ్ విధించిన ఢిల్లీ కోర్టు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్సి కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు రెండు వారాల జుడిషియల్ రిమాండు విధించింది. ఈ నెల 15వ తేదీన కవితను



హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి మొదటి దఫాగా వారం రోజులు, రెండవ దఫాగా మూడు రోజుల పాటు ఈడీ కస్టడీలో కవిత వుండడం తెలిసిందే. ఈడీ కస్టడీ మంగళవారం ముగియడంతో ఈడీ అధికారులు నేరుగా రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా లిక్కర్ స్కాంలో కవిత పాత్ర గురించి ఈడీ అధికారులు కోర్టుకు నివేదిక రూపంలో వివరించారు. ఈ కేసు లో కవిత కుట్రదారు అని, అబ్దిదారు కూడా అని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో కలిసి ఈ స్కాంను నడిపారని ఈడీ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో కవితకు 15 రోజుల పాటు రిమాండు విధించాలని, ఆమెకు ఎట్టిపరిస్థితుల్లోనూ బెయిల్ >>2



## 3 పార్టీల పొత్తు
# చరిత్రాత్మకం

ఇక జగన్ పార్టీ ఓటమి ఖాయం, అన్నిరంగాల్లో పెరిగిపోయిన అవినీతి

బిజెపి పదాధికారుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బిజెపి,టీడీపీ,జెఎస్పీల పొత్తు చారిత్రాత్మక అవసరమని మాజీ కేంద్రమంత్రి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ఈ మూడు పార్టీల పొత్తు దెబ్బకు సీఎం జగన్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూస్తుందన్నారు.విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ కార్యకర్తల(పదాదికారుల) సమావేశం జరిగింది.పార్టీ జాతీయ నేతలు సిద్దార్‌నాథ్‌సింగ్,అరుణ్‌సింగ్‌లు హజరైన ఈ కార్యక్రమంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వివిధ రంగాలు,వర్గాలకు చెందిన వారిని పురందేశ్వరి కషాయి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు పార్టీల కలయిన త్రివేణి సంగమంగా అభివర్ణించారు.ఏపీలో అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నదే బీజేపీ అధిష్టానం నిర్ణయం అన్నారు.ఈ పొత్తుల వలన ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు.పొత్తులవల్ల పార్టీలో చాలామంది ఆశావహుకులకు నిరాశ ఎదురైంది.రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్దితుల రీత్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.పార్టీని నమ్ముకున్నవారికి ఎటువంటి ఇబ్బంది ఎదురు కాదని,వారికి తగిన న్యాయం లభిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవస్దలను తమ చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు.భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారు.అప్పులు భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు.సచివాలయాలె తాకట్టు పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా రాసారా? అని ఓ వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతే అని ఆరోపించారు.మహిళల పుస్తెలు తెగినా నాసిరకం మద్యం తాగిస్తామనే రీతిలో జగన్ వ్యవహరిస్తున్నారన్నారు.నా,నా అంటూ సీఎం జగన్ చెప్పే వర్గాలకు ఏం న్యాయం చేసారన్నారు.వారికి చెందిన అభివృద్ధి నిధులను దారి మళ్ళించారన్నారు.ఇదేనా జగన్ వారికి చేసిన న్యాయం అన్నారు.ఏపీ అభివృద్ధికి బిజెపి అంకితమై పనిచేస్తోందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన చూస్తున్నాం,సీఎం జగన్‌ను అధికారంలోంచి దించాలన్నదే రాష్ట్రంలో పొత్తు పార్టీల లక్ష్యమన్నారు.ప్రతి కార్యకర్త బిజెపి అభ్యర్దులనే కాదు, జనసేన,టీడీపీ అభ్యర్దులు గెలిచేందుకు కృషి చేయాలన్నారు.ఏపీలో అధికారంలోకి కూటమి వస్తే రామరాజ్యం వస్తుందన్నారు.జాతీయ నేతలు సిద్దార్‌నాథ్‌సింగ్,అరుణ్‌సింగ్‌లు మాట్లాడుతూ దేశంలో ఎన్టీఏ కూటమి ఈ సారి ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధిస్తుందన్నారు.భారతీయ జనతాపార్టీ బలం ఏపీలోను బలీయంగా ఉందన్నారు. పోటీ చేస్తున్న అన్ని స్దానాల్లోను విజయం సాధించే విధంగా నాయకులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణంగా మూడు >>2

# బిజెపిలో చేరనున్న అసోం పిసిసి చీఫ్ 5లో





సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణలోని సూర్యాపేట జిల్లా పోలీస్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారుల సమీక్ష

# అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టంగా నిఘా

ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల మధ్య సమన్వయంతో ఏర్పాట్లు

మద్యం, నగదు, విలువైన వస్తువుల అక్రమ రవాణాలకు చెక్

**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా, తెలంగాణాలోని సూర్యాపేట జిల్లాల పోలీస్, రెవిన్యూ శాఖల ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోగల రాంకో సిమెంట్స్ లెర్నింగ్ కేంద్రంలో మంగళవారం ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. సార్వత్రిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు గల అవకాశాలపై క్షుణ్ణంగా సమీక్షించిన ఉన్నతాధికారులు ఈమేరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగేందుకు రెండు జిల్లాల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని నిర్ణయించారు. వివరాల్లోకి వెళితే ఎన్‌టిఆర్, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు ఎస్ డిల్లీరావు, ఎస్ వెంకట్రావు, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతిరాణా టాటా, సూర్యాపేట ఎస్‌పి బికె రాహూల్‌హెగ్డే, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి సంపత్‌కుమార్‌తోపాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌ఓలు, రెవిన్యూ-పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటి, వాణిజ్యపన్నుల శాఖ, జిఎస్‌టి, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రా-తెలంగాణా రాష్ట్రాల సరిహద్దు వెంబడి నగదు, మద్యం, విలువైన వస్తువులు తదితర అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారం తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించారు. సభలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించే క్రమంలో ఈసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు జిల్లాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు (ఎస్ఎస్‌టి), స్టాటిక్ సర్వేలైన్స్ >>2



మంగళవారం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల్లో నీరు లేదని చూపుతున్న చంద్రబాబునాయుడు

# వైఎస్సార్సీ డ్రామా కంపెనీ మూసివేసే స్థితి: చంద్రబాబు

## రాష్ట్రం బ్రాండ్‌ను దెబ్బతీశారు.. బ్రెజిల్ అధ్యక్షుడికి ట్వీట్ చేసిన విజయసాయిరెడ్డి జవాబు ఇవ్వాలి

## వలంటీర్ల ఫోన్లను సరెండర్ చేసుకోవాలి..

## కుప్పంలో సెట్టింగ్‌లు వేసి జగన్ అడ్డంగా దొరికారు

**కుప్పం/రామకుప్పం, మార్చి 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ఐదేళ్ల డ్రామా ముగిసిందని, డ్రామా కంపెనీ మూసేసే స్థితి వచ్చేసిందని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం రామకుప్పం మండలం రాజుపేట వద్ద గత నెల 26న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన హంద్రీ-నీవా కాలువలను చంద్రబాబు పరిశీలించారు. స్వయంగా నీళ్లులేని కాలువల్లో కొంతదూరం నడిచారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ ఇచ్చిన జిఓలు, నొక్కిన బటన్లు అన్నీ డమ్మీలేనని విమర్శించారు.కుప్పంలో సిఎంజగన్ సెట్టింగ్‌లు వేసి అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్ ప్రారంభించిన నీళ్లు మరుసటిరోజుకే లేకుండాపోయాయన్నారు. అక్కడ బిగించిన గేట్లు కూడా అద్దెకు తెచ్చినవేనన్నారు. ట్యా ంకర్లలో నీళ్లు తెచ్చి కాలువల్లో నింపారన్నారు. ప్రాజెక్టుల విషయంలో సిఎం జగన్ లాంటి యాక్టర్ వస్తాడని డైరెక్టర్లు కూడా ఊహించి ఉండరని విమర్శించారు. కుప్పం భూమిపై నడిస్తే అరిగిపోతారని రెండుచోట్ల హెలిప్యాడ్లు ఏర్పాటుచేయించుకుని హెలికాప్టర్‌లో వచ్చి వెళ్లి తననే కుప్పంలో ఓడిస్తానని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. ప్రజలు ఛీత్కరించుకుంటారనే ఇంగితజ్ఞానం లేదా అని ప్రశ్నించారు.సిఎం జగన్ హెలికాప్టర్‌లో తిరిగితే రోడ్లపై చెట్టు కొట్టేస్తారని కొన్ని రోజులు పోతే భవనాలు కూడా కొట్టేస్తారని వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఓట్లేసిన పాపానికి ఇలా చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో భూరికార్డులు మార్చేస్తున్నారని లేకుంటే 22ఎలో పెడుతున్నారని పేర్కొన్నారు. డికెటి, ప్రభుత్వ,ఆలయభూములు కొట్టేస్తున్నారన్నారు. బ్రిటీష్ హయాం నుంచే ఏపిలో పకడ్బందీగా భూముల జమాబందీ లెక్కలు ఉన్నాయన్నారు. ప్రజల భూముల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు అని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసిన సిఎం జగన్‌ను ప్రజాకోర్టులో శిక్షించాలన్నారు.రాష్ట్రంలో ఉన్న వలంటీర్ల ఫోన్లను ఎన్నికల కమీషన్ సరెండర్ చేసుకోవాలని పేర్కొన్నారు. బ్రెజిల్ దేశాధ్యక్షుడికి ఎ2 విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్‌చేశారో జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సంధ్య ఆక్వాకు 25వేల కోట్ల డ్రగ్స్ వస్తే అధికారులు ఎందుకు అడ్డుపడ్డారని ప్రశ్నించారు. తప్పులు చేసిన వైఎస్సార్సీనేతలు తమపై ఎదురుదాడి చేయడం దారుణమన్నారు. కుప్పానికి తానేం చేశానో చిన్నపిల్లాడు కూడా చెబుతాడన్నారు. వైఎస్సార్సీ పాలనలో కుప్పం అభివృద్ధి ఆపేశారన్నారు. జగన్‌కు ఓట్లేస్తే తల్లికి ద్రోహంచేసినట్లేనని పేర్కొన్నారు. అధికారంలో వచ్చాక కుప్పం రెస్కోను కొనసాగిస్తామన్నారు.సమావేశంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, మాజీఎమ్మెల్సీ గౌనివారిశ్రీనివాసులు,ఆనందరెడ్డి, మునస్వామి,చిన్నికృష్ణ, చలపతి పాల్గొన్నారు.

# అనుమతి తప్పనిసరి

>>కల అధికారి స్పష్టంగా వివరించారు..జిల్లా స్థాయి ప్రచారాల్లో పాల్గొనే నాయకుల వాహనాలకు, హెలికాప్టర్, హెలిప్యాడ్ లకు తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారుల అనుమతి అవసరమన్నారు.జిల్లా స్థాయి ప్రచారాలను కవర్ చేసే వీడియో వాహనాలకు, సభలు, సమావేశాలు జరిగే ప్రాంగణాల్లో ఏర్పాటు చేసే భారీ బెల్యూన్స్ కు.జిల్లా వ్యాప్తంగా పర్యటించే వాహనాలకు జిల్లా ఎలక్షన్ ఆఫీస్ అనుమతిని తప్పని సరిగా తీసుకోవాలి. లోక్‌సభ,అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నుంచి కొన్ని అనుమతులు పొందవచ్చు. సమావేశాలు, ఊరేగింపులు,ర్యాలీలు,వీధి సమావేశాలతో పాటు అక్కడ వాడే లౌడ్ స్పీకర్లుకు,తాత్కాలిక పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాలకు, ప్రచార వాహనాలకు,ఇంటింటి ప్రచారానికి సమావేశ ప్రాంతాల్లోని బారికేడ్ల ఏర్పాటుకు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా పోటీ చేసే అభ్యర్థి పర్యటించే ఒక వాహనానికి అనుమతి కోసం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుమతి ఉంటే సరిపోతుంది.

లోక్‌సభ/ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఏజెంట్ పర్యటించ డానికి ఒక వాహనానికి, లౌడ్ స్పీకర్లు,స్పీకర్లతో కూడిన వాహనాలకు, కరపత్రాల పంపకం, జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్ ప్రదర్శనకు ఒక్కో పోలింగ్ నియోజకవర్గానికి ఒక పార్టీకి ఒకే వాహనం పరిమితులు ఇస్తారు.

## మా జెండాలు మూడయినా అజెండా ఒక్కటే

>> వతిని సర్వనాశనం చేశారని, పోలవరాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యలు, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు.రాష్ట్రంలో ప్రజలు బయట తిరిగే స్థితిలో లేరన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన జగన్ దోపిడీ పాలనకు శ్రీకారం చుట్టాడన్నారు. గ్రానైట్, ఇసుక, బైరైటీస్, అల్యూమినియం ఖనిజాలుదోచారన్నారు. మద్యంతో వచ్చిన ఆదాయం చాలక గంజాయి, డ్రగ్స్‌తో డబ్బుసంపాదించాలని చూస్తున్నారని విమర్శించారు. అధికారంలో వచ్చిన వందరోజుల్లోనే డ్రగ్స్,గంజాయి వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని చంద్రబాబు ప్రకటించారు.

**యువత జీవితాల్ని జగన్ చీకటిమయం చేశారు :** రాష్ట్రంలో ఉన్న యువత జీవితాలను సిఎం జగన్ చీకటి మయం చేశారని చంద్రబాబు విమర్శించారు. మోసాల్లో దిట్ట జలగన్న జగన్ అని పేర్కొన్నారు. ఏటా జనవరిలో జాబ్ కేలండర్ ఏమైందని, డిఎస్సీ ఏమైందని ప్రశ్నించారు. యువతకు ఇచ్చేది వాలంటీర్లు, ఫిష్ మార్కెట్లో ఉద్యోగాలా అనిప్రశ్నించారు. గ్రూప్ 1 పోస్టులు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చా యన్నారు. రాష్ట్రంలో పుట్టిన వ్యక్తి పెట్టుబడులు పెట్టాలని చూస్తే వాటాలు అడిగి అమరరాజాను తరిమేశారన్నారు. ఐదేళ్ల పాలనలో రూపాయి పెట్టుబడి లేదు, ఉద్యోగాలు లేవని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో 12 లక్షల కోట్లు అప్పులు చేసిన అప్పుల అప్పారావు జగన్ అని వ్యాఖ్యానించారు.

**అధికారంలో రాగానే రెండు నెలల్లో డిఎస్సీ :** అధికారంలో వచ్చిన రెండు నెలల్లోనే డిఎస్సీ నిర్వహిస్తామని చంద్రబాబు ప్రకటించారు.అలాగే ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ప్రతినెలా మూడువేల వంతున నిరుదో ్యగ భృతి అందిస్తామన్నారు.యువతకు మండల కేంద్రాల్లో వర్క్‌స్టేషన్లు ఏర్పాటుచేస్తామన్నారు.వర్క్ ఫ్రంహోం విధానం తెస్తామన్నారు.సమావేశంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, జిల్లా తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, రాష్ట్ర కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుయువత కోఆర్డినేటర్ సత్యేంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రతాప్, మహిళా నాయకురాలు భారతి, తెలుగుయువత, ఐటిడిపి నేతలు మణి, వెంకీ, పార్థసారథి, శరవణ, బాలు, మునెప్ప,బాలాజీ, నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటుతున్న ప్రభుత్వ అధికారులు

>> విద్యార్థులకు చదువు చెప్పటం మానేసి వారితో ఎన్నికల సర్వే చేయిస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ విసి ప్రసాద్‌రెడ్డిపై ఈసికి ఫిర్యాదు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న లోకేష్ కారును 3రోజుల్లో 4 సార్లు ఎన్నికల కోడ్ సాకుతో తనిఖీలుచేపట్టారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో లోకేష్ గెలవబోతున్నారని, తెలిసేసరికి కావాలని లోకేష్‌ను టార్గెట్ చేశారని దుయ్యబట్టారు. లోకేష్ కారులో రూ.8 కోట్లు దొరికినట్టు సజ్జల భార్గవరెడ్డి ఫేక్ ప్రచారాలుచేయిస్తున్నారని వర్ల రామయ్య దుయ్యబట్టారు. దీనిపై పోలీసులకు, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసి 3 రోజులు అవుతోందని తెలిపారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎన్నికల కమిషనర్‌కు మరోసారి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ముకేష్‌కుమార్ మీనా సానుకూలంగా స్పందించారని అచ్చెన్నాయుడు తెలిపారు. తప్పకుండా వివరణ తీసుకుంటామని హామీనిచ్చారని అన్నారు.



మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్ గంటా నరహరి

# వైఎస్సార్సీలోకి భారీగా వలసలు

## పలు జిల్లాలకు చెందిన టిడిపి,జనసేన నేతలు చేరిక

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీలోకి టీడీపీ, జనసేన నుంచి భారీ వలసలు కొనసాగుతున్నాయి.మంగళవారం సీఎం జగన్ సమక్షంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన టీడీపీ.జనసేన నేతలు అధికార వైఎస్సార్సీపీలో చేరారు.సూళ్ళూరుపేట,వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన వేనాటి రామచంద్రారెడ్డి, మస్తాన్ యాదవ్, మాజీ ఎంఎల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి,గోరకపూడి చిన్నయ్యదొర, విశాఖపట్టణానికి చెందిన పలువురు సీనియర్‌నాయకులు వైకాంగ్రెస్‌లో చేరారు.జీవి రవిరాజు,బొగ్గు శ్రీనివాస్,బొడ్డేటి అనురాధ(జనసేన)లకు సీఎం జగన్ వైస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గాజువాక ఎంఎల్‌ఏ అభ్యర్థి,మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖనార్త్ ఎంఎల్‌ఏ అభ్యర్థి కేకే రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విజయవాడకు చెందిన పలువురు టీడీపీ కార్పొరేటర్లు,జనసేన నాయకులు సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిపోయారు.జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్తినరాము, మాజీకార్పొరేటర్లు గండూరి మహేష్, నందెపు జగదీష్, కొక్కిలిగడ్డ దేవమణి, టీడీపీ నాయకులు కోసూరు సుబ్రహ్మణ్యం(మణి), గోరంట్ల శ్రీనివాసరావు తదిత రులు వైకాంగ్రెస్‌లో చేరారు.ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ వేస్ట్ వైఎస్సార్సీఎమ్మెల్యే అభ్యర్థిదేవినేని అవినాష్,పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజంపేట టీడీపీఇన్‌చార్జి గంటా నరహరి సీఎం సమక్షంలో వైఎస్సార్సీలో చేరిపో యారు. వైఎస్సార్సీరీజనల్ కో-ఆర్డినేటర్ పీవి మిధున్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్సీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపాల్గొన్నారు.నూజీవీడు మాజీఎంఎల్‌ఏ చిన్నం రామకోటయ్య వైకాంగ్రెస్‌లో చేరారు.

## 21 జిల్లాల్లో విస్తృతంగా 'బస్సుయాత్ర'

>> నిర్వహించింది. సిద్ధం సభలు పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో తీసుకుని వచ్చిన జోష్ తగ్గకుండా ఎక్కడిక్కడ ప్రచారం సాగిస్తోంది.ఈ క్రమంలో పార్టీ ప్రచారానికి మరింత ఊపును తీసుకుని వచ్చే దిశలో సీఎం జగన్ "మేము సిద్ధం" బస్సు యాత్రతో 21 జిల్లాల్లో పర్యటిస్తారు.21 బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. ప్రజల మధ్యకు వెళ్ళి వారి అభిప్రాయాలను,సూచనలను,అవసరతలను స్వయంగా అడిగి తెలుసుకుంటారు.ఈ బస్సు యాత్ర ఈ నెల 27న కడప జిల్లా ఇడుపులపాయలో ప్రారంభమవుతుంది.అక్కడ దివంగత వైఎస్సార్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద ఆయన నివాళులర్పించిన తరువాత బస్సుయాత్ర జరుగుతుంది.ఇది 21 రోజుల పాటు జరిగి ఉత్తరాంధ్రలోని ఇచ్ఛాపురంలో ముగుస్తోంది.మేమంతా సిద్ధం కార్యక్రమం బస్సు యాత్ర బుధవారం తొలిరోజున ఇడుపులపాయలో సీఎం జగన్ ప్రారంభిస్తారు.వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా సీఎం జగన్ ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ఎర్రగుంట రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద సీఎం జగన్ విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకన్యకాపరమేశ్వర సర్కిల్, సినీ హబ్,ఆర్టీసీ బస్టాండ్., శివాలయం వీధి, రాజీవ్ సర్కిల్, కొర్రపాడు రోడ్డు మీదుగా బస్సు యాత్ర జరుగనుంది.ఐదు గంటలకు పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించనున్నారు.జనంలోకి జగన్ కార్యక్రమానికి అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధం చేసింది.ఆయన బస్‌లో అవసరతలను బట్టి బస చేసేందుకు అన్ని సదుపాయాలు సమకూర్చింది. జనయాత్రలో విరామం లభిస్తే విశ్రాంతి తీసుకోవడానికి బస్సులో అన్ని ఏర్పాట్లు చేసింది.మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా జనంలోకి వెళ్తున్న దశలో రాష్ట్రమంతటా పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆదేశించారు.అంతే కాకుండా ఆయన మంగళవారం పార్టీ వర్గాలకు కీలకంగా పలు మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ అయిదేళ్ళలో సంక్షేమం,అభివృద్ధి కీలకంగా అడుగులు ముందుకు వేసామన్నారు.అనుకున్న లక్ష్యాలను సాధించామన్నారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:232 | DAY - KUIL SERIES Dr No:232 |
| 1st Prize Rs.100000/- 641663 | 1st Prize Rs.100000/- 396967 |
| 2nd Prize Rs.7000/- 70821 | 2nd Prize Rs.7000/- 61139 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14054 21731 23457 29692 35075 | 08809 28723 39239 52635 59887 |
| 41622 57932 68201 78117 84274 | 60971 62579 69437 81140 93791 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0114 0225 1411 1818 4184 4311 5122 | 2536 3635 4391 6425 7843 7917 8055 |
| 6463 7397 8616 | 8692 9371 9818 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0060 1995 3270 4758 7074 8043 8086 | 0165 1019 1277 3268 3563 5923 6049 |
| 8635 8820 9618 | 6624 8053 9173 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1373 3380 4509 6220 7711 9312 | 0225 1749 3028 4753 6065 7015 8805 |
| 0121 1570 3422 4730 6239 7961 9500 | 0545 1825 3659 4757 6340 7052 9022 |
| 0389 1749 3493 4851 6421 8093 9506 | 0643 2041 3667 4790 6468 7113 9055 |
| 0585 1785 3578 5226 6444 8097 9545 | 0673 2354 3676 5277 6553 7270 9091 |
| 0640 1880 3716 5304 6476 8235 9611 | 0735 2420 3865 5347 6611 7482 9121 |
| 0703 1898 3769 5488 6484 8323 9662 | 0912 2500 3979 5386 6717 7538 9321 |
| 0798 2105 3975 5549 6503 8363 9684 | 0983 2560 3999 5460 6730 7671 9658 |
| 0830 2111 4066 5553 6693 8434 9698 | 0991 2634 4081 5462 6735 7818 9823 |
| 0915 2172 4221 5597 6800 8499 9810 | 1024 2659 4135 5650 6780 8010 9863 |
| 1105 2381 4265 5696 6968 8711 9966 | 1047 2740 4215 5690 6844 8013 9965 |
| 1142 2598 4343 5739 6976 8713 | 1063 2742 4301 5703 6907 8111 |
| 1159 2723 4375 5740 7204 8817 | 1073 2814 4324 5722 6919 8220 |
| 1263 2879 4400 5748 7222 8827 | 1095 2816 4558 5762 6956 8288 |
| 1340 3118 4404 5962 7476 9027 | 1377 2840 4595 5769 6985 8423 |
| 1357 3363 4497 6131 7531 9034 | 1594 2931 4655 5896 6987 8677 |

| ROSA DEAR SUPER TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:232 | DAY - DEAR SERIES Dr No:232 |
| 1st Prize Rs.100000/- 842450 | 1st Prize Rs.100000/- 754571 |
| 2nd Prize Rs.7000/- 77877 | 2nd Prize Rs.7000/- 35134 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14646 22431 34485 40382 43984 | 01819 13099 23818 47931 51158 |
| 55729 80033 84339 94339 99443 | 54190 64441 65471 70721 90428 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1073 1667 1744 2101 5464 5634 7823 | 0478 0517 0739 1703 2379 3417 4863 |
| 9538 9667 9793 | 5827 7910 8137 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0413 2067 2810 4298 4494 4901 6732 | 1122 1682 2273 2783 5212 5354 6063 |
| 8023 9058 9124 | 6465 7127 9278 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1237 2165 3591 5295 6811 8602 | 0065 1170 3075 4526 5507 7246 9015 |
| 0164 1269 2228 3678 5306 7096 8899 | 0070 1231 3169 4618 5541 7332 9102 |
| 0176 1439 2257 3682 5498 7105 8974 | 0230 1311 3254 4694 5600 7600 9213 |
| 0250 1573 2287 3700 5515 7124 9013 | 0265 1339 3400 4755 5628 7785 9308 |
| 0372 1645 2424 3981 5676 7184 9259 | 0397 1365 3584 4781 5718 7968 9594 |
| 0379 1687 2482 4122 5725 7409 9679 | 0529 1504 3602 4813 5773 8014 9728 |
| 0545 1833 2484 4258 5801 7544 9705 | 0563 1711 3826 4832 6049 8120 9793 |
| 0571 1881 2707 4353 5887 7586 9724 | 0568 2020 4128 4973 6476 8307 9819 |
| 0602 1888 2710 4641 6137 7637 9779 | 0652 2035 4217 5012 6512 8386 9820 |
| 0707 1922 2953 4742 6155 7801 9827 | 0657 2263 4228 5062 6589 8550 9883 |
| 0855 1975 2997 4820 6303 8004 | 0700 2459 4300 5066 6601 8558 |
| 0879 2008 3179 4908 6351 8430 | 0715 2490 4341 5103 6629 8567 |
| 0916 2037 3317 4925 6428 8503 | 0851 2589 4418 5119 6760 8608 |
| 1099 2066 3435 5131 6503 8540 | 0876 2593 4484 5366 6779 8836 |
| 1213 2144 3484 5184 6517 8583 | 0889 2617 4514 5426 6857 8964 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:232 | DAY - VAIRAM SERIES Dr No:91 |
| 1st Prize Rs.100000/- 513876 | 1st Prize Rs.50000/- 564402 |
| 2nd Prize Rs.7000/- 38360 | 2nd Prize Rs.7000/- 34323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10636 23867 25803 27702 29077 | 00433 14681 24759 26771 29153 |
| 29859 43411 74972 84664 90029 | 49533 53570 75871 83635 97874 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0469 2188 2364 3016 3449 3627 4146 | 0183 1926 3293 3523 5259 5332 6749 |
| 5208 5380 7731 | 7052 7352 7722 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0209 1943 4165 4721 5706 6618 8653 | 0891 1614 2279 2905 3550 6975 7751 |
| 9189 9746 9786 | 8891 8930 9995 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1545 2922 4458 5906 7780 8848 | 0007 1764 2924 4692 6240 7612 9037 |
| 0042 1718 2950 4549 5996 7863 8891 | 0056 1795 2947 4746 6325 7656 9202 |
| 0351 1859 3054 4723 6039 7963 8956 | 0117 2002 3002 4922 6332 7821 9298 |
| 0364 2145 3202 4911 6079 8076 9079 | 0148 2021 3274 5167 6365 7897 9369 |
| 0531 2321 3221 4955 6085 8084 9090 | 0206 2111 3434 5186 6387 7971 9383 |
| 0623 2339 3478 5106 6102 8168 9185 | 0283 2126 3742 5233 6489 7974 9477 |
| 0708 2480 3704 5288 6332 8204 9246 | 0404 2198 3745 5267 6607 8223 9574 |
| 0813 2656 3814 5669 6334 8271 9666 | 0431 2238 3941 5320 6764 8621 9792 |
| 0965 2685 4255 5693 6634 8358 9832 | 0587 2307 4086 5373 7028 8803 9796 |
| 1051 2732 4292 5754 6752 8396 9861 | 0595 2603 4143 5478 7107 8835 9937 |
| 1116 2759 4301 5791 7153 8486 | 0631 2694 4310 5837 7238 8879 |
| 1212 2784 4321 5801 7155 8572 | 1052 2719 4421 5966 7293 8898 |
| 1233 2835 4379 5824 7203 8654 | 1409 2731 4477 6013 7295 8933 |
| 1265 2862 4431 5846 7304 8658 | 1516 2847 4487 6095 7469 8935 |
| 1416 2913 4446 5856 7675 8660 | 1641 2876 4495 6172 7565 8984 |

| NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:232 | DAY - MANI SERIES Dr No:91 |
| 1st Prize Rs.50000/- 877645 | 1st Prize Rs.50000/- 218724 |
| 2nd Prize Rs.7000/- 35402 | 2nd Prize Rs.7000/- 26069 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07499 10987 14717 20995 28776 | 03784 07526 13614 22422 24646 |
| 61391 64773 74215 81319 96754 | 31908 49013 63128 77452 93275 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0440 1839 2357 2736 2792 4259 6324 | 0332 2327 2359 3434 3647 5761 5863 |
| 7030 7333 8261 | 7420 7695 9018 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1037 2083 2713 2823 3049 3175 4143 | 2932 3164 3219 3262 4299 4676 4730 |
| 6300 7704 7780 | 5142 8731 9101 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 0967 2572 4467 6175 7975 9378 | 0013 1336 2293 3773 5722 7670 9088 |
| 0132 1065 2699 4581 6241 8039 9438 | 0059 1388 2507 3854 5885 7860 9102 |
| 0167 1069 2764 4677 6322 8131 9490 | 0082 1592 2551 3858 5892 7884 9197 |
| 0209 1106 2765 4912 6443 8219 9558 | 0157 1645 2638 3897 6223 7899 9394 |
| 0322 1217 2774 4915 6481 8236 9572 | 0314 1680 2664 4016 6235 8081 9413 |
| 0385 1470 2862 4981 6485 8377 9619 | 0354 1687 2750 4236 6311 8145 9442 |
| 0399 1514 2966 5269 6698 8396 9646 | 0416 1795 2835 4277 6318 8278 9480 |
| 0417 1536 3125 5373 6744 8439 9886 | 0439 1924 2860 4343 6424 8391 9737 |
| 0608 1554 3568 5409 6848 8464 9913 | 0587 1962 2947 4436 6435 8462 9847 |
| 0667 1602 3640 5653 6907 8599 9997 | 0660 1986 2949 5109 6828 8539 9971 |
| 0683 1731 3650 5753 7121 8648 | 0724 2067 3105 5389 7005 8777 |
| 0753 2206 3790 5785 7453 8920 | 0771 2098 3197 5467 7167 8809 |
| 0767 2249 3911 6042 7471 8975 | 0948 2142 3266 5565 7240 8839 |
| 0782 2353 4041 6060 7523 9038 | 1143 2170 3349 5576 7423 8921 |
| 0948 2456 4265 6097 7867 9349 | 1161 2247 3477 5694 7531 9011 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:232 | DAY - VISHNU SERIES Dr No:232 |
| 1st Prize Rs.50000/- 939337 | 1st Prize Rs.50000/- 742433 |
| 2nd Prize Rs.7000/- 27188 | 2nd Prize Rs.7000/- 63876 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02961 16427 19691 23388 35184 | 09377 16741 23617 25034 26302 |
| 46260 46276 60820 65485 91055 | 26528 27410 36234 42945 67916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0822 4967 5155 6366 6741 7077 7228 | 2271 3433 5285 5330 5996 6107 6307 |
| 7889 8166 9500 | 6882 6952 7902 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1934 2503 3281 3450 7349 7739 8119 | 1665 2034 2699 4671 5726 6814 8014 |
| 8452 8764 9940 | 8691 8724 9437 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1493 3771 4960 6561 7918 9408 | 0120 1737 3124 4123 5400 6257 8653 |
| 0297 1930 3865 4979 6608 8088 9444 | 0242 1760 3169 4127 5444 6672 8743 |
| 0316 1940 3905 4986 6623 8128 9558 | 0279 1821 3201 4210 5449 6775 8788 |
| 0346 2104 3963 5103 6858 8200 9635 | 0329 1827 3206 4374 5497 7056 9004 |
| 0375 2280 4097 5171 6980 8390 9649 | 0609 1865 3260 4589 5522 7430 9309 |
| 0391 2337 4278 5343 7048 8533 9749 | 0829 1968 3292 4607 5577 7438 9504 |
| 0404 2480 4324 5345 7087 8647 9772 | 0897 1976 3322 4822 5583 7458 9687 |
| 0547 2545 4488 5366 7186 8750 9787 | 1041 2047 3331 4914 5595 7554 9822 |
| 0733 2644 4498 5508 7211 8935 9816 | 1104 2197 3537 4927 5660 7689 9856 |
| 0976 2972 4578 5619 7259 9151 9878 | 1209 2320 3643 5043 5747 7783 9862 |
| 1096 3230 4692 5749 7372 9197 | 1245 2668 3724 5049 5754 7922 |
| 1211 3330 4705 6131 7443 9224 | 1301 2670 3812 5133 5864 8217 |
| 1235 3482 4763 6308 7473 9275 | 1313 2767 3832 5153 5954 8417 |
| 1317 3551 4863 6446 7558 9328 | 1355 2833 3852 5223 6088 8487 |
| 1333 3692 4891 6472 7884 9340 | 1688 3072 4077 5350 6201 8613 |

| SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:26/03/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:232 | DAY - LION SERIES Dr No:91 |
| 1st Prize Rs.50000/- 454189 | 1st Prize Rs.50000/- 929198 |
| 2nd Prize Rs.7000/- 87215 | 2nd Prize Rs.7000/- 97203 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19641 21671 32611 43524 54667 | 18249 18636 29783 31908 42878 |
| 65522 76268 87730 98228 98637 | 53835 64612 75372 86365 97711 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0700 1635 1818 1838 1976 2331 7678 | 0012 1268 3037 4906 5208 6967 7466 |
| 8028 8376 9987 | 8169 8956 9980 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0518 1736 3692 5518 5848 6342 8326 | 0901 1402 1993 2433 4499 5357 8194 |
| 8847 9232 9245 | 9079 9356 9464 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1451 3424 4927 6700 7541 9290 | 0119 1624 3459 5211 6952 8118 9134 |
| 0318 1597 3585 5052 6751 7558 9461 | 0122 1626 3528 5436 7110 8316 9170 |
| 0341 1604 3798 5227 6796 7606 9578 | 0149 1867 3568 5489 7155 8380 9233 |
| 0833 1707 3810 5388 6880 7972 9716 | 0203 1994 3737 5675 7185 8401 9417 |
| 0836 2002 3836 5454 6932 8020 9746 | 0423 2048 3761 5780 7201 8406 9422 |
| 0863 2151 3890 5455 6981 8061 9758 | 0460 2107 3804 5820 7235 8517 9437 |
| 0864 2366 4188 5697 7052 8165 9786 | 0499 2300 3862 5895 7493 8536 9730 |
| 0865 2459 4230 6042 7054 8204 9809 | 0594 2343 3911 6035 7608 8590 9769 |
| 0883 2670 4476 6180 7060 8367 9938 | 0595 2472 4045 6266 7712 8618 9859 |
| 0892 2697 4546 6192 7061 8552 9969 | 0598 2484 4458 6337 7761 8640 9955 |
| 1096 2873 4579 6231 7089 8900 | 0600 2687 4495 6356 7776 8671 |
| 1228 2958 4692 6467 7262 8909 | 0621 2705 4535 6545 7821 8786 |
| 1248 3114 4761 6649 7368 8946 | 0642 2795 4767 6680 7931 8890 |
| 1267 3208 4768 6656 7450 9209 | 0681 2855 5010 6894 7987 9094 |
| 1272 3310 4893 6658 7465 9222 | 1121 3129 5080 6912 8113 9120 |

## తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత

>>ఇవ్వరాదని వారు కోరారు. కవిత పలుకుబడి కలిగిన వ్యక్తి అని, ఆమె తండ్రి మాజీ ముఖ్యమంత్రి అని, ఈ తరుణంలో ఆమెకు బెయిల్ ఇస్తే కేసు విచారణపై ప్రభావం పడుతుందని, సాక్షులను ప్రభావితం చేసే వీలుందని వారు వివరించారు. ఈ కేసు లో ఇంకా కొందరు నిందితులను ప్రశ్నిస్తున్నామని, అవసరం అయితే వారితో కలిసి కవితను విచారించాల్సి వుంటుందని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు. మరో వైపు కవిత తరపు న్యాయవాది ఆమెకు మధ్యంతరబెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. కవిత కుమారుడికి పరీక్షల షెడ్యూల్ వెలువడినందున మధ్యంతర బె యిల్ ఇవ్వాలని కో రారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి కవితకు రెండు వారాల రిమాండు విధించారు. కాగా కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పి టిషన్‌పై ఏప్రిల్ ఒక టవ తేదీన విచారణ చేస్తామని ఆయన ప్రకటించారు. కాగా జైల్లో కవితకు ఇంటి భోజనానికి కోర్టు అనుమతించింది. దీని తరువాత కవితను ఈడీ అధికారులు తీహార్ జైలుకు తరలించారు.

**కోర్టులో తేల్చుకుంటా, అప్రూవర్‌గా మారబోను కోర్టులో కవిత వెల్లడి:** కాగా తనకు రిమాండు విధించిన తరువాత కవిత రౌస్ అవెన్యూ కోర్టులో మీడియాతో మాట్లాడారు. తనపై మనీలాండరింగ్ కింద కేసు నమోదైనట్లుగా చెబుతున్నా వాస్తవానికి ఇది పొలిటికల్ లాండరింగ్ కింద నమోదయ్యిందని ఆమె తెలిపారు. తనపై నమోదైన అక్రమ కేసులను తాను కోర్టులో తేల్చుకుంటానని, ఎట్టిపరిస్థితుల్లోనూ అప్రూవర్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో ఒక నేరగాడు బిజెపిలో చేరగా మరో నేరగాడికి ఆ పార్టీ ఎంపి టికెట్ ఇచ్చిందని, మరో నేరగాడయితే ఏకంగా 50 కోట్ల రూపాయల ఎలక్ట్రోరల్ బాండ్లను ఆ పార్టీకి ఇచ్చాడని కవిత ఆరోపించారు. నన్ను జైల్లో పెట్టినంత మాత్రాన బిజెపి గెలిచినట్లు కాదని ఆమె చెబుతూ జై కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు.

## ముత్యాలనాయుడు

>> నాయుడిని రంగంలోకి దింపింది అధికార పార్టీ.ప్రస్తుతం ఎంఎల్‌ఏగామాడుగుల నియోజకవర్గంనుంచి బూడి ముత్యాల నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మాడుగుల నుంచి ఎంఎల్‌ఏ అధికార పార్టీ అభ్యర్థిగా ఆయన కుమార్తె ఈర్లీ అనురాధను ఎన్నికల బరిలోకి దింపింది వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఇక ముత్యాల నాయుడికి ప్రత్యర్ధిగా భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా సీఎం రమేష్ పోటీలో ఉంటారు. ఆయన ఆది వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు.

# కట్టుదిట్టంగా నిఘా

>>బృందాలు (ఎస్‌ఎస్‌టి) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కూడా సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. జగ్గయ్యపేట మండల పరిధిలోని ముక్త్యాల, గరికపాడు, వత్సవాయి తదితర సరిహద్దు చెక్‌పోస్టులు ముఖ్యమైనవన్నారు. చాలా కీలకమైన గరికపాడు చెక్‌పోస్టును ఇప్పటికే బలోపేతం చేశామన్నారు. అవసరం మేరకు మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈచెక్‌పోస్టులు గం.24ల పాటు పనిచేస్తున్నాయని, సరిహద్దు ప్రాంత గ్రామాల్లో గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సర్దిహద్దు సమన్వయ సమావేశంతో సత్ఫలి తాలు వస్తాయని, గొప్పమేలు జరుగుతుందని విజయవాడ సిపి క్రాంతిరాణా టాటా అభిప్రాయ పడ్డారు. నాలుగైదు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఐదు ఉమ్మడి చెక్‌పోస్టులు ఉన్నాయని, 9 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతోపాటు మరో ఆరు చెక్‌పోస్టులను జిల్లాలోపల పనిచేస్తున్నాయని, అవసరమైన పక్షంలో వీటి సంఖ్య పెంచు తామని అన్నారు. గత పదిరోజుల్లో ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.1.5కోట్ల మేర నగదుతోపాటు మొత్తం రూ.3.60కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు తెలిపారు. గరికపాడు చెక్‌పోస్టు వద్ద రూ.50 లక్షల నుండి రూ.60లక్షల వరకు నగదు సీజ్‌చేశామన్నారు. సూర్యాపేటజిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా ఇన్‌ఫర్మేషన్ షేరింగ్ తదితర విషయాల ద్వారా మంచి సహకారం లభించిందన్నారు. తమ కూడా ఎన్‌టిఆర్ జిల్లా అధికార యంత్రాంగంతో భాగస్వాములమై శాంతియుతంగా ఎన్నికలు జరిపేందుకు కర్తవ్యోముఖులమవుతామని అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్‌పి బికె రాహూల్ మాట్లాడుతూ సరిహద్దులోని చెక్‌పోస్టులను పోలీస్ కంట్రోల్‌రూం, ఎన్నికల కంట్రోల్‌రూమ్‌లకు అనుసంధానించినట్లు వెల్లడించారు. సమావేశంలో సూర్యాపేట జిల్లా ఉన్నతాధికారులను ఎన్‌టిఆర్ జిల్లా అధికారులు స్నేహపూర్వకంగా శాలువాల తో సత్కరించారు. సమావేశంలో నందిగామ ఆర్‌డీఓ ఏ రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌డీఓ జి వెంకటేశ్వర్లు,కోదాడ ఆర్‌డిఓ సిహెచ్ సూర్యనారాయణ, ఎల్‌డిఎం కె ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్, రవాణా తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# 3 పార్టీల పొత్తు చరిత్రాత్మకం

>> పార్టీల మధ్య అవగాహన,ఎన్నికల వ్యూహరచనకు సంబంధించిన నిర్వహించిన సమావేశంలోను పురందేశ్వరి పాల్గొని ప్రసంగించారు.బిజెపి అసెంబ్లీ అభ్యర్ధుల జాబితాను ఈ సాయంత్రానికి విడుదల చేసే అవకాశం ఉందని తెలిపారు.భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఆరు ఎంపీ స్థానాలకు అభ్యర్ధులను ప్రకటించింది.ఇందులో వలస రాయళ్ళకే అయిదు కేటాయించారని బిజెపి రాష్ట్ర పార్టీలోని మరో వర్గం ఆరోపిస్తుంది.రాష్ట్ర పార్టీలో చోటు చేసుకుంటున్న తాజా పరిస్థితులపై ఎంపీ జీవీఎల్ నరసిం హరావు, సోము వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి,సత్యకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వీరెవ్వరు నేటి సమావేశానికి హాజరు కాలేదు. మరో పక్క టీడీపీని బిజెపి తమకు కేటాయించిన అనపర్తి సీటుకు బదులుగా రాజమండ్రినగర పరిధిలో మరో సీటును కోరుతున్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

**తేది: 27-03-2024,బుధవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
విదియ ఉ 5:07 , చిత్త సా 4:15
వ,రా 10:24 -12:10,
దు:ఉ 11:57 - 12:46,
శుభ సమయం ఉ.9:15-10:05,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:**ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**వృషభ:**తాత్కాలిక వ్యాపారాలు ప్రారంభిస్తారు . ఫుడ్ వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం:** కొత్త స్నేహాలు కొంచెం చేదు అనుభవాలకు కారణం. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం:** కారణాలు లేకుండా గొడవలు పడేవారు ఎక్కువ అవుతారు.

**సింహం:** కొత్త వ్యాపారాలపై దృష్టి సాధిస్తారు . కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**కన్య:** పాత వ్యాపారాలు కలుసు బాటు కావడం లేదని అవి పక్కన పెట్టాలని ఆలోచిస్తారు.

**తుల :** కొత్త స్నేహాలు, ఇంట్లో కలహాలకి కారణం . ఆరోగ్యం జాగ్రత్త.

**వృశ్చికం:**అనారోగ్య సమస్యలులో చిక్కుకుంటారు. విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సాంకేతిక విద్య పై ఆసక్తి చూపుతారు.

**మకరం :**మిత్రులతో ఏర్పడిన కలహాలు తొలగుతాయి. పాత బాకీలు తీరుస్తారు.

**కుంభం:**ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అపోహల బారిన పడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయవాడ కానూరులో భారీ అగ్ని ప్రమాదం

## - భారీగా ఆస్తినష్టం, తప్పిన పెనుముప్పు



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లో కానూరులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. న్యూ ఆటోనగర్‌లోని ఆయిల్ శుద్ధి చేసే కేంద్రంలో మంగళవారం ఉదయం 8గంటల ప్రాంతం ఉవ్వెత్తున మంటలు చెలరేగాయి. దాంతో ఆ ప్రాంతమంతా పొగదట్టంగా అలముకుంది. దీంతో ఆ ప్రాంత వాసులు భయంతో పరుగులు తీసారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలార్పే వాహనంతో అక్కడికి చేరుకున్నాయి. అత్యంత చాకచక్యంతో అగ్ని మాపక సిబ్బంది ఎగసిపడుతున్న మంటలను అదుపు చేసి, పక్కకు వ్యాపించకుండా నియంత్రించారు. న్యూ ఆటోనగర్ తగిన అనుమతి లేకుండా నిర్వహిస్తు ఆయిల్ శుద్ధి కేంద్రంలో ఈ ఘటన విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ ద్వారా చోటుకుందని ప్రాథమిక అగ్నిమాపక సిబ్బంది అంచనా వేస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకున్న సమయంలో కర్మాగారంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్తి నష్టం మాత్రం భారీగానే జరిగిందంటున్నారు. నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాద ఘటనపై ఫైర్ సిబ్బంది ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి, ప్రమాదం చోటు చేసుకున్న ఆయిల్ శుద్ధి చేసే కేంద్రం యాజమానులను నుంచి వాంగ్మూల నమోదు చేసారు. ఈ ఘటనకు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటన స్థలంలో పూర్తి స్థాయిలో మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. సకాలంలో స్పందించి ఈ మంటలను అదుపు చేయడం వలన భారీ ప్రమాదాన్నే నియంత్రించామని తెలిపారు. లేకపోతే మంటలు సమీప ప్రాంతానికి విస్తరించి, పెనునష్టం జరిగి ఉండేదని వ్యాఖ్యానించారు.

వేసవి కాలం రీత్యా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విజయవాడ నగరంలో ఎండలు మండుతున్న దృష్ట్యా ఆయా సందర్భాల్లో అగ్ని వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్తుకు సంబంధించి జాగ్రత్తలు పాటించాలన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఫ్యాప్సీ ఆన్‌లైన్ శిక్షణ


**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని సూక్ష్మ,చిన్న,మధ్య,.తరహా రంగాలకు చెందినఔత్సాహిక ప్రోత్సహక పారిశ్రామిక వేత్తలకు ఫ్యాప్సీ ఆన్‌లైన్ శిక్షణను అందిస్తోంది. దీని వలన వారు నాణ్యమమైన పదార్థాల ఉత్పాదన, తయారీ, మార్కెటింగ్ రంగాల్లో నిపుణతను సాధించాడని వీలవుతుంది. రాష్ట్ర స్థాయిలో ఎంటర్ ప్రెన్యూనర్ షిప్ డెవలప్‌మెంట్ ప్రోగాం కింద ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అవకాశాలపై ఆన్‌లైన్ విధానం ద్వారా సర్టిఫికేట్ కోర్సు ఔత్సాహిక ప్రోత్సహక పారిశ్రామిక వేత్తలకు నిర్వహిస్తుంది. రాష్ట్ర వాణిజ్యమండళ్ళ, పరిశ్రమల సమాఖ్య (ఫ్యాప్సీ) ఈ శిక్షణను ఈ నెల 27 నుంచి వారం రోజుల పాటు ఇస్తోంది. ఆహర పదార్థాల తయారీ, సేవారంగాల్లో యూనిట్లు ఏర్పాట్లు చేసుకున్న వారి మరింత మెరుగైన అవకాశాల కల్పన ఆయా రంగాల్లో నిపుణులు ఈ కోర్సు ద్వారా అవగాహన కల్పిస్తారు. ఎంఎస్ఎంఈ రంగంలో నిపుణులు, సీఎలు, లీగల్ ఇంప్లిమెంటర్లు, మార్కెటింగ్ నిపుణులు, వివిధ శాఖల ద్వారా ఈ శిక్షణను అందిస్తారు. ఈ కోర్సు వివరాలకు ఫోన్‌నెంబరు 939142281, 87122 31969ల్లోను, ఈ మెయిల్‌ఐడీ అన్ని చిన్న ఇంగ్లీషు అక్షరాల్లో దుర్గాప్రసాద్ ఎట్‌రేట్ ఎఫ్‌ఎపీసీఐ.ఇన్‌లలో సంప్రదించాలని ఫ్యాప్సీ తెలిపింది. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య,. తరహా రంగాలకు చెందినఔత్సాహిక ప్రోత్సహక పారిశ్రామిక వేత్తలకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఫ్యాప్సీ తన ప్రకటనలో వివరించింది. సూక్ష్మ, చిన్న, మధ్య,. తరహా రంగాలకు చెందిన పరిశ్రమలనుంచి నాణ్యమైన వస్తువులను వినియోగదారుడు కోరుకుంటాడు. ఆ దిశలో ఉత్పత్తయిన పదార్థాలకు మార్కెట్ అత్యవసరం. ఇందుకు సంబంధించిన శిక్షణ వారం రోజుల పాటు సూక్ష్మ, చిన్న, మధ్య,. తరహా రంగాలకు చెందిన వారి ఫ్యాప్సీ అందజేస్తోంది.

# పార్టీ నిర్వహణకు రూ.10కోట్లు విరాళంగా అందించిన పవన్



పార్టీ కోశాధికారి ఎవి రత్నంకు విరాళం చెక్కులను అందజేసిన పవన్‌కళ్యాణ్. చిత్రంలో నాగబాబు తదితరులు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన పార్టీ నిర్వహణ అవసరాల నిమిత్తం రూ.10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. జనసేన పార్టీ ఉన్నతి కోసం మొదటి నుంచి తనస్వార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తూ వస్తున్నారాయన. తన పారితోషికం నుంచి ఎప్పటికపుడు పార్టీకే కాకుండా సామాజిక సేవలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు విరాళం ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే తాజాగా జనసేన పార్టీ నిర్వహణ అవసరాల నిమిత్తం రూ.10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు సమక్షంలో పార్టీ కోశాధికారి ఎవి రత్నంకు విరాళం చెక్కులను అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించటానికి మోతిలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్యమానికి విరాళంగా ఇచ్చేవారని, ఆ రోజుల్లో తమ సొంత డబ్బును వెచ్చించిన తీరు గొప్పది అని అన్నారు. ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్‌ను సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా జనసేన సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నావంతుగా ఇపుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమితనతం రూ.10 కోట్లను అందిజేస్తున్నానని అన్నారు. ఇది పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తు న్నానని అన్నారు. జనసేన పార్టీ ప్రయాణానికి సగటుకూలి తన చిన్నపాటి సంపా దనలో రూ. వందల పక్కన పెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతున్నారని అన్నారు. ఓ బెల్దారీ మేస్త్రీ రూ.లక్ష విరాళం అందించారని పవన్ చెప్పారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని , ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా దగ్గర ఉన్న డబ్బును పార్టీ కోసం అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, పంచకర్ల సందీప్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తదితరులున్నారు.



# అర్చకునిపై వైఎస్సార్సీ నేత దాడిని ఖండిస్తున్నాం

## -కాలితో తన్నడం, కొట్టడం హేయమైన చర్య: చంద్రబాబు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్చకుడు అంటే దేవుడికీ, భక్తుడికీ మధ్య అనసంధానకర్తగా భావించి కాళ్లకు మొక్కే సంప్రదాయం మనది అని..అటువంటి పూజారులను భక్తుల సమక్షంలోనే కాలితో తన్నడం, కొట్టడం హేయమైన రాక్షసచర్య అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడ నగరం దేవాలయం వీధిలోని శివాలయంలో అర్చకులపై వైసిపి నేత చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వైసిపి నేతల అధికార మదానికి, మన సంస్కృతి, సంప్ర దాయాల పట్ల ప్రభుత్వానికి ఉన్నచిన్న చూపు నకు ఇది నిదర్శనమని బాబు పేర్కొన్నారు.. ఈ ప్రభుత్వం వచ్చాక కొన్నాళ్లు వరుసగా దేవాలయాల్లోని దేవతా విగ్రహాలపై దాడులు జరిగాయని, ఒక్క కేసులోనూ నిందితులపై చర్యలు లేవని చంద్రబాబు తెలిపారు. ఇపుడే ఏకంగా గుడిలోని అర్చకులపైనే దాడిచేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నిందితుడిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు మంగళవారం నాడు ట్వీట్ చేశారు.

# సిఎం కార్యాలయం అధీనంలోకి ఆర్థిక శాఖ సిఎఫ్‌ఎంఎస్ వ్యవస్థ

## -'కోడ్' అమల్లో ఉన్నా.. ముఖ్యమంత్రి ట్విట్టర్ హ్యాండిల్‌లో జగన్ ఫొటో, పథకాల సమాచారం

## - రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ, ఓఎస్డీలపై ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థిక శాఖలో పారదర్శకత కోసం తెచ్చిన సిఎఫ్ఎంఎస్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని, ఆర్థికశాఖ ఆధీనంలోఉండాల్సిన సిఎఫ్ఎంఎస్‌ను సిఎం కార్యాలయం ఆధీనంలోకి తీసుకుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఈ మేరకు రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ సత్య నారాయణ, ఓఎస్డీ ధనుంజయ్‌రెడ్డిలపై ఎన్నికల కమిషన్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.. సత్య నారాయణ, ధనుంజయ్‌రెడ్డి ఇద్దరూ కలిసి నిధులను దారి మళ్లిస్తున్నారని పేర్కొన్నారు.. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వైసిపికి మద్దతుగా నిలిచే కాంట్రాక్టర్లకు సిఎఫ్ఎంఎస్ ద్వారా డబ్బులుచెల్లిస్తున్నారని లేఖలో తెలిపారు.. ఎన్నికల ప్రచార సమయంలో సిఎం కార్యాలయంల నుంచే అనేక చెల్లింపులు జరుగు తున్నాయని తెలిపారు. వెంటనే ప్రత్యేక స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు.. ఫైనాన్స్ సెక్రటరీ సత్య నారాయణ, ఓఎస్డీ ధనుంజయ్ రెడ్డిలను తక్షణమే విధులనుంచి తప్పించాలని అచ్చె న్నాయుడు తన లేఖలో విజ్ఞప్తిచేశారు. ఎన్ని కల కోడ్ అమలులోకి వచ్చినా ఇంకా ముఖ్య మంత్రి ట్విట్టర్ హ్యాండిల్లో జగన్ ఫొటో ఉండటంపై అచ్చెన్నాయుడు అభ్యంతరం తెలిపారు. ఎన్నికల కోడ్ తరుణంలో సిఎం ట్విట్టర్ హ్యాండ ల్‌లో సంక్షేమ పథకాలపై చారిత్ర సమాచారం ఉందని తెలిపారు. సిఎంకు సంబంధించి అన్ని ఫొటోలు, సంక్షేమ పథకాల సమాచారం ప్రభుత్వ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి తొలగించాలని, ఎన్నికల కోడ్‌ను విస్మరించినందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు.


# చేనేత కుటుంబం మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలి

## - ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన చేనేత కుటుంబ సభ్యులు పాలసుబ్బారావు, ఆయన భార్య, కుమార్తె మరణాలకు కారకులైన అధికార, అనధికార వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు.. ఈ సంఘటన మొత్తంపైన సమగ్రమైన న్యాయవిచారణ జరిపించాలని బిసి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తన కుటుంబానికి చెందిన భూమిని తమకు కాకుండా ప్రభుత్వ రికార్డులను తారుమారు చేయటంలో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ పాత్రధారులైన వాందరిపైనా ఆత్మహత్య ప్రోద్భలం నేరం కింద కేసు నమోదు ఏసి, చట్టపరంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.. ఆ భూమి పెద్ద కుమారెన లక్ష్మీప్రసన్నకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కోరారు.

# తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ 'ఎల్లో కార్ట్' ఆవిష్కరణ



వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన హీరో నారా రోహిత్

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం అయిన తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఒక వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది..టిడిపి ఇపుడు లైఫ్ స్టైల్‌లోనూ భాగం అవ్వబోతోందని తెలిపింది. ఇందులో భాగంగా 'యెల్లో కార్ట్' (ఎల్లోకార్ట్.ఇన్) అనే వెబ్‌సైట్‌ను అందులో బాటులోకి తెచ్చినట్టు పేర్కొంది..తాజాగా ఈ సైట్‌ను ప్రముఖ సినీహీరో నారా రోహిత్ ఆవిష్కరించారు. టిడిపి థీమ్‌తో రూపొందించిన టీషర్టులు, క్యాప్‌లు, బ్యాడ్జీలు, కాఫీమగ్‌లు అందుబాటులో ఉంటాయని తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షురాలు తేజస్వి పొడపాటి, ప్రతినిధులు వెల్లడించారు.

# టిడిపి రాష్ట్ర కమిటీలో నూతన నియామకాలు

## - పొలిట్‌బ్యూరో లోకి రెడ్డి సుబ్రహ్మణ్యం, జాతీయ ప్రధాన కార్యదర్శిగా కెఎస్ జవహర్

## - విశాఖ, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా గండి బాబ్జి, బివి వెంకటరాముడు


## వెల్లడించిన అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈ క్రింది నాయకులను పార్టీ పదవుల్లో నియమించినట్టు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. వివరాలిలా ఉన్నాయి. పొలిట్ బ్యూరో సభ్యునిగా రెడ్డి సుబ్రహ్మణ్యం, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కెఎస్ జవహర్, విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షునిగా గండి బాబ్జి, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షునిగా బివి వెంకటరాముడు,

రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్య కార్యదర్శులుగా సిఎం సురేష్, మన్నే సుబ్బారెడ్డి, కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులుగా ముదునూరి మురళికృష్ణంరాజు, వాసురెడ్డి ఏసుదానులను నియమించినట్టు అచ్చెన్నాయుడు తెలిపారు.

**సస్పెన్షన్ ఎత్తివేత:** ప్రొద్దూటూరు నియోజకవర్గానికి చెందిన ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, చింతకుంట కుత్బుద్దీన్‌లపై ఉన్న సస్పెన్షన్‌ను తొలగించటమైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# శివరాత్రి వెళ్లినా పూర్తికాని వాహనాల మండప నిర్మాణం



అర్థాంతరంగా ఆగిన వాహనాల మండపం

**శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు మహాశివరాత్రి ముందు పోలోమని అభివృద్ధి పనులంటూ జనాలను ఇబ్బంది పెట్టేసారు. తీరా శివరాత్రి పూర్తి అయిన తరువాత అభివృద్ధి పనుల ఊసే లేదు. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులో రాజగోపురం, బిక్షాల గాలిగోపురం మధ్య వాహనాల మండపం ఉండేది. దానిని రాజగోపురం నిర్మాణం సమయంలో కూలగొట్టారు. పునర్నిర్మాణాన్ని తెలుగుదేశం హయాంలో చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ చొరవ చూపక పోవటంతో పనులు మందగించాయి. గతంలో కాంట్రాక్టర్‌ను తొలగించి అధికార పార్టీ కి చెందిన ఓ అనుయాయునికి అప్పగించారు. ఆయన శిలాఫలాకాన్ని వేసేంత వరకు ఊపులో ఉన్న అధికారులు కానీ కాంట్రాక్టర్‌లో కనిపించలేదు. దాంతో మళ్ళీ పాత కాంట్రాక్టర్‌కే పనులు అప్పగించారు. సుమారు పదిసంవత్సరాలుగా శిలాఫలకాలకు పరిమితమైన వాహనాల మండపం పనులు మరో సారి శ్లాబ్ లెవల్‌కు వచ్చి ఆగాయి. శివరాత్రికి వాహనాల మండపంలో స్వామి అమ్మవార్లను దించి వాహనాలపై ఎక్కించాలన్న ప్రయత్నం ఫలించలేదు. శాస్త్రానికి విరుద్ధంగా ప్రయత్నాలు ఆదిలోని విమర్శలను ఎదుర్కొంది. దాంతో పందిళ్ళలోనే కార్యక్రమాలు సాగాయి. శివరాత్రి ముగిసి 15రోజులు అవుతున్నా ఎక్కడ వేసిన రాయి అక్కడే అన్నట్లు మారింది. శివరాత్రి ముగిసింది. పనుల నిర్వహణ ఆగిందన్నట్లు మారింది. జనం ఇంకా మళ్ళీ పనులు మొదలు కావాలంటే మరో శివరాత్రి రావాలేమో అని చర్చించుకుంటున్నారు. వాహనాల మండపం నిర్మాణానికి ఇక్కడ దశాబ్దాలుగా ఉన్న పూజ్యబాపూజి విగ్రహం మండపం ఉండేది. అయితే ధర్మకర్తల మండలి చైర్మెన్ ఆఘమేఘాల మీద రాత్రికి రాత్రి ఆ విగ్రహాన్ని మండపాన్ని తొలగించారు. వెంటనే దానిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కానీ గాంధీ బొమ్మను ఎక్కడో మూల పడేసారు. తమ అవసరం తీరిన తరువాత పట్టించుకోలేదు. రాయి సిద్ధం కానీ అధికారులు కాంట్రాక్టర్ల వెంట పడి పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

# తిరుమల సమాచారం

## టిటిడి క్రోధి నామసంవత్సరం పంచాంగం రెడీ




**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం తెలుగునూతన సంవత్సరం ఉగాది రోజునుండి అందుబాటులో ఉండే శుభముహూర్తాలు, తిధులు, నక్షత్ర యోగాలు తదితర వివరాలతో ఉన్న పంచాంగం ముద్రించింది. ఈ పంచాంగం మంగళవారం సాయంత్రం నుండి తిరుమలలో భక్తులకు అందుబాటులో ఉంచింది. 75 రూపాయలు ధరతో ఈ ఏడాది రంగుల పేజీలతో పంచాంగం విడుదల చేసింది. త్వరలోనే మిగిలిన అన్ని ప్రాంతాల్లో భక్తులకు టిటిడి పంచాంగాలు అందుబాటులోకి వస్తాయి,

## శ్రీవారి సుప్రభాత సేవలో సుప్రీం న్యాయమూర్తి హృషికేశ్‌రాయ్

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం వేకువజామున సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టీస్ హృషికేశ్‌రాయ్ సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన న్యాయ మూర్తికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి

### - మాజీ సిజె జస్టిస్ రమణ



**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కరుణా కటాక్షాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ఎన్‌వి రమణ తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడం శుభంగా భావిస్తున్నానన్నారు. మంగళవారం ఉదయం జస్టీస్ ఎన్‌వి రమణ కుటుంబంతో కలిసి తిరుమలకు చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లుచేసి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో రామ్‌చరణ్ సందడి

### -నేడు శ్రీవారి దర్శనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు రామ్‌చరణ్ ,ఉపాసన దంపతులు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. బుధవారం (నేడు) రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శిం చుకుని ఆశీస్సులందుకు నేందుకు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలో బస చేశారు. వీరిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బసచేసిన అతిథి గృహం ప్రాంతంలో ప్రైవేటు భద్రత సిబ్బంది ఇబ్బందులు కలగకుండా చూశారు. అభిమానులను నియంత్రించారు. ఎన్నికల కోడ్ అమలుతో అధికారులు కూడా కొంత దూరంగా ఉండాల్సివుంది.



# అధికారంలోకి రాగానే వలంటీర్లకు మెరుగైన జీతభత్యాలు, సదుపాయాలు

## - చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని కేసులతో భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు:అచ్చెన్నాయుడు స్పష్టీకరణ



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న కొందరు వలంటీర్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డితో కుమ్మక్కై అరాచకాలు, ఆగడాలు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. ప్రభుత్వ నియమ, నిబంధనలు, ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించిన వలంటీర్లపై శ్రీకాళహస్తి టిడిపి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి వాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు కేవలం ఆయన వ్యక్తిగతం మాత్రమే అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లను కొనసాగించటంతోపాటు వారికి మెరుగైన సదుపాయలు, జీతభత్యాలు కల్పిస్తామని గతంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించినట్టు తెలిపారు.. ఇదే తెలుగుదేశం పార్టీ వైఖరి అని అన్నారు. ప్రజా ప్రయోజనకార్యక్రమాలను గాలికి వదిలేసి వైకాపా చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరాచకం చేస్తున్న వలంటీర్లను తెలుగుదేశం పార్టీ సమర్థించదు అని పేర్కొన్నారు.. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి వైకాపా చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న 200 మందికిపైగా వలంటీర్లు సస్పెండ్ అయ్యారని తెలిపారు. వారిపై క్రిమినల్‌కేసులు పెట్టారని అన్నారు. వారి భవిష్యత్‌ను వారే పాడు చేసుకుంటున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి అవినీతికి వత్తాసు పలికిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులే జైలుకు వెళ్లినా పట్టించుకోలేదన్నారు అలాంటిది వలంటీర్లపై కేసులు పెడితే పట్టించుకుంటారా? అని వ్యాఖ్యానించారు.. ఒక్కసారి కేసుపెడితే వారి భవిష్యత్ అంధకారమే అని వలంటీర్లు గ్రహించాలని కోరారు.. అందుకే వలంటీర్లు చట్టవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనవద్దని కోరుతున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తిరుపతి చెక్‌పోస్టులో నగదు పట్టివేత



**నెల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త** చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై నెల్లూరు, తిరుపతి జిల్లా చెక్‌పోస్టు సరిహద్దుల్లో మంగళవారం తెల్లవారుజామున పోలీసులు నగదును పట్టుకున్నారు. తిరుపతి జిల్లా కాళహస్తీకి చెందిన కరతం వినోద్‌కుమార్‌రెడ్డి శ్రీ కాళహస్తీ నుంచి రూ.7.58లక్షల నగదును ఎటువంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తుండగా ఆ నగదును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్పై అజయ్‌కుమార్ తెలిపారు. నెల్లూరు రూరల్ డిప్యూటీ సూపరింటెండెంట్ వీరాంజనేయరెడ్డి, పొదలకూరు సర్కిల్ సీఐ రాంబాబు సమక్షంలో వివరాలను మంగళవారం ఎస్పై అజయ్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున భారత్ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు చెక్‌పోస్టులో ఏఎస్పై షేక్ ముజీర్, హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, కానిస్టేబుల్ మాల్యాద్రి, హోంగార్డు అరుణలతో కలిసి తనిఖీలు చేస్తుండగా తనిఖీలు చేస్తుండగా ఈ నగదును పట్టుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వలన రూ.50వేలకు మించి నగదును తగిన రసీదు, పత్రాలు లేకుండా తీసుకొని వెళ్ళకూడదని, ఎంసీసీ మోడల్ కోడ్ ఆఫ్ యాక్ట్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

వార్త


మీకు వీలైనంత వరకూ ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఉండండి. అది కారు చౌక అయిన ఔషధం.

-బైరన్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనేకాదు విద్యార్థులతోనూ ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికల పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. ఈ విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో వ్యాపారాలు చేసిన వారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్నా ఆ చట్టాల అమలు త్రికరణశుద్ధిగా చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారులు లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఇంకా పూర్తి కాలేదు. పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. అడిగేవారు, అడ్డగించేవారు కరువైపోయారు. ఉన్నతంగా మాస్టే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు ఉండేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం 'సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు నడిచేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలు అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే ఫీజుల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతో ఇంతో పటిష్టంగా నడిచేది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధుల అవినీతి పెట్టుబడిగా మారి నేతలు ఎన్ని నీతులు పలుకుతున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం ప్రైవేట్ విద్య కోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతులు లేక, మరో దారి లేనివారే వదిలేసే పరిస్థితుల్లో ప్రభుత్వబాట పడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం గత రెండు, మూడు దశాబ్దాల క్రితం వరకు అంతగా సోకకపోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి ప్రజలు సైతం తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు, చివరకు గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. వాహనాలు పెట్టి శివారు పల్లెల నుండి సైతం పిల్లలను తెప్పించుకుంటున్నారు. కూలీనాలి చేసుకొని రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు సైతం ప్రైవేట్ బడుల బాటపడుతున్నారు. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేవి అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఒకపక్క మధ్యాహ్న భోజన పథకాలంటి ఎన్నో ఆశలు చూపుతూ ఉచితంగా పుస్తకాల్లో బోధన చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి ఇష్టపడని డబ్బులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల వైపు ఎందుకు మక్కువ చూపుతున్నారో పరిశీలించాల్సిన తరుణమిది. ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికి పైగా చేరుతున్నారు. వారిలో ఉన్నత కాదా కూడా విద్య వరకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారు. లక్షలాది మంది బాలబాలికలు బాలకార్మికులుగా, బాలలేబర్లుగా ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్నా అవి ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అంచనాల ప్రకారం దాదాపు పదివేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా. ఇక అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలబాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పాలకులు మాటల్లో చెప్తున్నట్లుగా చేతల్లో చూపించలేకపోతున్నారు. దేశాభివృద్ధికి మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదం. ఆరేళ్ల నుంచి పద్నాలుగు యేళ్లలోపు బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలనే లక్ష్యం కాగితాలకే పరిమితమైంది. డిపిఈపి, ఎస్ఎస్ఏ, సర్వశిక్షా అభియాన్ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి దేశ వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

మనుషులందరూ వృద్ధులుగా మారుతారు. కానీ మంచివారుగా మారడం మాత్రం అరుదు.



స్వీడేన్ బర్గ్

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.



లియో టాల్‌స్టాయ్

## ప్రజావాక్కు



### భగభగ మండే వేసవి

ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న దాన్ని బట్టి చూస్తే ఈ వేసవి మూడు నెలలు మండుతున్న కుంపటే అనే విషయం మనకు బాగా తేటతెల్లమవుతున్నది. ఈ అమూల్యమైన అంశాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ వారు సైతం వెల్లడిచేశారు. అంతేకాదు ఈ యేడాదే ఎల్‌నినో ప్రభావం వల్ల పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు వేడెక్కడంతోపాటు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులవల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగనున్నాయని డబ్ల్యూఎంఓ హెచ్చరించిన నేపథ్యంలో యావత్తు మానవాళి ఈ మండు వేసవిలో ఆహారపు అలవాట్లలో తగు జాగ్రత్తలు పాటించడంతోపాటు బయటకు వెళ్లినప్పుడు మనచర్మం దెబ్బతినకుండాకూలింగ్ గ్లాసెస్ పెట్టుకోవడం, ఎండకొడ కొట్టకుండా, సూర్యకిరణాలు మన మీద నేరుగా పడకుండా మనశిరస్సుపై ఏదేని క్యాప్‌ను ధరించడం, గొడుగును ఉపయోగించడం తప్పనిసరి చేసుకుంటేనే మన ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### పెద్దపీటవేయాలి

దేశ జనాభాలో తెలుగు మాట్లాడేవారు 1971 నాటికి 8.16 శాతంఉంటే, నాలుగుదశాబ్దాల్లో 6.7 శాతానికి పడిపోయారు. పతనవేగం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆంగ్లంలో చదివితేనే తమ పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్న భావన తల్లిదండ్రుల్లో బలంగా ఉండటం వల్ల అమ్మభాషను పాఠశాల గుమ్మంలోనే వదిలిపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దురవస్థ పోవాలంటే ప్రభుత్వాలే మాతృభాషా వినియోగానికి విశేష ప్రాధాన్యం కల్పించి, ప్రభుత్వ నియామకాల్లో అమ్మభాషను మాధ్యమంగా విద్యను అభ్యసించిన వారికే పెద్ద పీట వేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

చాలాచోట్ల రోడ్లు బాగాదెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి.దెబ్బతిన్న రోడ్లవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పెరుగుతున్న పర్యావరణ సమస్యలు

వైశాల్యంలో దేశంలోనే కీలకనగరంగా ఉన్న విశాఖపట్నం నేడు తీవ్రమైన పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటోంది అని పలు నివేదికలు తెలియచేస్తున్నాయి. ఇప్పటికే ఉన్న కాలుష్యానికి తోడు, ప్రైవేట్‌రంగంలోని పోర్టునుండి వెలువడుతున్న కాలుష్యంగాజువాక,మల్కాపురం తదితరప్రాంతాలను పూర్తిగా కమ్మేయడంవలన ప్రజలు అనేకవ్యాధుల బారినపడుతున్నారు. అనేక గ్రామాలను, అనకాపల్లి, భీమిలి మున్సిపాలిటీలను విశాఖపట్నంలో విలీనం చేసి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అయితే దానికి తగ్గట్టుగా మౌలికవసతుల కల్పన మెరుగుపడలేదు. విలీన ప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ నేటికీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఉపాధికై పొట్ట చేత పట్టుకుని విశాఖకు వలసలు వస్తున్న పేద ప్రజలకు గృహవసతి పెద్ద సమస్య గా మారింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గురుకుల లెక్చరర్ పోస్టులు భర్తీ ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ గురుకులాలలో తొమ్మిదివేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం ఫలితాలను విడుదల చేసింది. కేవలం వికలాంగుల డిగ్రీ లెక్చరర్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులకు ఎంపికైన వికలాంగుల ఫలితాలను నిలిపివేయడం జరిగింది.కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను విడుదల చేయాలి. నియామకాలు తర్వాత చేసినా సరిపోతుంది.వికలాంగులు ప్రతిరోజూ ఎదురుచూస్తున్నారు. అన్ని రకాల ఫలితాలు ఇచ్చి కేవలం వికలాంగుల ఫలితాలను మాత్రమే నిలిపివేయడం జరిగింది. ఫలితాలను వెంటనే విడుదల చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### దేనికీ గ్యారంటీ లేదు

విదేశాల్లో ఉన్న బ్లాక్‌మనీ ఇండియాకి తెప్పించి ఆ మనీని పేదల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామని అన్నారు. ఆపనులు ఇంతవరకు జరగలేదు. ఎపికి పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మోసం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని కొన్ని సంవత్సరాల క్రితం మాట ఇచ్చారు. కానీ మాటను నిలబెట్టుకోలేకపోయారు. కొన్నికులాల వారికి రిజర్వేషన్ కల్పిస్తామని వాగ్దానం చేశారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కలిగించి మొండిచేయి చూపించారు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఇప్పుడు వస్తున్న విప్లవం 'ఇవి'లదే!

**త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చెబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమమేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానంకొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా!**



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ వాహనాల ఎలక్ట్రిక్ వెహికిల్స్-ఈవీ విప్లవం కొనసాగుతోంది. భారత్‌లోనూ ఆ ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త పాలసీని ప్రకటించింది. దాంతో ఈవీల తయారీ రంగంలో 'విద్యుత్' ప్రవహించినట్టు వేగంగా కదలికలొచ్చాయి. రూ. 4,150 కోట్లు (500 మిలియన్ డాలర్లు) ఆపై పెట్టుబడులతో భారత్‌కు వచ్చే సంస్థలకు కేంద్రం పెద్ద ఎత్తున రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధమైంది. విదేశాల్లో తయారైన ఈవీలపై సుంకం గణనీయంగా తగ్గించింది. దాంతో 'టెస్లా' లాంటి ప్రపంచ స్థాయి సంస్థలు భారత్‌కు త్వరలో రాబోతున్నాయి. ఒక్క టెస్లా ప్లాంట్ భారత్‌లో ప్రారంభమైతే నిజంగానే ఈవీ విప్లవం భారత్‌లో విజయవంతమైనట్టు భావించవచ్చు. చాలాకాలంగా ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వంతో రాయితీల కోసం, సుంకాల తగ్గింపు కోసం సంప్రదింపులు జరుపుతోంది. చివరకు ఆశాజనకంగా పాలసీని కేంద్రం ప్రకటించడంతో టెస్లా సంతోషానికి అవధులు లేవని తెలుస్తోంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్, విలువలతో కూడిన ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా బలంగా ఉండడంతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత సంతృప్తికరంగా ఉంటుందనే ఆకాంక్షతో ఆ సంస్థ చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే చైనాలో ఉన్న టెస్లా ఈవీ ప్లాంట్‌ను భారత్‌కు తరలించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గొప్ప ప్రేరణాదాయకంగా కనిపిస్తోంది. అదే జరిగితే ఓ అద్భుతం ఆవిష్కృతమైనట్టే భావించక తప్పదు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారత్ అనుకూల ఆలోచనలతో ఉన్నాడు. ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్ (సమితి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడాన్ని ఆయన తప్పుపట్టిన విషయం తెలిసిందే. మోడీ దూరదృష్టిని భారత్ పరపతిని ఎన్నో సందర్భాల్లో ఆయన కొనియాడిన శ్లాఘించిన సంగతి కూడా అందరికి తెలిసిందే. ఇప్పుడు ఆత్మనిర్భర్‌భారత్ నినాదానికి సానుకూల వాతావరణం చిక్కబడుతోంది. ముఖ్యంగా విద్యుత్ వాహనాలకు గుండెకాయ లాంటి సెమీకండక్టర్ (చిప్స్) డిజైన్, తయారీ, ప్యాకింగ్ కోసం కేంద్రం ఇటీవలనే ఆకర్షణీయమైన కొత్త పాలసీని ప్రకటించిన సంగతి గమనార్హం. అంటే ఈవీ విప్లవానికి మరింత ఇంధనం లభించినట్టయింది. చిప్‌ల తయారీ ప్లాంట్‌లు అటు గుజరాత్, ఇటు అసోంలో రాబోతున్నాయి. ప్రధాని మోడీ పక్షం రోజుల క్రితమే వీటికి శంకుస్థాపన చేసిన విషయం విస్మరించరాదు. ఈవీ రంగం సెమికండక్టర్ల రంగం పరస్పర ఆధారితాలు. దాదాపు ఒక సమయంలో ఈ రెండూ భారత్‌లో సంచలనం సృష్టించనున్నాయి. ఇదంతా మెరుపు వేగంతో జరగడం ఓ అద్భుతమనే చెప్పాలి. ఈ విద్యుత్ వాహనాలకు కీలకమైన 'చిప్'తో పాటు ప్రత్యేక బ్యాటరీ కూడా అవసరం. వాటిని కూడా తయారు చేసేందుకు టెస్లాతో పాటు మరికొన్ని సంస్థలు ముందుకొస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన అమరరాజా కంపెనీ సైతం ఆ రకమైన బ్యాటరీల తయారీ పోటీలో ఉంది. హైదరాబాద్ సమీపాన ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు వినికిడి. విదేశీ, స్వదేశీ సంస్థలెన్నో ఎంతో ఆసక్తితో అటు చిప్‌లను, బ్యాటరీలను భారత్‌లో తయారు చేసేందుకు పోటీ పడుతున్నాయి.




ఈ 'ఎకోసిస్టమ్' సమాంతరంగా ముందుకు సాగనున్నది. ఈ ప్రత్యేక బ్యాటరీ తయారీకి అవసరమైన లిథియం గనులు జమ్మూకాశ్మీర్‌లో బయటపడ్డాయి. దాంతో ముడిసరుకు కోసం మునుపటిలా విదేశాలపై ఆధారపడవలసిన అవసరం లేదు.ఆవిధంగావ్యయం తగ్గడం, సమయం ఆదా కావడంతో ఈవీ కార్ల బ్యాటరీ తయారీకి ఎన్నో సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ రకంగా దేశంలో విదేశీ పెట్టుబడుల రాకపెరిగింది. ఇంకా పెరుగుతోంది. మరో విప్లవాత్మక విషయమేమిటంటే ప్రపంచవ్యాప్త వాణిజ్యానికి డాలర్ బదులు 'రూపీ'ని వాడేందుకు సిద్ధమైన దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మన పొరుగు దేశాలే గాక మధ్యప్రాశ్చ్య ఆఫ్రికా దేశాలు ఇప్పటికే ఈ మేరకు వాణిజ్యం కొనసాగిస్తున్నాయి. భారత రిజర్వుబ్యాంకు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురవకుండా సాఫీగా వాణిజ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 'నోస్ట్రో' ఖాతాల ద్వారా అందరూ సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. దాంతో ఖరీదైన డాలర్లజోలికి వెళ్లకుండా భారత్ రూపాయల్లో వాణిజ్య చెల్లింపులు చేస్తున్నారు. ఒక రకంగా డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపీ కాబోతుందన్నా ఆశ్చర్యపడనవసరం లేదు. ఆ విధంగా దేశ సంపద మరింత పెరగనున్నది. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల సందడి ఆరంభమైంది. ఆ సేతుహిమాచలం ఎన్నికల వేడి పెరిగింది. ఇదో ఉత్సవం- పండుగగా అశేష ప్రజలు భావిస్తుండగా నిషేధిత మావోయిస్టులు మాత్రం ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తూ విధ్వంసానికి, హింసకు తెగబడటం రివాజుగా మారింది. అలా తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది అందరికితెలిసిందే. తాజాగా అటు ఛత్తీస్‌గఢ్‌లో, ఇటు తెలంగాణ సరిహద్దుల్లోని మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్లు జరిగాయి. మరణించిన మావోలు ఎన్నికల ఏర్పాట్లను భగ్నం చేసేందుకు ప్రణాళికలు రచించారని తెలుస్తోంది. ఒకే రోజు మొత్తం ఆరుగురు మావోలు మరణించారు. ఉత్తర తెలంగాణకు చెందిన నలుగురు సీనియర్ గెరిల్లాలు మరణించవారిలో ఉన్నారు. అలాగే ఎ.కె.47 తుపాకితోపాటు ఇతర ఆయుధాలు సాహిత్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఇలాంటి వార్తలు ఇక ముందు మరిన్ని వినబడతాయేమో. ఎన్నికల జోరు పెరగగానే మావోల దూకుడు పెరగడం షరామామూలే.వాస్తవానికి మావోలు చెప్పే మాటలకు పాటలకు, సిద్ధాంతాలకు వాస్తవిక పరిస్థితులకు జరుగుతున్న విప్లవాత్మక మార్పులకు ఎక్కడా 'పొంతన' కనిపించడం లేదు. 'సింక్' కావడం లేదు. ఒకపక్క దేశంలో సెమీకండక్టర్ల, ఈవీల విప్లవం వెల్లువెత్తుతుంటే మావోయిస్టులు ఇలా సాయుధ విప్లవం పేర దండకారణ్యంలో భద్రతా బలగాలతో, తుపాకులతో తలపడటంతో విప్లవాన్ని ముందుకు తీసుకుపోతామని చెప్పడం నమ్మశక్యంగా ఉందా? అది సాధ్యమయ్యే విషయంగా కనిపిస్తోందా? త్వరలో భారత్ ప్రపంచంలో అతిపెద్ద మూడవ ఆర్థికశక్తిగా ఉబికి రాబోతోందని, దేశీయ, అంతర్జాతీయ నిపుణులు చెబుతుండగా, ప్రపంచంలో భారత్ పలుకుబడి అనూహ్యంగా పెరుగుతుండగా, కొత్త తరాలు టెక్నాలజీ ఆధారిత ప్రపంచంపై మక్కువ ప్రదర్శిస్తుండగా మావోలు ఎలా సాయుధ విప్లవాన్ని విజయవంతం చేస్తారో వారికైనా తెలుసా? అన్న అనుమానం కలుగుతోంది. మొత్తం ప్రపంచం కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీ ఇరుసుపై పరిభ్రమిస్తున్నవేళ మావోలు తుపాకి తూటాపై ఆధారపడతామని చెప్పడం, తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని పేర్కొనడం పూర్తిగా పేలవమైన నినాదమని వారు గుర్తించకపోవడం విషాదం. విజ్ఞత,వివేకం, సమకాలీన జ్ఞానం కొరవడితే విప్లవం ఎలా వర్ధిల్లుతుంది మిత్రమా!

# మూడు పార్టీల పొత్తులో కీలకపాత్ర



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ప్రస్తుతం దేశంలో బిజెపి హవా నడుస్తున్నట్లుగా ఉంటే ఆంధ్రప్రదేశ్ బిజెపిలో మాత్రం పవన్ హవా నడుస్తున్నట్లుగా ఉంది. గత అనుభవాల దృష్ట్యా బిజెపి తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు సాధ్యం కాదని చాలా మంది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కుదర్చడంలో కీలక పాత్ర వహించారు. సహజంగా మధ్యవర్తిత్వం తలపండిన సీనియర్ నేతలు చేస్తుంటారు. కానీ అందుకు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ బిజెపి- తెలుగుదేశం పార్టీల పొత్తులో కీలకపాత్ర వహించారు. ఈ సందర్భంగా పవన్ గురించి జాతీయ మీడియాలో అనేక కథనాలు ప్రసారమయ్యాయి. రాజకీయం ఎటువంటి పదవులు నిర్వహించకపోయినా, జాతీయస్థాయి నాయకునిగా గుర్తింపు పొందిన ఘనత పవన్‌కు దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. 'ఎక్కడ తగ్గాలో తెలిసినవాడే గొప్పవాడు ' అనే సినిమా డైలాగ్ చాలా మందికి గుర్తుండే ఉంటుంది. ప్రస్తుత ఎన్నికలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహారశైలి చూస్తుంటే ఆ డైలాగ్‌కు నిదర్శనమనిపిస్తోంది. సీట్ల సర్దుబాటు సందర్భంగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీల మధ్య విబేధాలు వస్తాయని ఫలితంగా చాలా అధికార పార్టీకి చెందిన నాయకులు, అభిమానులు భావించారు. కాని అందుకు విరుద్ధంగా సృద్భావ వాతావరణంలో సీట్ల సర్దుబాటు జరిగింది. ఈ విషయంలో జనసేన నేత పవన్ కళ్యాన్ కీలకంగా వ్యవహరించారనడంలో ఎటువంటి సందేహం లేదు. అంతేకాకుండా సర్దుబాటులో కీలకపాత్ర వహించడం ద్వారా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందారు. బేతళ కథలలో వెనక్కి తిరిగి చూస్తే నీ తల వెయ్యి ముక్కలవుతుందనే చెబుతుంటారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీతో పొత్తు చెడకొట్టాలనే ఆలోచనతో 'కులాన్ని అడ్డుపెట్టుకొని' 50:60 స్థానాలు డిమాండ్ చేయాలి. మొదటి రెండున్నర యేళ్లు ముఖ్యమంత్రి పదవి అడగండి, 24 సీట్ల కోసం కులాన్ని తాకట్టు పెడతారా? అంటూ వృద్ధ నాయకులు, అడుగుజారిన నేతలు ఎన్నో వ్యాఖ్యానాలను లెక్క



చేయకుండా, ఎవరి మాటల ప్రభావానికి గురికాకుండా పరిణితితో వ్యవహరించారు. తన బలం ఏమిటో తన బలహీనత ఏమిటో తెలిసిన నాయకుడు. పవన్ కులనేతల ఎవరి సలహా అడగలేదు. అయినా పిలవని పేరంటానికి వెళ్లినట్టుగా ఇప్పుడు అన్ని సీట్లు కావాలి. ఇన్ని సీట్లు కావాలని సలహా చెప్పిన ఈ వృద్ధ నేతలు గత ఎన్నికలలో జనసేన పార్టీ వ్యక్తిగతంగా పోటీ చేసినప్పుడు ఈ నేతలెవ్వరూ పవన్ కళ్యాణ్‌కు ఓటు వేయమని చెప్పలేదు. ఇక్కడ అప్రస్తుతమైనా ఒక విషయం ప్రస్తావించక తప్పదు. పవన్ కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించి, ఎన్నికలలో 18 స్థానాలలో విజయం సాధించడం, గణనీయమైన ఓటింగ్ శాతం పొందినప్పటికీ పార్టీని కొనసాగించలేక పోయారు. కానీ, పవన్ గత ఎన్నికల్లో తాను పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోవడమే కాకుండా పార్టీ నుంచి గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా ఫిరాయించి అధికార పార్టీలో చేరాడు. జనసేన పార్టీ పని అయిపోయిందని వృద్ధ నాయకులు ప్రచారం చేశారు. అధికార పార్టీకి చెందిన కొంత మంది చివరకు ఆయన సినిమాలు విడుదల కాకుండా రాజకీయం చేశారు. ఇటువంటి అనేక ఒత్తిడులను తట్టుకొని ధైర్యంగా నిలబడటమే కాకుండా పార్టీ, పార్టీ కార్యకర్తలు, లక్షలాదిమంది అభిమానులను నిలుపుకోవడమే కాకుండా నేడు రాష్ట్ర, జాతీయ రాజకీయాలలో కీలకంగా మారారు.అధికారం లేకుండా ఒక రాజకీయ పార్టీని దాదాపు 10 సంవత్సరాల పాటు నిలబెట్టడం సామాన్య విషయంకాదు. సినిమాల ద్వారా తాను సంపాదించిన సొంత నిధులతో పార్టీని నిలిపిన ఘనత కూడా పవన్‌కు దక్కుతుంది.బడుగు ప్రజల ఆరోగ్య సమస్యల మీద, సురక్షిత మంచినీటి సదుపాయం కోసం ప్రజాక్షేత్రం పోరాటం చేయడం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం ద్వారా పార్టీ ఉనికిని కాపాడగలిగారు. దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులుగా లేదా మంత్రులుగా పదవులు నిర్వహిస్తున్న నేతలలో అత్యధికులు రాజకీయ వారసత్వంతో వచ్చినవారే.ఇతరులతోపోల్చుకుంటే రాజకీయ వారసత్వంఅంటే ముఖ్యమంత్రులు, మంత్రుల కొడుకులకి రాజకీయ ప్రవేశం సులభంగా జరుగుతుంది. ఉత్తరప్రదేశ్‌లో యాదవ్ కానీ, ఆంధ్రాలో జగన్ మోహన్‌రెడ్డి, తమిళనాడులో స్టాలిన్ వంటి నేతల తండ్రులు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులుగా పనిచేశారు. కానీ పవన్ కళ్యాణ్‌కు ఎటువంటి రాజకీయ వారసత్వంలేదు. కానీ నేడు పార్టీ మధ్య పొత్తుకుదర్చడంలో కీలకపాత్ర వహించే స్థాయికి స్వయం కృషితో తన ఇమేజ్‌ను పెంచుకున్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంచే ఎన్నికలేనా?



యేచన్ చంద్రశేఖర్

భారత్, అమెరికా సహా ఈ ప్రపంచం మొత్తంలో సగం జనాభా గల 50 కంటే ఎక్కువ దేశాలలో 2024లో ఎన్నికలు జరగబోతుండడం విశేషం. భారత ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం 2019 సార్వత్రిక ఎన్నికల నాటికి అర్హులైన నమోదిత ఓటర్ల సంఖ్య 89.6 కోట్లు కాగా, జనవరి 1, 2024 నాటికి ఆ సంఖ్య 96.88 కోట్లకు చేరుకుంది. మార్చి 10, 2024 నాటికి మొత్తం నమోదిత ఓటర్లలో 81,87,999 మంది 85 సంవత్సరాలు పైబడిన వయోజనులు కాగా 2,18,442 మంది 100 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉండడం విశేషం. లోక్‌సభకు 2019లో జరిగిన ఎన్నికలలో యువతరం, విద్యావంతులు, మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనడంతోపాటు పోటీ చేయడం కూడా విశేషం. తత్ఫలితంగా ఈసారి లోక్‌సభలో మహిళా పార్లమెంటేరియన్ల సంఖ్యాబలం 15 శాతానికి పెరిగింది. ఈ ఎన్నికలలో మొత్తం 543 స్థానాలకుగాను దాదాపు 8వేలమంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ 303 స్థానాలు గెలుచుకుంది. భారతదేశ చరిత్రలో అత్యధికంగా ఈ సార్వత్రిక ఎన్నికలలో 67.4 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాక మొట్టమొదటిసారిగా స్త్రీ, పురుష ఓటర్ల నిష్పత్తి దాదాపు సమానమయింది. 17వ లోక్‌సభను భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. 17వ లోక్‌సభగతంతో పోలిస్తే అతి తక్కువ సంఖ్యలో 274 సార్లు సమావేశమైనప్పటికీ సభ్యుల హాజరు, ప్రశ్నోత్తరాల సమయం, శాసనసభ కార్యకలాపాల పరంగా చెప్పుకోదగ్గ పరిణతి సాధించింది. ప్రత్యేకించి ఈ లోక్‌సభలో సగానికిపైగా సభ్యుల వయస్సు 60 ఏళ్ల కంటే తక్కువ కావడంతోపాటు మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతం మంది మహిళా ప్రతినిధులు కావడం మహిళా సాధికారత కోణంలో హర్షించదగ్గ పరిణామం. కొవిడ్-19 మహమ్మారి వంటి సవాళ్లు ఉన్నప్పటికీ 17వ లోక్‌సభలో సభ్యుల హాజరు 79 శాతానికి చేరుకోవడం



సంతోషదాయకమైన విషయం. ప్రత్యేకించి 2019, 2023 సమావేశాలలో సభ్యులు అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ అత్యధిక సంఖ్యలో హాజరు కావడం గమనార్హం. మొత్తం సభ్యులలో 277 మంది మొదటిసారి లోక్‌సభకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు కావడం మరో విశేషం. మహారాష్ట్ర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిలు సగటున ప్రతి ఒక్కరు దాదాపు 370 ప్రశ్నలు సంధించగా 60 ఏళ్లలోపు ప్రజాప్రతినిధులు, సీనియర్ సభ్యుల కంటే ఎక్కువ ప్రశ్నలు సంధించి తమ ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుకున్నారు. భారత్‌లో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్య చరిత్రలో నిర్వహింపబడుతున్న అతిపెద్దవిగా అభివర్ణించవచ్చు. ఈ ఎన్నికలు అమెరికాను మించిపోవడమే కాదు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో 90 కోట్ల అర్హులైన ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు 8.7 బిలియన్ల అమెరికా డాలర్లను వెచ్చించారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ ఎన్నికలలో 673 పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 8,054 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఓట్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా తరలిస్తున్న దాదాపు రూ. 3,100 కోట్ల విలువగల మద్యం, నగదు, బంగారం, మత్తుపదార్థాలు వగైరాలను ఎన్నికల సంఘం జప్తు చేయడం విస్మయం కలిగిస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న 30 సంవత్సరాల లోపు యువత దేశాభివృద్ధి కోసం నైరాశ్యం వీడి నడుం బిగించి తాము చైతన్యవంతులై ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చి చట్టసభలలో అర్థవంతమైన చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగేలా చూసి ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన సుపరిపాలనను అందించడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మొదటిసారి 17వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 277 సభ్యుల ద్వారా ఈ అంశానికి బలం చేకూరినట్లయింది. ఇదే స్ఫూర్తితో 2024 లోక్‌సభ ఎన్నికలలో కూడా సమాజ శ్రేయస్సును దేశాభివృద్ధిని కాంక్షించే విద్యావంతులైన యువకులు, సచ్ఛీలురు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచవ్యాప్తంగా 1960 దశకం చివరి వరకు 77 శాతం పైగా పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 2010 తర్వాత సగటుఓటింగ్ శాతం 67 కంటే తక్కువకు చేరడం గమనార్హం. ఓటర్లను నాయకులు తమ అందలానికి ఎక్కించే సాధనాలుగా కాక ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవచూపి వారికి మానసికంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే ఓటర్లలో ఉదాసీనత తగ్గి నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లడంతోపాటు ఓటింగ్ శాతంలో వృద్ధినమోదవుతుంది.

# కాంగ్రెస్ రెబెల్స్‌కు హిమాచల్ ఉప ఎన్నికల్లో బిజెపి టికెట్లు

## ఆరు స్థానాలకు ఉప ఎన్నిక: చీఫ్ ఎలక్టోరల్ అధికారి

**సిమ్లా, మార్చి 26:** లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలే ఇపుడు బిజెపి అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. జూన్ ఒకటవ తేదీ జరిగే పోలింగ్‌లో ఈ ఆరు స్థానాలకు ఉప ఎన్నిక జరుగుతుందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి మనీష్‌గార్గ్ వెల్లడించారు. హిమాచల్‌లో నాలుగు లోక్‌సభ స్థానాలున్నాయి. హమీర్‌పూర్, మండి,సిమ్లా, కాంగ్రాస్థానాలకు లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి 2019లో ఈ నాలుగు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత ముఖ్యమంత్రి వీరభద్రసింగ్‌సతీమణి ప్రతిభాసింగ్ తర్వాతజరిగిన ఉప ఎన్నికలో బిజెపినుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుచుకున్నారు. 2021లో జరిగిన ఈ ఉప ఎన్నికలో మాజీ సీఎం సతీమణి గెలుచుకున్నారు. నాటి ఎంపి రామ్‌స్వరూప్‌శర్మ చనిపోవడంతో ఆయన స్థానం భర్తీకోసం ఈ ఎన్నిక నిర్వహించారు. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి రాజీనామాచేసి బిజెపిలో చేరిన ఎమ్మెల్యేలు ఆరుగురికీ టికెట్లు ఇచ్చింది. హమీర్‌పూర్ స్థానంనుంచి కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ పోటీలో ఉన్నారు. నాలుగుసార్లు ఈస్థానంనుంచి ఆయన పోటీచేసి గెలిచారు. 2008లో వచ్చిన ఉప ఎన్నికతో



సహా అన్నింటా కేంద్ర మంత్రి గెలవడం విశేషం. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోవిస్తృత ప్రచారంనిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖుప్రాతినిధ్యం వహిస్తున్న నాదౌన్ జియోజకవర్గం కూడా ఆయన పరిధిలోనే ఉంది. అలాగే డిప్యూటీ సిఎం ముకేష్ అగ్నిహోత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హరోలి కూడా కేంద్ర మంత్రి లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అయితే తిరుగుబాటుచేసిన ఆరుగురిలో ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసింది. హమీర్‌పూర్ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలే వీరంతా. సిమ్లానుంచి బిజెపి మళ్లీ ప్రస్తుత ఎంపి సురేష్ కశ్యప్‌పై నమ్మకం పెంచుకుంది. ప్రతిపక్ష నాయకుడు మాజీ సిఎం జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ మండి, కాంగ్రా లోక్‌సభస్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు. అప్పుడు సమీకరణలు మరింతగా బిజెపికి సానుకూలం అవుతాయని ఆయన అంచనా వేసారు. కాంగ్రెస్‌పార్టీవర్గం మాత్రం ఇపుడు అంతర్గత సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోంది. లోక్‌సభ స్థానాలకు ఇప్పటికీ పేర్లు ప్రకటించలేదు. అలాగే ఆరు అసెంబ్లీ స్థానాల్లో కూడా అభ్యర్థులనుప్రకటించాలి. ధర్మశాల, సుజాన్‌పూర్, లాహోల్, స్పితి, బర్సార్, గాగ్రెట్, కుత్లేహార్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. సుధీర్‌శర్మ, రాజేంద్రరాణా, రవిఠాకూర్, దేవేందర్ భుట్టో, ఇంద్రదత్ లఖన్‌పాల్,చైతన్య శర్మలు అనర్హత వేటు పడటంతో వీటికి ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం పరిధిలో పార్టీ విప్‌ను ధిక్కరించిన ప్రజాప్రతినిధులపై వేటు వేసే అవకాశం ఉంది. విప్ ఆదేశాలను ధిక్కరించి అధికార పార్టీకి కాకుండా విపక్షాలకు ఓటువేస్తే వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చర్యలు తీసుకుంటారు. అంతకుముందు ఈఎమ్మెల్యేలంతా కూడా రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటువేసారు. దీనితో వారిపై అనర్హత వేటువేసింది. ఇపుడు సభలో మొత్తం సభ్యుల సంఖ్య 68 నుంచి 62కు పడిపోయింది. ఈ సంఖ్యాబలంలో అధికార కాంగ్రెస్ పార్టీ 40 నుంచి 34కి చేరింది. అనర్హత వేటు పడిన ఎమ్మెల్యేలకు బిజెపి టికెట్లు ఇస్తుందా అన్న అంశంపై మాజీ సీఎం జైరామ్‌ఠాకూర్‌మాట్లాడుతూ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని దాటవేసారు. ఆరుగురు కాంగ్రెస్ రెబెల్ ఎమ్మెల్యేలు తమ అనర్హత వేటుపై సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. వీరి పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాల బెంచ్ విచారిస్తుంది. వీరి పిటిషన్‌లో ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా, రాష్ట్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హర్షవర్ధన్ చౌహాన్ మరికొందరిని ప్రతివాదులుగా చేర్చారు. సహజన్యాయ సూత్రాలకు విరుద్ధంగా స్పీకర్ వ్యవహరించారని, తమకు వివరణ ఇచ్చేందుకు అవకాశం కూడా ఇవ్వకుండా వేటువేసారని వాదించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా సరే తన పార్టీ స్వచ్ఛందంగా రాజీనామాచేయవచ్చు. కానీ సభలో వోటింగ్‌కు హాజరుకాకపోవడం, వోటింగ్ అధికార పార్టీకి విరుద్ధంగా వేయడం వంటివే కాకుండా ఆతడు ప్రాతినిధ్యం వహించే పార్టీ ఇచ్చిన మార్గదర్శకాలకు తిలోదకాలిస్తే ఆ ప్రజాప్రతినిధిపై క్రమశిక్షణ వేటు వేసే అవకాశం ఉంది.

# ఇడి కస్టడీ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశం




**న్యూఢిల్లీ, మార్చి 26:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కస్టడీలో ఉన్నారు. అయితే అక్కడి నుంచే ఆయన పాలన సాగిస్తుండడం చర్చనీయాంశమైంది. కస్టడీ నుంచి ఆయన ఇచ్చిన ఆదేశాలపై ఈడీ దర్యాప్తు చేపట్టగా, ఇదే సమయంలో తాజాగా సిఎం మరో సారి ఉత్తర్వులు జారీచేయడం విశేషం. మంగళవారం ఉదయం లాకప్ నుంచి కేజ్రీవాల్ రెండో ఆదేశాలు జారీచేసినట్లు ఆప్ నేత, ఢిల్లీ ఆరోగ్యమంత్రి సౌరభ్ భరద్వాజ్ వెల్లడించారు. మొహల్లా క్లినిక్‌లలో ఉచిత ఔషధాల కొరత ఉండకుండా చూసుకోవాలని సిఎం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆరోగ్య మంత్రి తెలిపారు. 'కస్టడీలో ఉన్నప్పటికీ సిఎం ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నారు' అని పేర్కొన్నారు. ఇటీవల ఆయన నీటి సమస్య నివారణ కోసం సహచర మంత్రి ఆతిశీకి నోట్ ద్వారా ఉత్తర్వులిచ్చిన విషయం విదితమే. దీన్ని ఈడీ తీవ్రంగా పరిగణించింది. కస్టడీ సమయంలో ప్రధాన కార్యాలయంలో ఉన్న కేజ్రీవాల్‌కు కంప్యూటర్ లేదా కాగితాలను తాము సమకూర్చలేదని దర్యాప్తు సంస్థ చెబుతోంది. ఆదేశాలు బయటకు ఎలా వెళ్లాయో తెలుసుకొనేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆతిశీని ప్రశ్నించే అవకాశముంది. ఇదిలా ఉండగా, కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళనలను తీవ్రం చేసింది. మంగళవారం ప్రధాని మోదీ నివాసం ముట్టడికి పిలుపునిచ్చింది. దీనికి అనుమతి ఇవ్వని పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారు. పిఎం నివాసానికి వెళ్లే రహదారుల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ గురువారం మార్చి 28 వరకు కోర్టు ఆయనకు కస్టడీ విధించింది.

# ప్రపంచ కుబేరుల్లో ట్రంప్

## భారీ జరిమానా విధింపులో కోర్టులో ఊరట

**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కాలం ఒక్కసారిగా కలిసొచ్చింది. ఆయనకు భారీ జరిమానా విధింపు విషయంలో పైకోర్టులో ఊరట లభించింది. అదే సమయంలో కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆయన కంపెనీ డీల్ ఒకటి పూర్తయింది. ఫలితంగా ఆయన ఆస్తుల విలువ భారీగా పెరిగింది. దీంతో బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లోని తొలి 500మంది సంపన్నుల జాబితాలో ఆయన స్థానం దక్కించుకొన్నారు. తాజాగా అంచనాల ప్రకారం ట్రంప్ సంపద విలువ 4 బిలియన్ డాలర్లు అంటే రూ.33వేల కోట్లు పెరిగి 6.5 బిలియన్ డాలర్లకు చేరింది. తన సంపద గురించి గతంలో అసత్యాలు చెప్పిన కేసులో దిగువ కోర్టు విధించిన రూ.3,788 కోట్ల భారీ జరిమానాను నిలిపివేయాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ అప్పీల్స్ కోర్టును ఇటీవల ఆశ్రయించారు. అయితే దిగువ కోర్టు ఉత్తర్వు అమలు కాకుండా నిలిపివేయడానికి అప్పీల్స్ న్యాయస్థానం ఓ షరతు విధించింది. పది రోజుల్లో



రూ.1,460 కోట్లను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని జమ చేసినట్లయితే రూ.3,788 కోట్లను వసూలు చేయకుండా నిలుపుదల ఉత్తర్వులు జారీచేస్తామని తెలిపింది. అదే సమయంలో ట్రంప్‌నకు చెందిన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' సంస్థ డిజిటల్ వరల్డ్ అక్విజేషన్ కార్ప్‌తో విలీనం ప్రక్రియ పూర్తయింది. ఇది దాదాపు 29 నెలలుగా సాగుతూ వస్తోంది. మార్కెట్లో డిడబ్ల్యూఎసి షేర్లు ఒకేసారి 35శాతానికిపైగా ర్యాలీ చేశాయి. దీంతో ట్రంప్ సంపద కూడా భారీగా పెరిగి 6.5బిలియన్ డాలర్లకు చేరినట్లు సిఎన్‌బిసి పేర్కొంది.

# లడక్ రాష్ట్ర హోదాకోసం 21 రోజులుగా నిరవధిక దీక్ష!

## ఉప్పుకలిపిన మంచినీరే ఆహారంగా సోనమ్ వాంగ్చుక్ నిరసన





**శ్రీనగర్, మార్చి 26:** హిమాలయన్‌పర్వతశ్రేణుల్లోని కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న లడక్‌కు వెంటనే రాష్ట్రహోదా కల్పించి రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని కోరుతూ నిరవధిక నిరాహారదీక్షచేస్తున్న నాయకుడు సోనమ్‌వాంగ్చుక్ దీక్ష నేటికి 21 రోజులకు చేరింది. తాను ఇప్పటివరకూ 21రోజులనుంచి చేస్తున్నానని, కేవలం మంచినీరు, ఉప్పు కలిపిన నీటితోనే కొనసాగిస్తున్నట్లు వాంగ్చుక్ చెప్పారు. అంతేకాకుండా తనతోపాటు మరో 350 మందికిపైగా దీక్షకు మద్దతిస్తూ వారుసైతం నిరాహార దీక్షల్లో పాల్గొంటున్నారని, కేంద్రం తక్షణమే స్పందించి తమ హక్కులను పరిరక్షించి రాష్ట్రహోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు మైనస్‌పది డిగ్రీలసెల్సియస్‌కు పడిపోయినా తాము దీక్షలు ఆపడం లేదని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాష్ట్రహోదా కల్పించాలని వాంగ్చుక్ కోరారు. కేవలం రాజకీయ నాయకులుగా కాకుండా నిపుణులైన దౌత్యవేత్తలుగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు తమ సమస్యను పరిశీలించి అర్థంచేసుకోవాలని ఆయన కోరారు. దూరదృష్టితో వ్యవహరించాలనికూడా ఆయన సూచించారు. ఈసారి లడక్‌ప్రజలు కూడా ఎంతో ఆలోచించి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని దేశ పరిస్థితులను పరిగణనలోనికి తీసకుని ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో ఒకే ఒక్క లోక్‌సభ స్థానం ఉంది. మే 20వ తేదీ పోలింగ్ నిర్వహిస్తారు. ఈనెల 6వ తేదీనుంచే వాంగ్చుక్ నిరవధిక దీక్షనుప్రారంభించారు. కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, లడక్ ఉద్యమప్రతినిధులతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సోనమ్ నిరవధిక దీక్షకు పూనుకున్నారు. లేహ్, కార్గిల్ రెండు జిల్లాలోపరిధిలో లడక్ ఉంటుంది. జమ్ము కాశ్మీర్ ప్రత్యేకప్రతిపత్తిని రద్దుచేసి 370వ అధికరణాన్ని రద్దుచేసిన కేంద్రం ఈప్రాంతాన్ని అసెంబ్లీలేని కేంద్రపాలితప్రాంతంగా ప్రకటించింది. లెఫ్టినెంట్‌గవర్నర్ పాలనకిందకు వస్తుంది. లేహ్‌ప్రాంతం మొత్తం బౌద్ధుల ప్రభావం ఎక్కువ ఉంటుంది. అలాగే కార్గిల్‌లో ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. ఈ రెండుప్రాంతాలు కూడా లేహ్, కార్గ్ డెమొక్రటిక్ అలయన్స్ ఆధ్వర్యంలో రాష్ట్రహోదాకు ఉద్యమం ప్రారంభించాయి. అలాగే ఈప్రాంతంలో ఎక్కువగా ఉన్న గిరిజనుల హక్కులను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని వాంగ్చుక్ డిమాండ్ చేస్తున్నారు. ఈరెండుప్రాంతాల్లో రాష్ట్రహోదా కోసం నిరాహార దీక్షలు నిరసనలు పెరిగాయి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్; కార్గిల్ స్వయం ప్రతిపత్తి హిమాలయ మండలి కౌన్సిలర్లు కూడా ఈ దీక్షల్లో పాల్గొంటున్నారు. మేం మా హక్కులకోసం మాత్రమే పోరాడుతున్నామని, మా సమిష్టిపోరాటం ఆగదని, రాజ్యాంగంలో ఆరో షెడ్యూలులో చేర్చేంతవరకూ కొనసాగుతుందని కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ నాయకుడు సజ్జద్ కార్గిల్‌చెప్పారు.

# బిజెపిలో చేరనున్న అసోం పిసిసి చీఫ్!

### సిఎం హిమంతబిశ్వశర్మ సంచలనం



**గువాహతి, మార్చి 26:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా బిజెపిలో చేరేందుకు సిద్ధం అవుతున్నారని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ స్వయంగా ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలోనే పార్టీ చీఫ్ భూపేన్‌కుమార్ బోరా కాషాయం పార్టీలోచేరతారని చెపుతున్నారు. అయితే బోరా మాత్రం ముఖ్యమంత్రి ప్రకటనను తీవ్రంగా ఖండించారు. శర్మ మైండ్‌గేమ్స్ ఆడుతున్నారని, వాస్తవ సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి తప్పుడుప్రకటనలు ఇస్తున్నారని ఆరోపించారు. అయితే హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ శతాధిక వర్ష పార్టీ బిజెపికి ఫిక్స్‌డ్ డిపాజిట్ లాంటిదనం, బిజెపికి అవసరం అయినప్పుడల్లా సభ్యులను విత్‌డ్రా చేసుకుంటూ వస్తుందని అన్నారు. జనవరి లేదా ఫిబ్రవరి వచ్చే ఏడాదిలో భూపేన్‌బోరా తమ బిజెపిలో చేరతారని, ఆయన కోసం రెండు నియోజకవర్గాలను కూడా సిద్ధంచేసామని అన్నారు. అయితే ఆ రెండింటిపేర్లు ఇపుడు చెప్పలేనన్నారు. బిజెపిసోనిత్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి రంజిత్ దత్తా నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తమకు ఫిక్స్‌డ్ డిపాజిట్ లాంటిదని, ఎప్పుడు అవసరం అయినా వారినుంచి తాము సభ్యులను తెచ్చుకుంటామని అన్నారు. ఎవరో కొందరు మాత్రం మినహాయిస్తే మిగిలినవారంతా తమ వారేనని బిజెపి సీఎం ఛలోక్తులు విసిరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే రాహుల్‌కు ఓటు వేసినట్లని, బిజెపికి ఓటువేసే ప్రధాని మోడీకి ఓటు వేసినట్లని హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎవరైతే మోడీని ప్రేమిస్తారో, భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకు కృషిచేస్తారో వారు బిజెపికి ఓటువేస్తారని అన్నారు. రాహుల్ గాంధీ భవిష్యత్తు చీకటి అవుతున్నదని, ఆయన అనుయాయుల భవిష్యత్తుకూడా చీకటి మయం అవుతున్నదన్నారు. సోనిట్‌పూర్‌లోని కాంగ్రెస్ అభ్యర్థికూడా బిజెపిలో చేరిపోతారని ఆయన జోస్యం చెప్పారు. మొత్తం 14 స్థానాల్లో బిజెపి 11 స్థానాల్లోపోటీచేస్తోంది. రెండుసీట్లు ఎజిపి, మరోటి యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్‌కు కేటాయించింది. ప్రస్తుత లోక్‌సభలో బిజెపికి అస్సాంనుండి తొమ్మిది మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలు మాత్రం ఎవ్వరూ ఎంపిక కాలేదు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, ఐదుగురు చైనీయుల మృతి

**ఇస్లామాబాద్, మార్చి 26:** పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పక్తుంక్వా ప్రావిన్స్‌లో చోటు చేసుకున్న ఈ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో ఐదుగురు చైనా జాతీయులు ఉన్నారు. ఇస్లామాబాద్ నుంచి దసు ప్రాంతంలోని తమ క్యాంపునకు చైనా ఇంజనీర్ల బృందం వెళుతుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఖైబర్ పంక్తుంక్వా ప్రావిన్స్‌లోని బ్రిషమ్ తెహ్సిల్ వద్ద చైనా ఇంజనీర్ల కాన్వాయ్ వెళుతుండగా, ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నిండి వాహనంతో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఐదుగురు చైనా ఇంజనీర్లు, వారి వాహనంగా ఉన్న ఓ పాకిస్తానీ జాతీయుడు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా పేలుడు ధాటికి చైనా ఇంజనీర్ల వాహనం రోడ్డుపై నుంచి పక్కనే ఓ గోతిలో ఎగిరిపడిందని, అనంతరం మంటల్లో చిక్కుకుందని పోలీసులు వివరించారు.ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్తాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చూఐనా పౌరులు మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ వ్యతిరేక శక్తులు ఎన్నటికీ పాకిస్తాన్-చైనా స్నేహాన్ని దెబ్బ తీయలేవని జర్దారీ ఉద్ఘాటించారు. ఈ ఆత్మాహుతి దాడి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా ప్రకటన చేయలేదు.

# ఇప్పటికిప్పుడు అసాంజేను అప్పగించలేం..

### వికిలీక్స్ వ్యవస్థాపకుడి కేసు విచారణలో లండన్ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,మార్చి 26:** అమెరికా రక్షణరంగ రహస్యాలను లీక్‌చేసిన వికీలీక్స్ అధినేత జులియన్ అస్సాంజేను ఇప్పటికిప్పుడు అప్పగించలేమని బ్రిటన్ కోర్టులు ప్రకటించాయి. వికీలీక్స్ వ్యవస్థాపకుడు అస్సాంజేకు యుకె కోర్టు తన అప్పగింతపై అప్పీలుకు అవకాశం ఇచ్చింది. అమెరికా గత కొంతకాలంగా అసాంజేను తమకు అప్పగించాలని బ్రిటన్‌పై ఒత్తిడి తెస్తోంది. లండన్‌లోని రాయల్‌కోర్ట్స్ ఆఫ్ జస్టిస్ తన విచారణలో అసాంజేకు అప్పీలుచేసుకునే అవకాశం ఉందని, కొత్త విచారణ చేయాల్సి ఉంటుందని, అమెరికా అందుకు సంబంధించి సంతృప్తికరమైన హామీలు ఇచ్చేంతవరకూ కూడా అస్సాంజేకు అప్పీలు చేసుకనే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా అస్సాంజే చేసిన అప్పీలును కూడా సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. మే 20వ తేదీ జరిగే విచారణలో అమెరికా ఇచ్చిన హామీలు సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలన చేస్తామని కోర్టు ప్రకటించింది. అందువల్ల ఆయనకు అప్పీలుచేసుకనే అనుమతి ఇచ్చామని



ప్రకటించింది. దీనితో ఇప్పటికిప్పుడు అస్సాంజేను అమెరికాకు అప్పగించాల్సిన అవసరం లేదని కోర్టు ప్రకటించింది. అంతేకాకుండా అమెరికాకు మూడు వారాలు గడువు ఇస్తూ సంతృప్తికరమైన హామీలు ఇవ్వాలని సూచించింది. అమెరికా రాజ్యాంగంలోని మొట్టమొదటి అధికరణ సవరణను కూడా ఉటంకిస్తూ ఆతని జాతీయత ఆధారంగా విచారణచేయడం వీలు కాదని అమెరికా పౌరుడిగా ఆయనకు ఎలాంటి మరణశిక్షలు విధించే అవకాశం లేదు. ఇలాంటి హామీలు ఇవ్వనిపక్షంలో అస్సాంజేను నేరస్తునిగా అప్పగించలేమని యుకె కోర్టు ప్రకటించింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యంత రహస్య పత్రాలను వికిలీక్స్ బహిర్గతంచేయడం దేశద్రోహం కిందకు వస్తుందని వాదించింది. దౌత్యపరమైన కీలక పత్రాలు, మిలిటరీ పత్రాలను బహిర్గతం చేయడం చట్టరీత్యా శిక్షార్హుడని పేర్కొంటున్నది. అయితే అస్సాంజే తానేమీ తప్పులుచేయలేదని తనపై రాజకీయంగా కక్షసాధింపునకు దిగుతున్నారని చెపుతున్నారు.

వికీలీక్స్ 2010లో అంత ర్జాతీయంగా సంచలనాలను నమోదుచేసింది. 2007 యుఎస్ హెలికాప్టర్ దాడిలో ఇద్దరు రాయిటర్స్ వార్తాసిబ్బంది మరికొందరు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో చనిపోయిన సంఘటన కీలక అంశాలను బహిర్గతంచేసింది. దీనితో ఆగకుండా వందలాది అత్యంత రహస్య పత్రాలను కూడా లీక్‌చేసి వాషింగ్టన్ పాలకులకు నిద్రలేకుండాచేసింది. ఇదిలా ఉంటే అస్సాంజేను విడుదలచేయాలని వందలాదిమంది నిరసనకారులు లండన్‌లోని రాయల్‌కోర్టులవద్ద ప్రదర్శన చేసారు. నేటి నిర్ణయం ఎంతో ప్రయోజనకరం అవుతుందని అసాంజే సతీమణి స్టెల్లా అసాంజే పేర్కొన్నారు. అనారోగ్యతీవ్రత కారణంగా అస్సాంజే గత ఫిబ్రవరిలో జరిగిన రెండుసార్లు విచారణకు హాజరుకాలేదు.

# వరుణ్ గాంధీని పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నేత

**న్యూఢిల్లీ, మార్చి 26:** బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. బేజేపీ ఆయనకు ఫిలిబిత్ నుంచి టిక్కెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో ఉత్తర ప్రదేశ్ మంత్రి జితిన్ ప్రసాద్‌కు టిక్కెట్ కేటాయించింది. వరుణ్ గాంధీ కొన్నాళ్లుగా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. దీంతో ఆయనకు బీజేపీ టిక్కెట్ దక్కలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మంగళవారం మాట్లాడుతూ వరుణ్ గాంధీ వస్తే తాము స్వాగతిస్తామన్నారు. ఆయన మూలాలు గాంధీ కుటుంబంతో ముడిపడి ఉండటం వల్లే బీజేపీ టిక్కెట్ నిరాకరించారు. 'వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లోకి రావాలి. అప్పుడు మేం ఎంతో ఆనందిస్తాం. అతను చదువుకున్న వ్యక్తి. అలాగే క్లీన్ ఇమేజ్ ఉంది. కానీ గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి బీజేపీ టిక్కెట్ నిరాక



రించింది.అందుకే అతను రావాలని నేను భావిస్తున్నాను' అని అధిర్ రంజన్ అన్నారు. ఫిలిబిత్ నుంచి వరుణ్‌గాంధీ 2009, 2019లో విజయం సాధించారు.ఆయన రెండుసార్లు బీజేపీ నుంచే గెలిచారు. 1989లో మేనకా గాంధీ జనతాదళ్ నుంచి గెలిచారు.1991లో ఇక్కడ బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. ఆ తర్వాత 2004లో 2014లో మేనకాగాంధీ ఇక్కడి నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి గెలిచారు.

# సందేశ్‌కాలి బాధితురాలికి బెంగాల్ బసీర్హాట్ బిజెపి టికెట్

### అభ్యర్థి రేఖాపాత్రాతో సంభాషించిన ప్రధాని మోడీ

**బసీర్హట్,(బెంగాల్):** సందేశ్‌కాలి అల్లర్ల బాధితురాలికి బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చి పోటీకి దించింది. అంతేకాకుండాప్రధాని నరేంద్రమోడీ ఆమెతో నేరుగా సంభాషించి ఎన్నికల ఏర్పాట్లు ఎలా చేసుకుంటున్నారని సమీక్షించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. బెంగాల్‌లోని సందేశ్‌కాలి అల్లర్లకు సంబంధించి టిఎంసి నాయకుడు షేక్‌షాజహాన్‌కు పెట్టని కోటగా ఉంది. అలాంటి టిఎంసి సీనియర్‌ను జైలుకు పంపించిన ఘనత మీ సందేశ్‌కాలి బాధితులకే దక్కిందని, మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎవ్వరికీ భయపడకుండా ముందుకు వెళ్లాలని సూచించారు. 2011నుంచి తాము ఇక్కడ ఓటు వేసుకునేస్థితిలో లేమని, అందువల్లనే ఈసారి మా ఓటుహక్కు వినియోగించుకునేందుకు సరైన సెక్యూరిటీని ఇవ్వాలని ఆమె మోడీని కోరింది. రేఖాపాత్ర అనే సందేశ్‌కాలి బాధితురాలిని ప్రధానిమోడీ మీరు శక్తిస్వరూపమని సంభోదించారు. మాకు ప్రజలనుంచి మద్దతు ఉందని తాము కచ్చితంగా గెలుస్తామని రేఖాపాత్రా ధీమా వ్యక్తంచేసింది. మేం వెనుకబడిన తరగతులకు చెందినవారమని,



నాభర్త చెన్నైలో పనిచేసానతరని, ఈప్రాంత ప్రజలకు ఎంతోకొంత మేలుచేయాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో పోటీకి అంగీకరించానని ఆమె మోడీకి వివరించింది. తాను పోటీచేస్తున్నట్లు తెలియగానే టిఎంసికి చెందిన కొందరు మహిళలు వచ్చి బెదిరించారని, అయితే ఆ తర్వాత వారంతా మళ్లీ టిఎంసి నేతల సూచనలమేరకే తాము వచ్చామని, మాకు ఎలాంటి శతృత్వం లేదని చెప్పారన్నారు. మేం ఎవ్వరికోసం అయినా పనిచేస్తామని రేఖాపాత్ర మోడీకి వివరించింది. రేఖాపాత్రకు బిజెపి టికెట్ ఇవ్వడంపై సందేశ్‌కాలిప్రజల స్పందన ఏమిటనిమోడీ ఆరాతీసారు. దీనిపై ఆమె స్పందిస్తూ మీరు మాకు మరో దేవుడని, మీరే మాకు రాముడని చెపుతూ మీ అండ ఉన్నంతకాలం మేం సందేశ్‌కాలి ప్రగతికి కృషిచేస్తామని చెప్పింది. దీనిపై మోడీ స్పందిస్తూ మీరు శక్తి స్వరూప అని ఎంతో శక్తివంతమైనా వారిని మీరు జైలుకు పంపించగలిగారని, మనం సమిష్టిగా మహిళలగౌరవం కోసం పోరాడదామని పిలుపునిచ్చారు. కేవలం బసీర్హట్‌లోనే కాకుండా బెంగాల్‌మొత్తం మీకృషి అవసరమని మోడీ సూచించారు. ఈవిషయంలో నేను మీకు పూర్తి అండగా ఉంటానని ప్రధాని మోడీ ఆమెకు భరోసా ఇచ్చారు. టిఎంసి ప్రభుత్వం వల్ల ప్రజలు అసహనంగా ఉన్నారని, సందేశ్‌కాలి మహిళలు తమ వాణిని వినిపిస్తున్నారంటే మామూలు విషయం కాదని, బెంగాల్‌లోని నారీశక్తి ఈసారి మమ్మల్ని దీవిస్తుందని ప్రధానిమోడీ ఆమెకు అభయం ఇచ్చారు. సందేశ్‌కాలి నివాసితులపై భూ ఆక్రమణలు, దోపిడీ, లైంగిక వేధింపులు వంటివి టిఎంసి నేతలనుంచి ఎక్కువ ఎదుర్కొన్నామని, ఇవే అంశాలను ఈసారి ఎన్నికల్లో ప్రస్తావించి మరీ మహిళల మద్దతు సాధిస్తామని రేఖాపాత్ర చెప్పింది.

# ఐసియులో గ్యాంగ్‌స్టర్ ముక్తార్ అన్సారీ

## జైలులో స్లోపాయిజన్ ఇచ్చారని సోదరుడి ఫిర్యాదు

**లక్నో, మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా రాజకీయాల్లోకి వచ్చిన ప్రముఖుడు ప్రజాప్రతినిధి ముక్తార్ అన్సారి అస్వస్థతకు లోనుకావడంతో బాండా జిల్లాలోని ఆసుపత్రిలో ఐసియులో చేర్చారు. ఆయన సోదరుడు ఘాజిపూర్ ఎంపి అఫ్జల్ అన్సారి మాట్లాడుతూ తన సోదరునికి జైలులో విషపదార్థాలు ఇచ్చారని, క్రమేపీ విషం చొచ్చుకునిపోయి మరణించేదిశగా అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఇది మూడోసారి అని అన్నారు. అయితే వైద్యులు మాత్రం ఆయనకు కడుపులో నొప్పి వచ్చిందని, మలబద్ధకం సమస్యతో ఆయనకు గ్యాస్ పేరుకుని పొట్ట ఉబ్బిపోయిందని, దీనితో నొప్పి వచ్చి మాట్లాడటంలో కొంత సమస్యలు ఎదుర్కొనట్లు చెప్పారు. బాండాలోని మెడికల్‌కళాశాల ఆసుపత్రిలో ఆయనున్న చేర్చారు. ప్రస్తుతం చికిత్స జరుగుతున్నదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి వస్తుందన్న సమస్యపై ముక్తార్ అన్సారీ ఆసుపత్రిలోచేరారన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ముక్తార్ ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే గానే ఉన్నారు. మావుసదర్ స్థానంనుంచి ఎన్నికవుతూ విచ్చిన ఆయన ప్రస్తుతం జైలులో ఉన్నారు. 2005 నుంచి ఇప్పటివరకూ యూపి, పంజాబ్‌లలో అన్సారిపై 60కిపైగా క్రిమినల్‌కేసులు ఉన్నాయి. ఎనిమిదిక ఏసుల్లో ఆయనకు శిక్షపడింది. యుపిలోని వివిధకోర్టుల్లో ఈశిక్ష పడటంతో ప్రస్తుతం బాండాజైలులో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు విడుదలచేసిన మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లు 66 మందిలో ముక్తార్ అన్సారీపేరు కూడా ఉంది. అన్సారీని బోగస్ ఎన్‌కౌంటర్‌లోనే పోలీసులు మట్టుబెట్టేప్రమాదం ఉందని ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆరోపించారు. ఆయన తినే ఆహారంలో విషం కలుపుతున్నారరని, 40 రోజులక్రితమే ఒకసారి ఇచ్చారని, మళ్లీ రెండోసారి గత ఏడాది మార్చిలో ఇచ్చారని ఆయన కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బారాబంకి కోర్టులో విచారణకు ముక్తార్ వర్చువల్ పద్దతిలో హాజరయ్యారు. అప్పుడే ఆయన తరపు న్యాయవాది ఆతనికి స్లోపాయిజన్ ఇచ్చారని అందువల్లనే ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని పిటిషన్ దాఖలుచేసారు.అన్సారి కుమారుడు ఉమర్ అన్సారికూడా రంజాన్‌దీక్షలో ఉన్నా తాను 900 కిలోమీటర్ల దూరంనుంచి వచ్చినా తన తండ్రిని కలిసేందుకు అనుమతించలేదని వాపోయాడు.



# పంజాబ్‌లో ఒంటరి పోరుకు బిజెపి సిద్ధం: సునీలజాఖడ్

**చండీగఢ్, మార్చి 26:** పంజాబ్‌లో భారతీయ జనతా పార్టీ ఒంటరిపోరుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జాఖర్ తెలిపారు. 400 లోక్‌సభ స్థానాల లక్ష్యంతో వివిధపార్టీలను కలుపుకుని ముందుకు సాగుతున్న బిజెపి పంజాబ్ రాష్ట్రంలో కీలక నిర్ణయం తీసుకుంది. తప్పకుండా దేశంలో 400 స్థానాల్లో గెలుస్తామని, ఇప్పటికే ప్రధాని మోడీ తన ధీమాను వ్యక్తం చేశారు. పంజాబ్‌లోని 13స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. 2019లో బిజెపి ఎన్‌ఎడితో పొత్తు పెట్టుకున్నప్పటికీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. కాగా 2020లో ఎస్‌ఎడి, బిజెపి సంబంధాలు తెగిపోయాయి. భవిష్యత్తులో కూడా ఆ పార్టీతో బిజెపి పొత్తు పెట్టుకునే అవకాశం లేదని జాఖర్ స్పష్టం చేశారు.



# గోవింద మాలధారుల పాదయాత్ర

**రావులపాలెం, మార్చి 26, (ప్రభాతవార్త) :**

రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి అండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న 15వ వార్షిక నవాహ్నిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు మంగళవారం పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ పాలకమండలి ఛైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో ఆలయ అర్చకుడు వాడపల్లి కమలనాథ్ ఆచార్యులు అర్చక పర్యవేక్షణలో ఉదయం స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వందలాది మంది గోవింద మాలధారులతో స్వామి వారికి అర్చన, ఉత్సవాంతస్నపన, నివేదన, నిత్యోపాసన హోమం, దిగ్దేవత ఆలయ బలిహరణ తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గోవింద మాలధారులు గోవింద నామస్మరణతో బిక్షాటన చేస్తూ ఊరేగింపుగా కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి తరలివెళ్లారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.



# 28న పుదుచ్చేరి సిఎస్ యానంలో పర్యటన

**యానం మార్చి 26, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి చీఫ్ సెక్రటరీ ఈనెల 28 గురువారం యానంలో పర్యటించనున్నారు. పుదుచ్చేరి రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి యానంలో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించే అవకాశం ఉంది.

# గామన్ వంతెన పనులపై ఉన్నతాధికారుల సమీక్ష

**సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి కి చర్యలు**

**కలక్టర్ మాధవీలత, ఎస్పి జగదీష్**

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లాబ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త**

విజయవాడ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రవాణా, రోడ్లు భవనాలు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పి ఏస్ ప్రద్యుమ్న, ఇతర అధికారులు గమన్ బ్రిడ్జి (4 వ వంతెన) అంశంపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలూ తెలియ చేస్తూ, ఆర్ జి బి ఎల్ ప్రతినిధులు మరమ్మత్తులకు సంబందించి నీ కోసం నివేదిక అందజేయాడం జరిగిందనీ పేర్కొన్నారు. ఆమేరకు బేరింగ్ లు అందుబాటులో ఉంటే తక్షణం తదుపరి పనులను ప్రారంభించిన కార్యచరణ ప్రణాళికా అందచేయాలని స్పష్టం చేశామన్నారు. గామన్ వంతెన కి సంబంధించిన పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, ప్రతి రోజు పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రస్తుత గామన్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో రవాణా శాఖ, పోలీసు, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందనీ అన్నారు. మొత్తం పనుల కోసం 8 బేరింగ్ లు అవసరం అవుతాయని, మిగిలిన చోట్ల కూడా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందచేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ, గామన్ వంతెన మార్గంలో ఒక వైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న




దృష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, రెవెన్యూ అధికారులు అధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పి ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ, గమన్ వంతెన నిర్వహణా సామర్థ్యం పై తనిఖీలు నిర్వహించి , నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్ కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్ నుంచి ఎస్పీ పి. జగదీష్, రాజమండ్రీ గోదావరీ బ్రిడ్జి లిమిటెడ్ (ఆర్ జీ బి ఎల్) చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ హెచ్ ఖురేషి, నేషనల్ హైవే ఈ ఈ సురేంద్ర బాబు, ఈఈ ఆర్ అండ్ బి ఎస్బివి రెడ్డి, ఈఈ ఆర్ డి సి – ఏ. శ్రీకాంత్, ఆర్ టి వో – కె వి కృష్ణా రావు, లసా కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు మురళీధర్, ఆర్ జి బి ఎల్ సీనియర్ ఇంజినీర్ ఆశిష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 10 లీటర్ల నాటు సారా స్వాధీనం ఒకరి అరస్ట్

**రాజమహేంద్రవరం సిటీ మార్చి 26,ప్రభాతవార్త**




కడియపులంక గ్రామం హైవే సెంటర్ బస్టాండ్ దగ్గరలో. నాటు సారా అమ్ముచున్న. వ్యక్తిని. అరెస్టు చేసినట్లు కడియం సిఐ. బి. తులసిధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం పోలీసులకు వచ్చిన రహస్య సమాచారం మేరకు ఎస్సై. ఎన్.దుర్గప్రసాద్ వారి సిబ్బంది తో ఆకస్మిక దాడులు నిర్వహించగా కడియపులంక గ్రామం హైవే సెంటర్ బస్టాండ్ దగ్గర లో అక్రమంగా నాటు సారా అమ్ముతున్నా. మద్రిశెట్టి ఆంజనేయులు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీన పరచుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తులసిదార్ తెలిపారు.

# వేసవి తాగునీటికి సమగ్ర కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లాబ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త**

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలుచేయాలని, ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో వేసవి తాగునీటి సరఫరా ప్రణాళికపై కలెక్టర్ కృతికాశు క్లా.. గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, పంచాయతీ, ఇరిగేషన్, వ్యవసాయం, పొల్యూషన్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలోని మంచి నీటి చెరువులు, అందుబాటులో ఉన్న నీరు, రోజువారీ వినియోగం, భవిష్యత్ అవసరాలు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు కలెక్టర్ కృతికా శుక్లా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకూండా చూడా లన్నారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలకు ఇబ్బందిలేకుండా చూస్తూ కాంప్రెహెన్షివ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ (సీపీడబ్ల్యూఎస్), పైప్‌లైన్ వాటర్ సప్లయ్ (పీబ్ల్యూఎస్) పథకాలకు సంబంధించిన 22 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపేలా కార్యాచరణ అమలుచేయాలని.. ఈ ప్రక్రియ ఏప్రిల్ 10 నాటికి పూర్తిచేయాలని సూచించారు. కాలువల మూసివేతకు ముందు చెరువులను 100 శాతం నింపేందుకు ప్రత్యేకంగా నీటి కేటాయింపులు చేసే విషయంలో ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మంచినీటి సరఫరా స్కీములకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. బోర్‌వెల్స్, బోర్ల మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. వివిధ పరిశ్రమల వ్యర్థ పదార్థాలు కాలువల్లోకి విడుదల చేయకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను అమలుచేయాలని..అరట్లకట్ట చెరువుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ఎ. శ్రీరామ చంద్రమూర్తి, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, డీపీవో కె భారతి



సౌజన్య, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# సత్యదేవుని హుండీ ఆదాయం 1.01 కోట్లు

**అన్నవరం /శంఖవరం మార్చి 26 ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి వారికి హుండీల ద్వారా మార్చి 6 నుండి నేటి వరకు 20 రోజులుకుగాను 1 కోట్ల 01 లక్షల 55 వేల 528 రూపాయుల ఆదాయం లభించింది. రత్నగిరిపై గల స్వామి వారి నిత్య కళ్యాణ మండపంలో ఇఓ రామ చంద్రమోహన్ సమక్షంలో మంగళవారం హుండీలను తెరచి లెక్కించారు. ఈ హుండీల నుండి నగదు రూపంలో 97,15,576రూపాయులు, నాణేల రూపంలో 4,39,952 రూపాయులు, 12 గ్రాముల బంగారం, 522 గ్రాముల వెండి లభించాయి. వీటితోపాటు యుఎస్ఎకు చెందిన 41 డాలర్లు, సింగపూర్ 12 డాలర్లు, కువైట్1 దేనార్లు, క్వేటర్ 2 మలేషియా 11 యునైటెడ్ అరేబ్ 5, యురోస్ 5 విదేశీ నగదు లభించినట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. సగటు రోజుకు ఐదు లక్షల ఏడు వేలు రూపాయలు చొప్పున ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.హుండీల లెక్కింపులో దేవస్థానంలోని పలు విభాగాల సిబ్బంది, పురోహితులు, సేవకులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన ట్రస్ట్ కు విరాళాలు వెల్లువ.

**-ఆలయ ఈ వో.భూపతిరాజు రాజ్ కుమార్.**

**ఆత్రేయపురం, మార్చి 26(ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సంబంధించిన అన్నదాన ట్రస్ట్ వకుళా మాత దాన భవన నిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ బీహెచ్ వివిఎస్ఎన్ రాజ్ కుమార్ తెలిపారు. కాగా శ్రీవకుళా మాత అన్నదాన భవన నిర్మాణానికి మండల కేంద్రమైన ఆత్రేయపురంకు చెందిన సాగిరాజు సూర్య తేజ 1 లక్ష 1 వెయ్యా116 రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే హైదరాబాదుకు చెందిన వత్సవాయి సాయి 1 లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు సిబ్బంది స్వామిని దర్శింప చేసి, స్వామి వారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వామివారి ఫోటోలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో దాతలతో పాటు అల్లూరి ప్రసాదరాజు, మాజీ చైర్మన్ చేకూరి కృష్ణంరాజు, చేకూరి తాతాజీ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, సిబ్బందిరామానుజన్, విజయేంద్ర వర్మ, తదితరులు ఉన్నారు.



# వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి – కలెక్టర్ కే. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లాబ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త**

రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో జూన్ నెల చివరి వరకు త్రాగునీరు సరఫరా కు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు కార్యచరణ సిద్ధం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో వేసవి ఆకస్మిక ప్రణాళిక (మార్చి – జూన్) సమన్వయ శాఖల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రానున్న వేసవి కాలంలో ఎటువంటి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ త్రాగునీటి సరఫరా పథకాల నిర్వహణా వ్యవస్థ ను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకొవాలని పేర్కొనడం జరిగింది. ఏ ఒక్క రోజూ మరమ్మత్తుల వలన త్రాగునీటి సరఫరా కు అంతరాయం కలుగకుండా చూసుకోవలసిన అవసరం ఆయా క్షేత్ర స్థాయిలో పనిచేసే డి ఈ , ఎ ఈ లపై ఉందన్నారు. కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీల్లో త్రాగునీటి, ఇతర అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. బోర్లు, పంపు సెట్లు, అన్ని సి పి డబ్ల్యు ఏస్ పథకాలు ఎటువంటి మరమ్మత్తులకు గురి కాకుండా చూసుకోవడం, ఒక వేళ మరమ్మత్తుకు గురి అయితే తక్షణం స్పందించాల్సి ఉంటుందనీ ఆదేశించారు.. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ఇంజనీరింగ్ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

గోదావరీ నీటి లభ్యత అంశాలపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం సాధించడం చాలా కీలకం అని కలెక్టర్ పేర్కొన్నారు. 38 అడుగుల నీటి మట్టం వరకు ఉన్నా త్రాగునీటి సరఫరా కి ఎటువంటి ఇబ్బందీ లేదనీ, ప్రస్తుతం 45 అడుగులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 35 అడుగులు నీటి మట్టం ఉన్న సందర్భంలో కూడా త్రాగునీటి సరఫరా గతంలో చెయ్యడం జరిగిందనీ మునిసిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్ వెల్లడించారు. కొత్తగా నిర్మించిన కాలనీల్లో త్రాగునీటి సరఫరా, ఇతర వినియోగం కోసం ఏర్పాటు చేసిన మోటార్లు నిర్వహణా కోసం ప్రత్యేక కార్యచరణ సిద్దం చేసుకోవాలనీ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి లో త్రాగునీరు సరఫరా, సి పి డబ్ల్యు ఎస్ పథకముల నిర్వహణా కోసం 15 వ ఆర్థిక సంఘం నిధుల లభ్యత ఉందని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

ఈ సమావేశం లో మునిసిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏస్ ఈ డీ. బాలశంకర రావు, మైక్రో ఇరిగేషన్ అధికారి వై. శ్రీనివాస్, ఆర్ ఎమ్ సి అదనపు కమీషనర్ పి



ఎమ్ సత్య వేణి, ఎస్ ఈ – జి. పాండు రంగా రావు, డ్వామా పీడీ ఏ. ముఖ లింగం, పంచాయతీ, ఇరిగేషన్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన ఉత్సవాలు



**రావులపాలెం మార్చి 26, ప్రభాతవార్త**

అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలమూరు, కడియం మండలాలకు చెందిన గురు స్వాములు పాల్గొన్నారు.కడియంకు చెందిన తాడాల వీర వెంకట్రావు గురు స్వామి ఆద్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో చొప్పెల్ల శివాలయ అర్చకులు యలమంచిలి రాజశేఖర్ శర్మ సోదరులు అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు.పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు అనేక రకాల పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలు,పంచామృతాలతో అభిషేకాలు చేసారు. ఈ కార్యక్రమాలలో గురు స్వాములు పడాల వెంకన్న,పంతం గంగాధరరావు,దొండపాటి సుబ్బరాజు,నాగిరెడ్డి బూరయ్య,పిల్లా నారాయణ మూర్తి,వక్కబట్ల లక్ష్మణరావు,వెలుగుబంటి బూరయ్య, వెంకన్నబాబు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో గిడ్డి గట్టెక్కేనా?..

## వినాయకుడిని దర్శించుకున్న జనసేన నేత గిడ్డి సత్యనారాయణ..

## భారీ గజమాలతో గిడ్డికి స్వాగతం పలికిన నాయకులు

**అయినవిల్లి మార్చి 26, ప్రభాతవార్త :**



పి గన్నవరం జనసేన, టిడిపి, భాజపా ఉమ్మడి అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణ ను అధిష్టానం ప్రకటించిన తర్వాత తొలిసారిగా అయినవిల్లి వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అయితే అనూహ్య పరిణామాల మధ్య గిడ్డి ఎంపిక జరిగింది. అమలాపురం పార్లమెంటు పరిధిలో ఉన్న పి గన్నవరం అసెంబ్లీ సెగ్మెంట్ కు అధికార వైసిపి విప్పర్తి వేణుగోపాల్ అభ్యర్థిగా ప్రకటించగా, టిడిపి అభ్యర్థిగా తొలి జాబితాలో సరిపల్లి రాజేష్ ను అభ్యర్థిగా ప్రకటించడం పట్ల అటు జనసేన, ఇటు టిడిపి రెండు వర్గాలు రాజేష్ ఎంపికను తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో దిగివచ్చిన ఇరు పార్టీలు చర్చించుకుని పి గన్నవరం జనసేనకు కేటాయించింది. అయితే అధిష్టానం వరమిచ్చిన కింద స్థాయి టిడిపి, జనసేన కార్యకర్తలు గిడ్డికి ఎంతవరకు కలిసి వస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే టిడిపి క్యాడర్ తమను ఖాదర్ చేయడం లేదంటూ సోషల్ మీడియా వేదిక అనేక చర్చలు నడుస్తున్నాయి. పై స్థాయిలో పార్టీల మధ్య పొత్తు కుదిరిన కింద స్థాయిలో నాయకులు, కార్యకర్తలు మధ్య సయోధ్య సరిగా సాగడం లేదనేది సామాన్యుల మాట. తొలిసారిగా అయినవిల్లి మండలం అయినవిల్లి వినాయకుడి వద్దకు వచ్చిన ఉమ్మడి పార్టీల అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ కు నాయకులు భారీ గజ మాలతో స్వాగతం పలికారు. దీంతో గిడ్డి గెలుపు అంత సులువు కాదు అనేది స్పష్టం అవుతుంది. సొంత పార్టీయే కాక అటు టిడిపి, భాజపా నాయకులను కింద స్థాయి కార్యకర్తలను కలుపుకుంటూ ముందుకు సాగాలంటే మాత్రం గిడ్డి కత్తి మీద సాము చేయక తప్పదు. వినాయకుని దర్శించుకున్న గిడ్డి సత్యనారాయణ వెంట జనసేన జిల్లా నాయకుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు,వర్రే శేషు,మద్దాల సుబ్బారావు, అంబాజీపేట మండలం జనసేన నాయకులు పాల్గొన్నారు.



# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఢీ కొట్టి మురుగు కాల్వలోకి దూసుకెళ్లిన లారీ..

**అంబాజీపేట,మార్చి 26, ప్రభాతవార్త..**

అంబాజీపేట బస్సు స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారి చెంతనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను లారీ బలంగా ఢీ కొట్టి పక్కనే ఉన్న డ్రైనేజీలోకి ఒరిగిపోయింది.మంగళవారం ఉదయం అంబాజీపేట నుండి ముక్కామల వైపు వెళుతున్న లారీ విద్యుత్ స్థంబంను ఢీకొట్టడంతో ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ వైర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న మాచవరం గ్రామ మాజీ సర్పంచి బొంతు సత్యవతికి చెందిన ప్రహారీ గోడ పాక్షికంగా దెబ్బతింది. విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టే సమయంలోవిద్యుత్ సరఫరా ఉందని ఒక్కసారిగా వైర్లు తెగిపోవడంతో సరఫరానిలిచిపోయిందని స్థానికులు చెప్పారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎవ్వరికిఏ ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. లారీ డ్రైవర్కురెప్పపడటంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. శిథిలమైనవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్, స్థంబాన్ని, వైర్లును విద్యుత్ శాఖ అధికారులు తమసిబ్బందితో పునరుద్ధరించారు.



# ఎంపీ సీటు ఆశించాను రాలేదు కూటమి విజయానికి కృషి చేస్తాను: సతీష్ కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త**



కాకినాడ పార్లమెంటు సీటు కోసం కాకినాడ నుంచి టీడీపీ, జనసేనల చెందిన పార్టీల నుండి పార్లమెంటు టికెట్ ఆశించానని అది రాకపోయినా నిరాశ లేదని ఆ పార్టీల విజయానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని కూటమి తరుపున కాకినాడ పార్లమెంట్ సీటు ఆశించి బంగపడ్డ సానా సతీష్ కుమార్ తెలిపారు. తాను కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రచారంలో పాల్గొంటానని వారి విజయానికి శ్రమిస్తానని సతీష్ చెప్పారు. మంగళవారం కాకినాడ ఏడిబి రోడ్డు అచ్చంపేట జంక్షన్లో ఉన్న కొప్పవరం గ్రామంలోని తన కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చిన తనకు రాజకీయాలలోకి రావాలను కున్నానన్నారు. తద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సేవ చేసే అవకాశం నిమిత్తం రాజకీయాల్లో వద్దామనుకున్నానని చెప్పారు. గత కొంతకాలంగా కాకినాడ పార్లమెంటు పరిధిలో అనేక సేవ కార్యక్రమాలు, క్రీడల పోటీలు నిర్వహించి కాకినాడ పార్లమెంటు సీటు ఆశించానన్నారు. తాను కాకినాడ పార్లమెంట్ సీటును టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన నాయకులతో సన్నిహితంగా మెలుగుతూ ప్రయత్నం చేశానన్నారు. తనుకు టికెట్ రాలేకపోయినా నిరాశ చెందలేదని కూటమి తరుపున ప్రచారం చేస్తానని చెప్పారు. పవన్, చంద్రబాబు యాత్రలలో పాల్గొంటానని చెప్పారు. జగన్ ఓటమి లక్ష్యంగా కూటమి గెలుపే ప్రాధాన్యంగాను పనిచేస్తానని సానా సతీష్ కుమార్ తెలిపారు.

# పెదపట్నంలో ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం.

**మామిడికుదురు.మార్చి26 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని పెదపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర ఆంజనేయ స్వామి వార్ల ఆలయ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా ప్రారంభమయ్యింది. దీనిలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం,పంచగవ్య ప్రాశన,దీక్షా ధారణ,ప్రధాన మంట పారాధన,అంకురారోహణ,ధ్వజా రోహణ,అగ్ని ప్రతిష్టాపన,మూల మంత్ర హోమాలను వేదపండితులు వైభవంగా జరిపించారు.పలువురు భక్త దంపతులు ఈపూజా కార్యక్రమాల్లో కర్తలుగా పాల్గొన్నారు. 28వ.తేదీ గురువారం ఉదయం గం.9.36 ని.లకు స్వాతి నక్షత్ర యుక్త వృషభ లగ్నంలో శ్రీవిఘ్నేశ్వర ప్రయుక్త సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి వార్ల ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.



# వాలంటీర్ పై అనుచిత వ్యాఖ్యలు తగవు: విప్పర్తి

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త**

వాలంటీర్లపై శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తగవని జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరంలో మీడియాతో మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో వాలంటీర్లు ప్రజలందరికీ ప్రాణాలకు తెగించి సేవలందించారని అన్నారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే తీసుకువెళ్లి అందించడంలో వాలంటీర్లు కీలకపాత్ర పోషించారని అన్నారు. అంతటి విశేష సేవలు అందిస్తున్న వాలంటీర్లను కించపరిచే విధంగా సుధీర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. సుధీర్ రెడ్డి వాలంటీర్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు విప్పర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్రావు, కొమ్ముల రాము, నాయకులు తోలేటి బంగారునాయుడు, దొమ్మేటి వెంకట శివరామన్, కొంబత్తుల ఏసుబాబు, గుత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉప్పలపాడులో శ్రీ లక్ష్మీ గణపతి సరస్వతి విగ్రహ ప్రతిష్ట

**గండేపల్లి మార్చి 26 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఉప్పలపాడులో నేడు శ్రీ లక్ష్మీ గణపతి సరస్వతుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడునని మాజీ సొసైటీ అధ్యక్షులు మేడిపోయిన గోవిందరాజులు (అబ్బులు) తెలిపారు. రెండవ రోజున మంగళవారం మేడిబోయిన వీర వెంకట సత్యనారాయణ(శ్రీను), శివరామకృష్ణ, గంగాధర్,రంగా ప్రకాష్ ల దంపతుల చేతుల మీదుగా,గణపతి పూజ, పుణ్యావాచనం, పంచగవ్య ప్రసాన, మండప పూజలు, అభిషేకములు,హోమములు,గణపతి హోమం,రుద్ర హోమం,విషయసహోమాలు,గోపూజ ధ్యాన దివాసం, శయాదివాసం, పుష్పాదహనం, నీరాజనం, మంత్రపుష్పాలు, చతుర్వేద స్వస్తి, బలిహరణ మొదలగు పూజా కార్యక్రమాలు సుబ్రహ్మణ్య శర్మ (ప్రసాద్),రఘురాం శర్మ, వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట రోజున సుమారు 10 వేల మంది భక్తులకు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.





# గోదావరిలో మునిగి యువకుడు మృతి.

**సీతానగరం మార్చి 26 ప్రభాతవార్త.**



మండలంలో ముగ్గళ్ళ ఇసుక రేవులో స్నానానికి దిగి పోలవరానికి చెందిన గోపాల శివశంకర్ (21) మరణించాడు. రఘుదేవపురం గ్రామానికి చెందిన బంధువుల ఇంటికి వచ్చిన స్నేహితులు మల్లీ శివశంకర్, పి దుర్గాప్రసాద్, మౌని కుమార్ తో కలిసి ముగ్గళ్ళ ఇసుక రేవులో స్నానానికి దిగగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ సమర్పణ రావు వీఆర్వో చిన్న ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుని మరణంతో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

# అంగరంగ వైభవం గా ఆలయ శిఖరం పునః ప్రతిష్ట పూజ మహోత్సవ కార్యక్రమాలు





**గోకవరం మార్చి 26:-ప్రభాత వార్త**

గోకవరం.దేవాలయాల అభివృద్ధి పనులు తో ముందడుగు వేస్తున్నట్లు, నేడు స్థానిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయ శిఖర పునఃప్రతిష్ట పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సుమారుగా 60 దేవాలయాలలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు, అంతేకాకుండా ధర్మం ఒక కన్ను అయితే మానవత్వం రెండో కన్ను అనే నినాదం తో నియోజకవర్గ స్థాయిలో అనారోగ్యం తో బాధపడుతున్న వారికీ ఆర్థిక సహాయం అందజేసినట్లు, ఇటీవల కాలంలో ఢిల్లీ లో పాకిస్తాన్ నుండి వలస వచ్చిన హిందువులకు మరుగుదొడ్ల నిర్మాణం కోసం సుమారు రెండు లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం తోపాటు ఒక పూట విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయ శిఖర పునఃప్రతిష్ట పూజ మహోత్సవాలలో భాగంగా నేడు గణపతి పూజ, పుణ్యహవాచనం,గోపూజ, పంచగవ్య ప్రాశన మండప పునఃపూజలు, మన్యు సూక్త హోమము, సుబ్రహ్మణ్య హోమము, ఆవాహిత దేవతా మూల మంత్ర హోమములు కార్యక్రమలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాధ రావు శర్మ మాట్లాడుతూ రేపు ఉదయం 8:13 నిముషాలకు చిత్రా నక్షత్రాయుక్త మేషలగ్న పుష్కర మందు శిఖరాల పునఃప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరు ఈ పూజ కార్యక్రమానికి హాజరైవాలని కోరారు.ఈ కార్యక్రమం లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు సుంకర రమణ,దాసరి ధర్మరాజు, కందులు రామారావు,నరాలశెట్టి నరసయ్య, బాడీతబోయిన అబ్బులు,మామిడి సత్య నారాయణ, కట్టా దొర బాబు,కోరిపల్లి అప్పల స్వామి, కంబాల చక్ర రావు,కట్టా కళ్యాణ్,మామిడి చిన్న, మల్లుల శివ,మల్లుల సూర్య కిరణ్,మల్లుల బాబీ,మల్లుల శివ ప్రసాద్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాపాక లో జనసేన

**సీతానగరం మార్చి 26 ప్రభాతవార్త**



మండలంలో రాపాక పంచాయతీ పరిధిలో జనసేన ఎన్నికల సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. యువ నాయకులు తోట పవన్ కుమార్, తోట ప్రత్యూష దేవిలు ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం, భాజపా , జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన బత్తుల బలరామ కృష్ణ గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేసి సహకరించాలని అన్నారు. జనసేన అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని అందిస్తామని, సుపరిపాలన సంక్షేమమే లక్ష్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వంలో ముందుకు వెళ్లనున్నామని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ అధికారంలో ఉన్న వైసీపీ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వున్నదని రాబోయే నలభై రోజుల్లో ప్రజలంతా జనసేన, తెలుగుదేశాన్ని బలపరచడానికి మరింత ముందుకు వస్తారనే సమాచారం ఉందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయని, మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం ఆందోళనలో పడిందని సంక్షేమం పేరుకి ప్రకటనలకే పరిమితమైందన్నారు. తెలుగుదేశం నాయకులు గద్దం తిమ్మారావు, గద్దె సురేష్, చిట్టూరి రంగారావు, కాండ్రు శ్రీనివాసరావు, జనసేన మండల ఇన్చార్జి మట్ట వెంకటేశ్వరరావు, గడగొట్టి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు -డివైఈవో నారాయణ.

**సీతానగరం మార్చి 26 ప్రభాతవార్త.**

జిల్లాలో 137 పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని డివైఈవో నారాయణ అన్నారు. మంగళవారం మండలంలో పలు పరీక్షా కేంద్రాల్లో డివైఈవో నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చిన కొండేపూడి సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోనూ, ప్రభుత్వ పాఠశాలలోనూ తనికీ అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు కల్పించాలని స్వేచ్ఛగా నిర్భయంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. విద్యార్థులకు అవసరమైతే వైద్య పరీక్షలు నిమిత్తం సిబ్బందిని ఏర్పాటు చేశామని పరీక్షా కేంద్రాల్లో మాస్ కాపీ జరగకుండా పూర్తి పర్యవేక్షణతో పరీక్షలు జరుగుతున్నాయని అన్నారు. పోలీస్, మెడికల్ విధులు నిర్వహించేటప్పుడు పరీక్ష కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లో నువ్వు అనుమతించట్లేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని నారాయణ తెలిపారు.



# యానాం సంత మార్కెట్ లో బుర్రకథ తో ఓటర్లకు అవగాహన..

**యానం మార్చి 26, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం సంత మార్కెట్ లో ఎలక్షన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించారు. రావులపాలెం నుండి వచ్చిన చిరంజీవి కల్చరల్ కళాజాత వారితో బుర్రకథ కార్యక్రమం నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్, సూపర్డెంట్ విజయ సాగర్, యు డి సి టి అర్జున్, ఎల్ డి సి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్..

**అంబాజీపేట, మార్చి 26, ప్రభాతవార్త..**

మండలంలో మూడు కేంద్రాల్లో మంగళవారం జరిగిన పదవ తరగతి జీవశాస్త్రంపరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఎంఈఓలు కాంద్రేగులవెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు తెలిపారు. అంబాజీపేట నుండి 143 మందికి 142,తొండవరం నుండి 159 మందికి 158, పుల్లేటికుర్రు నుండి 187 మందికి 186 మందివిద్యార్థులు పరీక్ష రాసారు. మూడు కేంద్రాల నుండి ఒక్కొక్కరి చొప్పున ముగ్గురు పరీక్షకుహాజరు కాలేదని ఎంఈఓ లు తెలిపారు.



# 85 శాతం హామీలను తుంగలో తొక్కిన జగన్ సర్కార్

- 8 లక్షల కోట్లు దోచుకున్న జగన్ ముఠా
- దోపిడీ దారులను సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధులు కావాలి
- కొత్తపేట టీడీపీ అభ్యర్థి సత్యానందరావు

**కొత్తపేట, మార్చి 26, (ప్రభాత వార్త):**

హామీలను అడ్డుపెట్టుకుని అధికారం చేపట్టిన జగన్ సర్కార్ అయిదేళ్లు పూర్తికావస్తున్నా వాటిపై దృష్టి సారించలేదని, 85 శాతం హామీలను తుంగలో తొక్కారని కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం, చంద్రవతి కాపు కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న జగన్ ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన హామీ అటుంచితే 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలకు షాక్ కొట్టేలా చేశారని అన్నారు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా మెగా డీఎస్సీ అని దాన్ని దగా డీఎస్సీ గా మార్చారని దుయ్యబట్టారు. ఇసుక విధానాన్ని మారుస్తామని చెప్పి ఇసుకను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. 25 లక్షల ఇళ్ల నిర్మాణం చేస్తామని మాట ఇచ్చి మడమ తిప్పారని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి వారికి సమయానికి జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.అన్ని రకాలుగా దోపిడీ చేసి 8 లక్షల కోట్ల రూపాయలను జగన్ ముఠా దోచుకుందని ఆరోపించారు.ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేసిన జగన్ ప్రభుతాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సంసిద్ధులు కావాలని సత్యానందరావు కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యం

**కొత్తపేట, మార్చి 26, (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసారు. కొత్తపేటకు చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ గా, ఇన్చార్జి ఛైర్మన్ గా సేవలందించారు. కాగా గత మూడేళ్లుగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసారు. అయితే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు సీటు లభించలేదు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో అత్యున్నత హెూదా కలిగిన పోలిట్ బ్యూరో సభ్యుడిగా నియమించి పార్టీ అధిష్టానం రెడ్డి సుబ్రహ్మణ్యానికి తగిన గౌరవం ఇచ్చింది. ఈ ఎన్నికల్లో ఆయన సేవలను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వినియోగించుకోవాలని పార్టీ అధిష్టానం చూస్తోంది. పోలిట్ బ్యూరో సభ్యుడిగా సుబ్రహ్మణ్యంను నియమించడం పట్ల ఆయన వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జగనన్న పాలనలోనే ప్రతి కుటుంబానికి లబ్ది

కొత్తూరు లో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు

**శంఖవరం, మార్చి 26 ప్రభాత వార్త**

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి జగనన్న పాలనలో సంక్షేమలబ్ది చేకూరిందని, అదే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకు శ్రీరామరక్ష అని, ప్రతీ ఒక్కరు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ను మరొకసారి ఆశీర్వదించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ వరుపుల సుబ్బారావు కోరారు. మండల%శీ% లోని కొంతంగి కొత్తూరులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ ద్వారా పొందిన లబ్ధిని తెలియజేశారు...ఈసందర్భంగా నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో జగనన్నను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు ఏకమవుచున్నాయని, అయినప్పటికీ అధికారం మాత్రం జగనన్నదేనన్నారు.. పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనిని, విద్యా వ్యవస్థలో విప్లవత్మక మార్పులు తీసుకొచ్చారని,పేద విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో తీసుకున్న చర్యలు ఎంతో సత్ఫలితాన్నిచ్చాయన్నారు. విద్యాప్రమాణాలు పెంచి అత్యాధునిక వసతులు కల్పించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లకు డిమాండ్ పెరిగిందన్నారు. అమ్మ ఒడి వంటి పథకాలు కూడా పాఠశాలల ప్రగతికి దోహదపడ్డాయన్నారు. సమాజంలో మహిళకు మరింత గౌరవాన్ని పెంచేలా అన్ని ప్రభుత్వ పథకాలకు మహిళలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయడం, రాజకీయంగా ఉన్నత పదవుల్లో నియమించడం సహా ఎన్నో మహిళాభివృద్ధి కార్యక్రమాలను సీఎం చేపట్టారన్నారు. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూడల రామస్వామి గింజల కొండబాబు, అన్నవరం సర్పంచ్ కుమార్ రాజా, కొండపల్లి అప్పారావు ,రాజు అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు



# చంద్రబాబును సీఎం చేసుకుంటేనే ఆంధ్ర రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

## -టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి మార్చి 26 (ప్రభాతవార్త):**

గత ఐదేళ్లుగా అసమర్థ, అవినీతి, దోపిడీ, దౌర్జన్యాల రాజ్యంలో అల్లాడిపోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సార్వత్రిక ఎన్నికల రూపంలో మే 13వ తేదీన ఒక సువర్ణావకాశం రానున్నదని,దానిని రాష్ట్రం లోని ప్రజలు ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలు, యువత సద్వినియోగం చేసుకుని తమ పవిత్రమైన, విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ-జనసేన-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించి వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించాలని జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలంలో చైతన్య రథం పై బొర్రంపాలెం, ఎన్టీరాజపురం, మల్లేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ ఐదేళ్లలో వైసీపీ చేసిన తప్పిదాలను ప్రజలకు వివరిస్తూ పర్యటన ముందుకు సాగింది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే లబ్దిని వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అభివృద్ధి సంక్షేమ సీఎం జగనన్నే

-ఎమ్మెల్యేగా నరసింహం ఎంపీగా సునీల్ ను గెలిపించాలి

-మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి కోడలు శ్రీనిధి

**గండేపల్లి మార్చి 26 (ప్రభాతవార్త):**

రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రపంచ దేశాలలోనే రాష్ట్రానికి ఒక గుర్తింపు తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం,కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి కోడలు శ్రీనిధి గడప గడపకు ప్రచారంలో కోరారు.గండేపల్లి మండలం కే.నాయకం పల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ మరోసారి వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు,రామకుర్తి మూర్తి,మద్దిపట్ల రామకృష్ణ,పరిమి వెంకటేశ్వరరావు, తారకం,మలిరెడ్డి పాపారావు,కుంచే చినబాబు వివిధ గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు అనేవి కీలకమైన అంశం : జిల్లా కలెక్టర్ శుక్లా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలనేవి కీలకమైన అంశమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో 21 శాఖలకు సంబంధించి ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సాధారణ ఎన్నికలు-2024 కు సంబంధించి పోలింగ్ ప్రక్రియ నిర్వహణ తీరు పట్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ మరియు అవగాహ నను పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ తీరు పట్ల ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ పోలింగ్ రోజుకు ముందు రోజు ఉదయం ఏడు గంటలకు తప్పని సరిగా పోలింగ్ సిబ్బంది హాజరు అయ్యి ముఖ్యమైన ఎన్నికల సామాగ్రి 56 అంశాలకు సంబంధించి బృంద సభ్యులు తీసు కొని లోటుపాట్లు ఉన్నది లేనిది పర్యవేక్షించుకోవాలన్నారు. సెక్టార్ అధికారి మార్గదర్శకంలో కేటాయిం చిన పోలింగ్ కేంద్రాలు చేరుకుని పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచార కార్యక్ర మాలు బ్యానర్లు జెండాలు లేకుండా మార్కింగ్ విఆర్వో సహాయంతో చేపట్టాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం స్థితిగతులకు అనుగుణంగా పోలింగ్ నిర్వహణ కొరకు రహస్య ఓటింగ్ కంపార్ట్మెంట్ మరియు లోపలికి బయటికి మార్గాలు సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన పిదప సమయం ఉండదు కావున ముందుగానే చట్టబద్ధమైన కవర్లు చట్టబద్ధం కాని కవర్లను ముందుగా సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆ రాత్రికి సిబ్బంది అంతా పోలింగ్ కేంద్రం లోనే బస చేయాలని ఉదయాన్నే ఐదున్నర గంటలకు అంతా సిద్ధం చేసుకుని మాక్ పోలింగ్ నిర్వహ ణకు సిద్ధం కావాలన్నారు. పోలింగ్కు 90 నిమిషాలు ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ 50 ఓట్లతో నిర్వహించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పనితీరును పరిశీలన చేసుకొని మాక్ పోలింగ్ ఓట్లను తొలగించి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఓటింగ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేసి తదుపరి ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రక్రియను తప్పనిసరిగా ప్రారంభించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందితో పాటు సూక్ష్మ పరిశీల కులు పర్యవేక్షణలో వెబ్ కాస్టింగ్ చిత్రీకరణతో పోలింగ్ ప్రక్రి య నిర్వహించడం జరుగుతుం దన్నారు. పోలింగ్ కేంద్రంలో ముందుగా పోలింగ్ ఆఫీసర్ (ప్రిసైడింగ్ అధికారి) ఓటర్ స్లిప్పును ఓటర్ ఎపిక్ లేదా 12 రకాల గుర్తింపు కార్డులలో ఒక కార్డును ధ్రువీకరించి సంతృప్తి చెంది ఓటింగ్ కొరకు అనుమతిస్తారని అదేవిధంగా మార్క్డ్ కాపీలో రెడ్ కలర్ పెన్నుతో పురుషులు స్త్రీలు ట్రాన్స్ జెండర్స్ కు విడివిడిగా మార్కింగ్ ఇస్తారన్నారు. దీనివల్ల ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం తెలుసు కొనేందుకు జెండర్ వారీగా వీలు కలుగుతుందన్నారు. రెండో పోలింగ్ అధికారి 17 ఏ ఓటర్ నమోదు రిజిస్టర్ లో సీరియల్ నెంబరు పేరు సంతకం లేదా వేలిముద్ర తీసుకొని ఓటింగ్కు అనుమతిస్తారని తెలిపారు. అనంతరం ఎడమచేతి చూపుడువేలు పై ఇండేబుల్ ఇంకు మార్కింగ్ వేస్తారన్నారు. మూడో పోలింగ్ అధికారి పార్లమెంటుకు తెలుపు అసెంబ్లీకి పింక్ కలరు బ్యాలెట్ స్లిప్పులను జారీ చేస్తారని వీటి వెనుక ఓటర్ ఎపిక్ లేదా గుర్తింపు కార్డు సీరియల్ నెంబరు వేస్తార న్నారు. అదేవిధంగా ఇ%శీ%డేబుల్ ఇంకు మార్కింగ్ ఉన్నది లేనిది పరిశీలిస్తారని లేని పక్షంలో మరల మార్కింగ్ ఇస్తారన్నారు. నాలుగో పోలింగ్ అధికారి పార్లమెంట్ ఓటింగ్ కంపార్ట్మెంట్కు కంట్రోల్ యూనిట్కు ఇన్చార్జిగా వ్యవహ రించి ఓటింగ్కు అనుమ తిస్తారని ఆయన తెలిపారు గతంలో ఈవీఎం యంత్రాల మీద అపోహలు ఉండేవ ని



వాటిని తొలగించేందుకు ఎన్నికల సంఘం ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిటర్ ట్రయల్( వివి పేట్లు) అందుబాటులో తెచ్చిందన్నారు ఈ విధానం ద్వారా 7 సెకండ్ల పాటు ఎవరికి ఓటు వేసింది చూచుకునే అవకాశం ఓటర్లకు లభించిందన్నా రు.. ఐదో పోలింగ్ అధికారి ఓటింగ్ కంపార్ట్మెంట్కు ఇన్చార్జిగా వ్యవహ రించి ఓటు హక్కును కల్పిస్తారన్నా రు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పనితీరు పట్ల అప్రమత్తంగా వ్యవ హరించి ఓట్లు సక్రమంగా నమోదవు చున్నది లేనిది పరిశీలన చేసుకోవా లన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు 16 మంది దాటినట్లయితే రెండవ బ్యాలెట్ యూనిట్లు వినియోగించు కోవాలన్నారు.

డిఆర్ఓ ఎం వెంకటే శ్వర్లు మాట్లాడుతూ పోలింగ్ కు వారం రోజులు ముందుగా అత్యవసర సర్వీసులు పోలింగ్ నిర్వహణలో ఉన్న ఉద్యోగులు, ఎన్నికల మీడియా కవరేజ్లో నిమగ్నమైన గుర్తింపు పొందిన పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవచ్చునని,బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం ఫామ్ 12 ధ్రువీకర ణ కొరకు గెజిటెడ్ అధికారిని స్థాని కంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఛాలెంజ్ ఓట్లు,17బి టెండర్ ఓట్లు, టెస్ట్ ఓటింగ్ ప్రాక్సి ఓటింగ్ సర్వీస్ ఓటర్లు ఓటు వేసే విధానా లపై అవగాహన పెంపొందించారన్నారు. పోలింగ్ సిబ్బంది వెనుక వరుసలో క్రమ పద్ధతిలో వివిధ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. హాజరు కాని, తరలింపు మరణించిన వారి ఓటర్ల జాబితాను రిటర్నింగ్ అధికారి అందజేస్తారని ఆయన తెలిపారు. ఓవర్సీస్ ఓటర్లు గుర్తింపుగా ఒరిజినల్ పాస్పోర్ట్ మాత్రమే చూపించాలన్నారు. 17 ఏ ఓటర్ నమోదు రిజిస్టర్ లో ఓటర్ లో ,17 సి బ్యాలెట్ పేపర్ ఎకౌంటు లో వ్యత్యాసాలు లేకుండా అప్ర మత్తంగా వ్యవహరించాలన్నారు రహస్య ఓటింగ్ గోప్యతను కాపా డాలని సూచించారు. డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ మరియు సిపిఓ వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి అవగాహనను ఈవీయంల డెమో ద్వారా కూడా అవగాహనను భౌతికంగా కల్పించారు. మాస్టర్ ట్రైనీలు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జగన్ ఐదేళ్ల పాలనలో అర్చకులపై వరుస దౌర్జన్యాలు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ఆగ్రహం



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎంగా జగన్ అధికారం చేపట్టింది మొదలు ఇప్పటి వరకూ ఎపి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ముఖ్యంగా బ్రాహ్మణులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ధ్వజమెత్తారు.. బ్రాహ్మణులను, అర్చకులను తుదముట్టించి హిందూ మతాన్ని నాశం చేయాలని జగన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆనంద్ సూర్య మండిపడ్డారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతోమాట్లాడారు.. జగన్ పాలనలో 200కు పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు.. దేవుళ్ల విగ్రహాలను కూలగొట్టారన్నారు. శ్రీరాముని విగ్రహం తల నరికేశారన్నారు. ఇక వెంకన్న విగ్రహం ధ్వంసం చేశారనానరు. అదేవిధంగా దుర్గమ్మ సింహాసనాలను చోరీచేశారన్నారు. అంతర్వేది రథాన్ని తగలబెట్టారన్నారు. కాకినాడ భీమేశ్వరస్వామి ఆలయంలో అర్చకునిపై వైసిపి నేత దాడి ఘటన.. జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శమని వ్యాఖ్యానించారు. గర్భగుడిలో అర్చకుడిని కాలితో తన్నారన్నారు.. భగవంతునికి ప్రత్యక్ష రూపమైన అర్చకుడినికాలితో తన్నారంటే,.., భగవంతుడిని తన్నినట్టే కదా...అని అన్నారు. జగన్‌రెడ్డి పాలన ఎంత దుర్మార్గంగా అందో అర్థమవుతోందని,. యధా నాయకుడు.. తథా.. కేడర్ అన్న చందంగా వైసిపి నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదాలు చదివి భగవంతుని సేవలో తరించే అర్చకులపై దాడి చేయటం, వారిని బెదిరింపులకు గురిచేయటం రాక్షసత్వమే అవుతుందన్నారు.. ఎలాగూ గొడ్డలి పార్టీ రాక్షస సమూహం కాబట్టే ఇంతటి ఘోరానికి ఒడిగట్టిందన్నారు. భగవంతుని సన్నిధిలో అందరూ ఒక్కటే అనే ఇంగిత జ్ఞానం కూడ వైసిపి నేతలకు లేకపోవటం బాధాకరమని అన్నారు. తెచ్చిన పాలను శివలింగంపై సరిగా పోయలేదని అర్చకుడిని వైసిపినేత చంద్రరావు దాడిచేశాడని, చెంపపై కొట్టి కాలితో తన్నాడన్నారు. అడ్డుకోబోయిన మరో అర్చకుడిపైనా దాడిచేసి బూతులు తిట్టారనానరు. విజయవాడ సత్యనారాయణ పురంలోనండూరి ఉమామహేశ్వరశర్మ తల్లి స్థలాన్ని వైసిపి నేత గౌతంరెడ్డి కబ్జా చేశారన్నారు. వీరా ప్రజానాయకులు? అంటూ ప్రశ్నించారు.



# వైఎస్సార్సీ పాలనలో వెంకన్న ఆస్తులకు రక్షణ లేదు

### టిటిడి బోర్డు నిర్ణయాలు వెబ్‌సైట్‌లోఎందుకు ఉంచటం లేదు?

### కరుణాకర్‌రెడ్డి వచ్చాక వివరాలేవీ కన్పించటం లేదు

### బడ్జెట్‌కు విరుద్ధంగా రూ.1,300 కోట్ల పనులకు ఆమోదం

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలయపాలెం విజయ్‌కుమార్

**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగం దైవం వెంకటేశ్వరస్వామి ఆస్తులకు వైసిపి పాలనలోరక్షణ లేకుండా పోయిందని, ఈవో ధర్మారెడ్డి, చైర్మన్‌కరుణాకర్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో తమ వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి కమీషన్లు దండుకుంటున్నారని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ మండిపడ్డారు.. టిటిడికి సంబంధించి ఏవివరాలను వెబ్‌సైట్‌లో ఉంచటం లేదని దుయ్యబట్టారు. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిటిడికి డబ్బులు ఇచ్చే భక్తులకు ఖర్చుల లెక్కలు చెప్పటం లేదని, అంతా రహస్యంగా ఉంచుతున్నారని విమర్శించారు.. టిటిడికి సమాచార హక్కు చట్టం వర్తించదని వారికి వారే ప్రకటించుకుంటున్నారని అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌గా వచ్చాక వివారాలేవీ వెబ్‌సైట్‌లో కన్పించటం లేదని, ఆర్థిక విషయాల్లో ఏమాత్రం పారదర్శకత లేదన్నారు. టిటిడి బోర్డులో ఏం జరుగుందో , తీసుకున్న నిర్ణయాలు బయటకు చెప్పకుండా గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపించారు.. ఎంత విలువైన ఇంజనీరింగ్ పనులు ఇచ్చారో ఈ వివరాలేమీ వెబ్‌సైట్‌లో ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధాన నిర్ణయాలను, జీవోలను ఆన్‌లైన్‌లో పెడుతున్నా... టిటిడి జీవోలు మాత్రం ఆన్‌లైన్‌లో పెట్టటం లేదన్నారు. ఈవో ధర్మారెడ్డి, చైర్మన్ కరుణాకర్‌రెడ్డి అన్నీ తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారని ఆరోపించారు.. కాంట్రాక్టులు వారి మనుషులకే కట్టబెట్టి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. సాధారణంగా నెలకోసారి టిటిడి సమావేశం జరుగుతుందని, కానీ కరుణాకర్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి 13 రోజులకొకసారి సమావేశం నిర్వహించి కాంట్రాక్టులు ఆమోదింపజేసుకుంటున్నారని, కరుణాకర్‌రెరడ్డి వచ్చినప్పటి నుంచి (2023 సెప్టెంబర్) బోర్డు రిజల్యూషన్ ఆన్‌లైన్‌లో పెట్టటం లేదన్నారు.ఆయన చైర్మన్ అయిన 3 నెలల్లోనే సుమారు రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. ఈ వివరాలు ఏమీ లేవని అన్నారు. మొత్తం బడ్జెట్‌లో 3వ వంతు అదనపుబడ్జెట్‌కి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.1233 కోట్లు కేటాయించుకున్నారని, కరుణాకర్‌రెడ్డి కుమారుడు తిరుపతి అసెంబ్లీ అభ్యర్థిగా ఉన్నారని, అభివృద్ధి ముసుగులో కుమారుడి గెలుపుకోసం కొత్త నిర్ణయాలా? అని ప్రశ్నించారు.. 2023 సెప్టెంబర్‌లో కరుణాకర్‌రెడ్డి చైర్మన్ అయ్యాక రూ.7,211 కోట్లు విలువైన పనులను ఆమోదింపజేసుకున్నారని అన్నారు.

**ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ పనుల బడ్జెట్ ఆమోదం:** 2023-24కి మొత్తం ఇంజనీరింగ్ బడ్జెట్ రూ.300 కోట్లు, సెప్టెంబర్‌లో రూ.7,211 కోట్లు, అక్టోబర్‌లో రూ.96.61కోట్లు, నవంబర్‌లో రూ.435 కోట్లు ఆమోదింపజేసుకున్నారని విమర్శించారు.

. 2,3 సత్రాలను ఆగమేఘాలపై కూల్చివేశారని, అక్కడ కొత్తగా కట్టాల్సిన అవసరం ఏంటి? అవి నిర్మిం చాలంటే సుమారు రెండేళ్లు పడుతుందన్నారు.. కనీసం బిల్డింగ్ డిజైన్లు కూడా లేకుండా వర్క్ ఆర్డర్లు ఇచ్చారని తెలిపారు.

# గోనుగుంట్లకు ధర్మవరం టిక్కెట్ రాకుండాచేసే కుటిలయత్నం

## వైఎస్సార్సీ టిడిపి నాయకుల కుట్ర సంఘీభావ ర్యాలీలో పలువురి ఆరోపణలు

**ధర్మవరం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:** స్థానిక బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం టిక్కెట్ రాకుండా చేసేందుకు స్థానిక వైసిపి, టిడిపి నాయకులు కుట్ర పన్నారని పలువురు గోనుగుంట్ల అనుచరులు, బిజెపి నాయకులు ఆరోపించారు. పొత్తులో భాగంగా ధర్మవరం స్థానాన్ని బిజెపికి కేటాయించిన విషయం తెలిసిందే. పోటీలేని ఏకైక నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణకే టిక్కెట్ ఖాయమని అందరూ భావిస్తున్న నేపథ్యంలో అనూహ్యంగా స్థానికేతరుని పేరు తెరమీదకు రావడంతో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు అబ్బురపోయారు. ఈ విషయం అనంతపురం ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీన్ని జీర్ణించుకోలేని జనం గోనుగుంట్లకు సంఘీభావం ప్రకటించేందుకు మంగళవారం పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోనుగుంట్లకు జరిగిన అన్యాయాన్ని దుయ్యబట్టారు. గోనుగుంట్లకు టిక్కెట్ రాకుండా చేయడంలో వారి కుయుక్తులు బహిర్గతం అయ్యాయని ఆరోపించారు. ఎంఎల్ఏగా గోనుగుంట్ల సూర్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలు గుర్తుపెట్టుకుని, గోనుగుంట్ల రాకకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జనం కోరుకున్నవారికి టిక్కెట్ ఇస్తే ఓట్ల వర్షం కురిపిస్తారన్నారు. ధర్మవరం ప్రజలకు ముక్కుమొహం తెలియని అపరిచితునికి టిక్కెట్ ఇస్తామంటే అంగీకరించేదిలేదన్నారు. గోనుగుంట్ల పోటీలో ఉంటే తమ విజయం అసాధ్యమని భావించిన వైసిపి ఇలాంటి పన్నాగం పన్నిందని వారు విమర్శించారు. నియోజకవర్గంలో ఘనమైన గోనుగుంట్ల గ్రాఫ్ చూసి బెంబేలెత్తిన అధికారపార్టీ మరొక పార్టీ సాయంతో చౌకబారు కుట్రలు పన్నారని వాపోయారు. బిజెపి టిక్కెట్‌పై పోటీ చేసే సత్యకుమార్ విజయం కోసం పనిచేసే టిడిపి అదే టిక్కెట్‌పై పోటీచేసే గోనుగుంట్లకు వ్యతిరేకంగా పనిచేయడం ఏమిటని వారు నిలదీశారు. కష్టపడే మనస్థత్వం, ఆదుకునే గుణం, మంచి చేయాలన్న తపన ఉన్న గోనుగుంట్ల ధర్మవరం ప్రజలకు చిరపరిచితుడని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధిక ప్రజాదరణ ఉందన్న సర్వే రిపోర్టులను పరిశీలించి గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గోనుగుంట్లకు టిక్కెట్ ఇవ్వకపోతే నియోజకవర్గ ప్రజలందరి మనోభావాలను దెబ్బ తీసినట్లేనన్నారు. ధర్మవరం బిజెపి టిక్కెట్‌కు గోనుగుంట్ల సూర్యనారాయణకు బదులుగా మరొకరి పేరు వినపడడంతో నియోజకవర్గ ప్రజలు విశేషంగా స్పందించారు. తమ అభిమాన నాయకునికి మద్దతు తెలిపే క్రమంలో మంగళవారం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



ధర్మవరం పట్టణంలో ర్యాలీ దృశ్యం

## తండ్రి మరణ వార్త తెలిసి ..

# పుట్టెడు దుఃఖంతో పరీక్షకు హాజరు



విద్యార్థి చరణ్

**రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త** తండ్రి మరణించిన బాధలో కన్నీటితో పది పరీక్షను గిరిజన విద్యార్థి మంగళవారం వ్రాసాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షను వ్రాసిన పరిశిక చరణ్ అనే గిరిజన విద్యార్థి పరిస్థితిని చూసి ప్రతీ ఒక్కరూ కన్నీటి పర్యంతమైనారు.అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామానికి చెందిన పరిశిక బాలరాజు, సుగుణ అనే గిరిజన దంపతులకు ఇద్దరు మగసంతానం ఉన్నారు. వారిలో మొదటి అబ్బాయి హర్షవర్ధన్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో అగ్రికల్చర్ డిప్లోమా చదువుతుండగా, రెండో అబ్బాయి చరణ్ రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలను వ్రాస్తున్నాడు. విద్యార్థి తల్లి సుగుణ కువైట్‌లో ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. విద్యార్థి తండ్రి బాలరాజు, అతని తండ్రి బాపన్నదొర పొలాల్లో మకాం ఉంటున్నారు. తంటికొండ గ్రామంలో అమ్మమ్మ కుంజంసంతోసమ్మ వద్ద చరణ్ ఉంటూ రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసాన్ని సాగిస్తున్నాడు. మంగళవారం తండ్రి మరణించిన తెలిసి బాధతో పరీక్షలు వ్రాయడం జరిగింది. బాలరాజు మృతి పట్ల సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, రాజవొమ్మంగిజెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చింతలపూడి వీరబాబు సంతాపం తెలిపారు.

# కొడికొండ చెక్‌పోస్టు వద్ద భారీగా బంగారం స్వాధీనం

**చిలమత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త** పుట్టపర్తి జిల్లా చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ప్రముఖ జ్యువెలరీ సంస్థలకు చెందిన దాదాపు 80 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు, వజ్రాలు, ఆభరణాలు పట్టుబడినట్లు సమాచారం. అయితే వారు అందుకు సంబంధించిన పత్రాలు చూపినట్లు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు తెలిపారు. అయితే వారు చూపిన పత్రాలు, ఆభరణాలను సరిచూసిన తరువాత అవి సరిగ్గా వున్నాయా లేదా తెలుస్తుందని అయితే వాహనం డోరును అధికారులు తెరవలేదు. ఉదయంన పట్టుబడిన వాహనాన్ని చీకటి పడే వరకు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లోనే వుంచుకున్నారు. ఆ తరువాత వివరణ అడుగగా పుట్టపర్తి లేదా అనంతపురం ట్రెజరీలకు పంపి ఆభరణాలు కాగితాలను సరిచూస్తారని తెలిపారు. అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు స్టేషన్‌లో ఎందుకు వుంచుకున్నారంటే సమాధానం రాకపోయింది. తాయిలాల్లో భాగంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు బంగారు కానుక తరలి'స్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ట్రెజరీకి చేరి అధికారులు స్పష్టం చేస్తేనే అసలు విషయం బయటపడనుంది. తొలుత జెసి, రిటర్నింగ్ అధికారి అభిషేక్‌కుమార్ పరిశీలన చేసి వెళ్లగా అనంతరం పరిశీలనలో భాగంగా తహశీల్దార్ భాగ్యలత, ఎస్ఎస్ఎస్‌టీ టీం యూనస్, రూరల్ సిఐ ఈరన్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి మధుసూదన్‌రెడ్డిలు సాయుధ బలగాలు, పోలీసుల సమక్షంలో సాయంత్రం వరకు భద్రత కల్పించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా బంగారానికి సంబంధించి జిఎస్‌టి కాగితాలు తదితర వాటిని పోలీసులు పరిశీలిస్తూనే వున్నారు.



బంగారం తరలిస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ వ్యక్తిని విచారిస్తున్న జెసి

## టిడిపి కార్యాలయంలో ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుక



**అమరావతి, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, 'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిడిపి నేతలు గురుమూర్తి, ఎస్‌పి షాపెబ్, హషన్ బాషా తదితరులు పాల్గొని అచ్చెన్నాయుడు పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు..ఈసందర్భంగా టిడిపి కార్యాలయ హౌస్ కీపింగ్ మహిళా సిబ్బందికి నేతలు చీరలు పంపిణీ చేశారు.

# రాజంపేట తెలుగుదేశంలో సామాజిక సమీక'రణం'

## అభ్యర్థుల ప్రకటనలో రోజుకో ట్విస్ట్

**రాజంపేట అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త:** రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం అధినాయకత్వానికి ప్రయోగాలకు వేదికగా మారిందా?సామాజిక సమీకరణాలకు ఈ నియోజకవర్గమే మిగిలిందా? అభ్యర్థుల ప్రకటనలో రాజంపేట అభ్యర్థిని రాష్ట్రంలోనే చివరిగా ప్రకటిస్తారా? ఈ నియోజకవర్గం అంటే అధిష్టానానికి అలుసా? ఒక్కసారి అయితే పర్వాలేదు ప్రతి ఎన్నికలోనూ రాజంపేట అభ్యర్థి ఎంపికలో ఎందుకు ఇంత విపరీతమైన జాప్యం? టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులపై పలు మార్లు ఐవీఆర్ఎస్ సర్వే చేయడమేంటి? ఎందుకిలా జరుగుతోంది. సామాజిక సమీకరణల పేరుతో జరుగుతున్న జాప్యం సామాజిక రణంగా మారుస్తారా? ఎడతెగని జాప్యం పార్టీకి లాభమా? నష్టమా. ఇవీ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంధిస్తున్న ప్రశ్నలు. అనాదిగా రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే కేటాయించడం పరిపాటిగా జరిగేది. 1989లో మొదటి సారి కొండూరు ప్రభావతమ్మకు తెలుగుదేశం టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత మదన్‌మోహన్ రెడ్డి, మేడా మల్లికార్జున రెడ్డిలకు టికెట్ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గాల పునర్విభజన ముందు వరకు బలిజ సామాజికవ వర్గం ఓట్ బ్యాంక్ కీలకంగా ఉండేది. పునర్విభజన తర్వాత నియోజకవర్గంల ోని సిద్దవటం, సుండుపల్లె, వీరబల్లె మండలాలు చేరికతో రెడ్డి సామాజిక వర్గం కీలకమైంది. అలాగే క్షత్రియ సామాజికవర్గం ఓటు బ్యాంక్‌కూడ ప్రధానంగా మారింది. ఫలితంగా సామాజిక సమీకరణల్లో మార్పులుచోటు చేసుకున్నాయి. సామాజికవర్గాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే రెడ్డి, బలిజల ఓట్లు రెండు వేల తేడాతో అటుఇటూగా ఉన్నాయి. అలాగే క్షత్రియులు పైన పేర్కొన సామాజిక వర్గాల ఓటర్లకంటే మూడు వేలు అటూఇటుగా తక్కువగా ఉండవచ్చు. ఇకపోతే రాజంపేటలో క్లైమాక్స్‌లో అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్రాయుడు పోలి వెంకటసుబ్బారెడ్డి పార్టీ అధిష్టాణం పరిశీలనలో మిగిలారు. ఊహించని రీతిలో ఈనెల 23న రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పొత్తులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని బీజేపి ప్రకటించింది. అప్పటివరకు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రా యుడు తనయుడు బాలసుబ్రమణ్యం ప్రచారం కూడ చేశారు. ఎప్పుడైతే కిరణ్‌కుమార్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారో సామాజిక సమీకరణంలో భాగంగా టీడీపీ అధినాయకత్వం ఈనెల 24న అసెంబ్లీ అభ్యర్థిగా బాలసుబ్ర మణ్యం అభ్యర్థిత్వంపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. దీంతో టికెట్ రేసులో ఉన్న ముగ్గురు నేతలు ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు చెంగల్‌రాయుడు, బాలసుబ్రమణ్యం ఒకే సామాజికవర్గం కావడంతో వారిద్దరూ పోటి పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఇప్పటివరకు జరిగిన టికెట్ పోరు ఒక్కసారి సామాజిక పోరుగా మారింది. నలుగురు మూడు సామాజికవర్గాలకు చెందిన వారు కావడం గమనార్హం. సమీకరణల్లో భాగంగా రాయలసీమలోని బలిజ సామాజికవర్గం అభ్య ర్థులకు ఎక్కడా అవకాశం కల్పించకపోవడం అనే అంశం తెరమీదకు వచ్చింది.

## దుర్గమ్మ ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన



రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణకు దుర్గమ్మ ప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరిగే అభివృద్ధి పనుల వివరాలను ఇఓ కెఎస్ రామారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల వివరాలు తెలుసుకుని వాటిపై పలు సూచనలు చేశారు. దుర్గమ్మను మంగళవారంఉ రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు.

ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం సూర్యనారాయణ దంపతులు రు.1లక్ష విరాళాన్ని మంగళవారం అందించారు.

# వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి : కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో జూన్ నెల చివరి వరకు త్రాగునీరు సరఫరాకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో వేసవి ఆకస్మిక ప్రణాళిక (మార్చి- జూన్ ) సమన్వయ శాఖల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎటువంటి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ త్రాగునీటి సరఫరా పథకాల నిర్వహణా వ్యవస్థను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకోవాలని పేర్కొనడం జరిగింది. ఏ ఒక్క రోజూ మరమ్మత్తుల వలన త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా చూసుకోవాల్సిన అవసరం ఆయా క్షే త్రస్థాయిలో పనిచేసే డిఈ, ఎఈలపై ఉందన్నారు. కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీల్లో త్రాగునీటి, ఇతర అవసరాలకు అనుగుణంగా నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. బోర్లు, పంపుసెట్లు, అన్ని సిపిడబ్ల్యూఎస్ పథకాలు ఎటువంటి మరమ్మతులకు గురికాకుండా చూసుకోవడం, ఒకవేళ మరమ్మతులకు గురి అయితే తక్షణం స్పందించాల్సి ఉంటుందని ఆదేశించారు.

# వైవిఆర్ వర్సెస్ గుమ్మనూరు

- కబ్జాదారులు మీరంటే మీరని పరస్పర ఆరోపణలు
- టిడిపి అభ్యర్థిని ప్రకటించకముందే వేడెక్కిన రాజకీయం



వై.వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు, మార్చి 26 ప్రభాతవార్త** గుంత కల్లు నియోజక వర్గం లో ఎన్నికల వేడి మొదలైంది. టిడిపి అభ్యర్థిని ప్రకటించక ముందే వైవిఆర్, గుమ్మనూరు బంధు వులు పరస్పర విమర్శలు గుప్పించు కుంటున్నారు. భూకబ్జాదారులు మీరంటే మీరని మాటల యుద్ధానికి తెరలేపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పట్టణంలోని సత్యనారా యణపేటలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లులో కొంత మంది ఇళ్లు అద్దెకు తీసుకున్నారని ఇంటితో పాటు స్థలాన్ని కూడా కబ్జా చేస్తారని గుమ్మనూరు బ్రదర్స్‌ను ఉద్దేశించి పరోక్షవ్యాఖ్యలు చేశారు. వీటిపై మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు ఆలూరు మార్కెట్‌యార్డుచైర్మన్ గుమ్మనూరు నారాయణ ఘాటుగా స్పందించారు. పట్టణానికి చెందిన ఓ వైకాపా యువనాయకుని పేరుమీద ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపు వేదికగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కబ్జాల వెంకట రామి రెడ్డి తనకు అంటున్న బురదను జయ రాంకు అంటించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# గామన వంతెన పనులపై ఉన్నతాధికారుల సమీక్ష

## - సాధ్యమైనంత తొందరగా మరమ్మతులు పూర్తికి చర్యలు

### - కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 26, ప్రభాతవార్త :** విజయవాడ నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న, ఇతర అధికారులు గామన్ బ్రిడ్జి (4వ వంతెన ) అంశంపై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్, ఇతర అనుబంధ శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియజేస్తూ, ఆర్‌జిబిఎల్ ప్రతినిధులు మరమ్మతు_లకు సంబంధించి నీ కోసం నివేదిక అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆ మేరకు బేరింగ్‌లు అందుబాటులో ఉంటే తక్షణం తదుపరి పనులను ప్రారంభించిన కార్యాచరణ ప్రణాళికా అందజేయాలని స్పష్టం చేశామన్నారు. గామన్ వంతెనకి సంబంధించిన పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతీరోజు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుత గామన్ వంతెన మరమ్మతుల నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో రవాణాశాఖ, పోలీసు, ఆర్అండ్‌బి జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మొత్తం పనుల కోసం 8 బేరింగ్‌లు అవసరం అవుతాయని, మిగిలిన చోట్ల కూడా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్పి పి.జగదీష్ మాట్లాడుతూ గామన్ వంతెన మార్గంలో ఒకవైపు మాత్రమే ట్రాఫిక్ మళ్లింపు చేయనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య రాకుండా పోలీస్, రవాణా, రెవెనూ య అధికారులు ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ వంతెన నిర్వహణా సామర్థ్యంపై తనిఖీలు నిర్వహించి, నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. అనంతరం రోడ్‌కం రైల్ వంతెన పనులపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి ఎస్పి పి.జగదీష్, రాజమండ్రి గోదావరి బ్రిడ్జి లిమిటెడ్ ( ఆర్‌జీబిఎల్ ) చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ ఏహెచ్ ఖురేషి, నేషనల్ హైవే ఈఈ సురేంద్ర బాబు, ఈఈ ఆర్అండ్‌బి ఎస్బివి రెడ్డి, ఈఈ ఆర్‌డిసి ఏ శ్రీకాంత్, ఆర్‌టీఓ కెవి కృష్ణారావు, లసా కన్సల్టెంట్ సీనియర్ బ్రిడ్జి తనిఖీ నిపుణులు మురళీధర్, ఆర్‌జిబిఎల్ సీనియర్ ఇంజనీర్ ఆశీష్‌కుమార్,

## జగన్మోహనరెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవటమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి :ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవటమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచెయ్యాలని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను విజ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, రామచంద్రునిపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల బూత్ కమిటీల సభ్యులతో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్యలతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఉదయభాను పాల్గొని ప్రసంగించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను 99శాతం సిఎం నెరవేర్చారన్నారు. 58 నెలల కాలంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించటం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదానానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ టి తిరుమలరావు రూ.50,116లు వితరణగా అందజేశారు.

ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను చేతుల మీదుగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు కె భరద్వాజ్‌కు ఈమేరకు చెక్ అంద జేశారు. ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ, కర్ణాటక ఎన్నికల నమూనాతో

# దేశవ్యాప్తంగా ప్రభావితం చేయనున్న కాంగ్రెస్

### మహాలక్ష్మి పథకానికి విస్తృతంగా ప్రశంసలు

### రాష్ట్రంలోని సంక్షేమ పథకాలపై పార్టీ మేధోమథనంలో సానుకూలత

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలో విజయ దుందుభి మోగించడానికి కాంగ్రెస్ తెలంగాణ, కర్ణాటకల నమూనాను ఆచరించనున్నట్లు కనిపిస్తోంది. దేశవ్యాప్త ప్రచారానికి తెలంగాణ, కర్ణాటకలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య వాతావరణంలో కొనసాగుతున్న పాలన తీరుతెన్నులు వివరించి, ఢిల్లీ పీఠంపై పాగా వేయాలనుకుంటున్నది. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు ఆచరించే బిజెపిని ఎండగడుతూ కాంగ్రెస్ దిగువ, మధ్య తరగతి, సామాన్యుల సంక్షేమం, అభివృద్ధి అస్త్రంతోనే ఎన్నికల విజయాన్ని లక్ష్యంగా చేసుకుంది. గరీబీ హటావో ఇందిర నినాదం, నెహ్రూ భావాజాలం స్ఫూర్తితో మహిళలు, రైతులు, యువత సహా కీలకమైన ఓటరు జనాభాకు అనుగుణంగా పార్టీ 'పాంచ్ న్యాయ్' (ఐదు న్యాయాలు) పేరుతో విస్తృతమైన మేనిఫెస్టోను రూపొందించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. తెలంగాణలో కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సానుకూల స్పందన వస్తోందని కాంగ్రెస్ మేధావులు అభిప్రాయ పడుతున్నారు. మహాలక్ష్మి పథకం విస్తృతమైన ప్రశంసలు అందుకుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి మూలస్తంభంగా పనిచేస్తుందని పార్టీ నాయకులు, మేనిఫెస్టో సమావేశంలో అభిప్రాయం వ్యక్తీకరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విజయవంతంగా అమలు చేయడం ద్వారా దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం తెలంగాణ పాలకులు, ప్రజా సంఘాలకు పాలనలో భాగస్వామ్యం, ఆత్మగౌరవ పునర్నిర్మాణం, ఆర్థిక పునరుజ్జీవనం కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రాంతీయ సరిహద్దులు దాటి దేశ ప్రజలను ఆకర్షించేలా విస్తరిస్తున్నది. తెలంగాణ మోడల్ కావడంతో కాంగ్రెస్ మేనిఫెస్టో దేశ వ్యాప్తంగా గణనీయమైన దృష్టిని ఆకర్షించింది.

వెనుకబడిన తరగతుల (బిసి) జనాభా గణన సామాజిక అసమతుల్యతను పరిష్కరిం చాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం, ముఖ్యంగా కమ్యూనిటీ ఆధారిత రాజకీయాల ప్రాబల్యం కారణంగా పార్టీ అట్టడుగు వర్గాల నుంచి మద్ధతు పొందడంతో సహాయ పడుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు, గిరిజన వర్గాలకు అటవీ భూమి హక్కులు వంటి పథకాలను పునరుద్ధాటించడం ద్వారా సమాజంలోని ఈ వర్గాలలో తన మద్ధతు కూడ గట్టుకొని ఉన్నది. 'శాశ్వత రైతు రుణ మాఫీ కమిషన్' ఏర్పాటు మరియు పంట నష్టాలకు బీమా పరిహారం వేగవంతం చేయాలనే పార్టీ ప్రతిపాదనలు రైతు సంఘం నుంచి మద్ధతు పొందడం లక్ష్యంగా ఉన్నాయి. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయడం, గ్రామీణ ప్రాంతాలకు అతీతంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ వైఖరి ఆ పార్టీకి మరిన్ని సీట్లు గెలుచుకోవడంలో సహాయ పడుతుంది.

## ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి

### దోషులు ఎంతటి వారైనా శిక్షించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వెలుగుచూస్తున్న విషయాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయన్నారు. నాటి పీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి సమీపంలో ఇళ్లు అద్దెకు తీసుకొని ఆధునిక పరికరాలతో వారి ఇంట్లో ఏమీ మాట్లాడుకునేవారో రికార్డు చేశారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ముగ్గురు పోలీసులు ఉన్నతాధికారులు అరెస్టు కావడం.. ఇంటిలిజెన్స్ మాజీ చీఫ్ పేరు రావడం దారుణమన్నారు. నాటి అధికార పార్టీ తమ ప్రత్యర్థి పార్టీల ఫోన్‌లను ట్యాపింగ్ చేయిస్తుందనేది అందరికీ తెలిసిందేనని.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నాయకులందరినీ రాత్రికి రాత్రే ఎక్కడ ఉన్నా హౌజ్ అరెస్టులు చేసేవారని కూనంనేని గుర్తు చేశారు. అయితే నిఘా వ్యవహారం ఇంతా లోతుగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ఆందోళనకరమైనదని అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇజ్రాయెల్ సాఫ్ట్‌వేర్ పెగాసెస్‌తో రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టుల ఫోన్‌లు ట్యాపింగ్ చేయించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచిందని స్పష్టమవుతుందని.. రాష్ట్రంలో ట్యాపింగ్ వ్యవహారం కేవలం పోలీసులు స్వంతంగా చేసింది కాదని, దీని వెనుక ఉన్న వ్యక్తులు, కారణాలపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేయించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. గతంలో రాజకీయ అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసులో నాటి కర్ణాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే రాజీనామా చేయాల్సి వచ్చిందని కూనంనేని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, ప్రజాసంఘాలపై ఫోన్ ట్యాపింగ్ చేయకుండా వ్యవస్థలు సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కూనంనేని డిమాండ్ చేశారు.

## ఐదోరోజు ఎస్ఎస్‌సి పరీక్ష గంటన్నరే

### కొనసాగిన ఫిజికల్ సైన్స్ పరీక్ష

### 99.72 శాతం హాజరు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో భాగంగా ఐదవ రోజు సైన్స్ విభాగంలో ఫిజికల్ సైన్స్ పరీక్షను నిర్వహించారు. సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఫిజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. బయలాజికల్ సైన్స్ పరీక్షను నేడు(బుధవారం) ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.

మంగళవారం జరిగిన పరీక్షలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని.. ఏ ఒక్క అధికారిని విధుల నుంచి తప్పించలేదని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. ఐదవ రోజైన మంగళవారం జరిగిన పరీక్షలకు 99.72 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

## 11 జిల్లాల్లో తొలిసారి జిల్లా మహిళా హాస్టళ్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో తొలిసారిగా జిల్లా మహిళా హాస్టళ్లు అందు బాటులోకి రానున్నాయి. ఎక్కువ మంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రాయోజిత పథకం ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం ఉష) కింద మహిళల కోసం రాష్ట్రంలోని 11 జిల్లా హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని కామారెడ్డి, హన్మకొండ, కరీంనగర్, నల్లగొండ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, ఖమ్మం, సంగారెడ్డి, సిరిసిల్లా, మేడ్చల్ జిల్లాల్లో ఒక్కో మహిళా హాస్టళ్లను ప్రతిపాదించింది. సుమారు 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రానున్న ఒక్కో హాస్టళ్లలో దాదాపు 150 నుండి 200 మంది మహిళా విద్యార్థినులు ఉండేందుకు అవకాశం ఉంటుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

## ఇద్దరు విద్యుత్ డిఇల స్వచ్ఛంద పదవీవిరమణ

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ ట్రాన్స్‌కోలో ఇద్దరు డివిజనల్ ఇంజనీర్లు స్వచ్ఛంద పదవీవిరమణకు దరఖాస్తు చేసుకున్నారు. 400 కెవి కన్‌స్ట్రక్షన్‌లో ఎలక్ట్రికల్ విభాగంలో డివిజన్ ఇంజినీరుగా పనిచేస్తున్న సిహెచ్ సత్యవాణి, మెట్రో జోన్‌లో ఎలక్ట్రికల్ విభాగంలో డివిజనల్ ఇంజనీరుగా పనిచేస్తున్న జె జ్యోతి స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి తాము విధుల్లోకి రాలేమని పేర్కొంటూ స్వచ్ఛంద పదవీవిరమణకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వాటిని ఆమోదిస్తూ ట్రాన్స్‌కో సిఎండి ఎస్ఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు.

## దానం నాగేందర్‌పై అనర్హత కోసం సుప్రీంకు వెళ్తాం

### ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌లో చేరారని కెటిఆర్ మండిపాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గెలిపించిన ప్రజలను మోసం చేసి కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. మూడు నెలల్లోనే ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక వస్తుందని చెప్పారు. ఉప ఎన్నికలో బిఆర్ఎస్‌ను గెలిపించి, దానం నిర్ణయాన్ని తప్పని నిరూపిస్తారని అన్నారు. దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని, ఫిర్యాదుపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానంను అనర్హుడిగా ప్రకటించాలని అన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దానంను అనర్హుడిగా ప్రకటించేలా చేస్తామని చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రావడం, ఉండటం ముఖ్యం కాదని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండే నాయకుడే నిజమైన నాయకులవుతారని అన్నారు. ఓటు వేసిన కార్యకర్తలను దానం వెన్నుపోటు పొడిచారని, పార్టీ మారి ఆయన తప్పు చేశారని అన్నారు.

# భక్తులతో సామూహిక మృత్యుంజయ హోమం

### కొనసాగిన సనాతన వేదాంత జ్ఞానసభలు

### హాజరైన వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు



మాధవీలతను సన్మానించి అమ్మవారి త్రిశూలాన్ని అందజేస్తున్న మహిళలు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మార్చి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ ఎస్‌పిఆర్-శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో సద్గురు మళయాళస్వామి భక్తబృందం, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహా సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 98వ శ్రీసనాతన వేదాంత జ్ఞానసభలు రెండోరోజు మంగళవారం భక్తిశ్రద్ధలతో కొన సాగాయి. ఉదయం పరిపూర్ణానందస్వామీజీ భగవద్గీత అధ్యాయాల సామూహిక పారాయణం చేయగా దేవీఉపాసకుడు బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక మృత్యుంజయ హోమం, ఆయుష్‌హోమం నిర వ్రహించారు. జ్ఞానసభలకు వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మఠాధిపతులు, పీఠాధిపతులు, మాతాజీలు సనాతన ధర్మంపై ఉపన్యాసాలు చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ ఆధ్యాత్మికవక్త, హైదరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఉపన్యసించారు. అనంతరం ఆమెను నిర్వాహకులు సన్మానించి అమ్మవారి త్రిశూలాన్ని జ్ఞాపికను అందజేశారు. సభల్లో పరిపూర్ణా నందస్వామీజీకి పలువురు భక్తులు తులాభారం వేశారు. సీతారాములు కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు అమరవాది లక్ష్మీనారాయణ, సరూర్‌నగర్ మాజీ ఎంపిపి సామల రంగారెడ్డి, సూరిశెట్టి శ్రీని వాస్, వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు, జ్ఞాన మహాసభల అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్త, కృష్ణ ప్రసాద్, పాండు గుప్త, దయాకర్‌గుప్త, చంద్రశేఖర్‌రావు, నాగభూషణం, శివకుమార్, లింగా ప్రకాశ్, వెంకటేశ్ మేరు, వందలాది భక్తులు పాల్గొన్నారు.

# జిమ్‌లో కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లు

### టాస్క్‌ఫోర్సుకు చిక్కిన ముగ్గురు నిందితులు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** జిమ్‌లో కసరత్తులకు వచ్చే యువకులకు కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మెపంటర్‌మైన్ సల్ఫేట్ పేరిట వున్న 75 స్టెరాయిడ్ ఇంజక్షన్లు, మూడు సెల్ ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. మంగల్‌హాట్‌కు చెందిన నిటేష్ సింగ్ (35)కు ఆసిఫ్‌నగర్ లో ఫిట్‌నెస్ సెంటర్ పేరిట ఓ జిం వుంది. ఇందులో కసరత్తుల కోసం చాలా మంది వస్తుంటారు. అయితే వీరిలో కొందరు యువకులకు నిటేష్ సింగ్ కృత్రిమ కండల కోసం స్టెరాయిడ్ ఇంజక్షన్లను అమ్మసాగాడు. తన వద్ద రిసెప్షనిస్టుగా పనిచేసే సయ్యద్ జాఫర్ (20), ట్రైనర్‌గా వున్న రాహుల్ సింగ్ (24)ల సహకారంతో ఈ ఇంజక్షన్ల ను ఇతను విక్రయించసాగాడు. వాస్తవానికి వీటిని నిటేష్ సింగ్ ముంబాయికి చెందిన కండివాలి కునాల్ అనే వ్యక్తి నుంచి తక్కువ ధరకు కొంటూ తన వద్ద శిక్షణ కోసం వచ్చే యువకులకు ఎక్కువ ధరకు అమ్మసాగాడు.

ఈ తరహా స్టెరాయిడ్ ఇంజక్షన్ల వల్ల వీటిని తీసుకునే యువకులు వున్నట్లుండి గుండెపోటుకు గురై చనిపోయే ప్రమాద ం వుంది. దీంతో పాటు పలురకాల అనారోగ్య సమస్యలకు గురయ్యే వీలుంది. అయినప్పటికీ ఆకర్షణీయమైన దేహదారుఢ్యం కోసం యువకులు స్టెరాయిడ్ ఇంక్షన్ల వెంట పడుతున్నారు. వీటివల్ల ఒక్క హైదరాబాద్‌లోనే పలువురు మృత్యువాత పడ్డారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి సదరు జింపై దాడిచేసి మొత్తం 75 మెపంటర్‌మైన్ సల్ఫేట్ స్టెరాయిడ్ ఇంజక్షన్లను జప్తు చేశారు. దీంతో పాటు జిం యజమాని నిటేష్ సింగ్‌ను అతని వద్ద పనిచేసే ఇద్దరిని కూడా అరెస్టు చేసి వారి వద్ద వున్న సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగి ంచారు.

# మంచినీటికి ఇబ్బందులు లేవు

### ఏప్రిల్ రెండోవారం నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ చేపడతాం

### రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై ఏ విధమైన ఆందోళన వద్దు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



మంగళవారం తాగునీటి సరఫరాపై కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఏప్రిల్ రెండవ వారం తరువాత రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్‌ను చేపడతామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో కూడా సరిపడా నీటి సరఫరా చేస్తున్నామని, వాణిజ్య అవసరాల నిమిత్తం డిమాండ్ ఎక్కువగా ఉందని జలమండలి అధికారులకు సిఎస్ తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున వేసవిలో తాగునీటికి ఏ విధమైన ఇబ్బందులు లేవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహించి సమీక్షించారు. పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి జిల్లాలకు తగు నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో తాఉనీటి సరఫరాకు ఏవిధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమత్తులు చేపట్టడం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అయితే నిర్వహణ పరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నిరంత నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్‌లకు సూచించారు. ప్రతి రోజు గ్రామాలు, పట్టణాలలో తాగు నీటి సరఫరాపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి సమీక్షించాలన్నారు. వేసవి కాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన పనులన్ని సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా ఆపరేషన్, మెయింటెనెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇతర రాష్ట్రాల లో ఎదరవుతున్న తాగునీటి సమస్యను మన రాష్ట్రానికి కూడా అన్వయిస్తూ ఆందోళన కర పలు కథనాలు వస్తున్నాయని, రాష్ట్రంలో ఈసారి లోటు వర్షపాతం ఉన్నా, ఇక్కడి ప్రధాన జలాశయాలు, ఎస్ఆర్ఎస్‌పి, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌లలో గతయేడాది మాదిరిగానే నీటి మట్టాలున్నందున ఆందోళన అవసరం లేదన్నారు.

అయిన ప్పటికీ, ప్రత్యామ్యాయ ఏర్పాట్లను కూడా రూపొందిం చుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సిప ాలిటీలలో, గ్రామాల్లో నిర్వహణపరంగా లోపాలొచ్చాయని, ఈ లోపాలను వెంటనే పరిష్కరించడం జరిగిందన్నారు.

# రాష్ట్రంలో ఉన్నది ప్రజాపాలన కాదు.. రెడ్ల పాలన

### గత అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేల పేరిట మోసం

### ఈసారైనా బిసిలకు 9 ఎంపి సీట్లు ఇచ్చి న్యాయం చేయండి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి తదితరులు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తమది ప్రజా పాలన అని చెప్పుకుంటున్నప్పటికీ అలా జరగడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి కేవలం తమ రెడ్డి సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేస్‌చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జాజుల ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి పాలైన బిఆర్ఎస్ ఆపర్టీ గుణపాఠం నేర్చుకున్నట్లుగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 6స్థానాలకు బిసిలకు కేటాయించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీకూడా 17స్థానాల్లో బిసిలకు 5కేటాయించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి కేవలం రెడ్డిసామాజికవర్గమే కృషిచేయలేదని ఎస్సీ, ఎస్టీ, బిసిలందరూ కాంగ్రెస్‌కు ఓటేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు కోరుకున్న మార్పు సామాజికంగా, అధికారంలో ఉండాలని కానీ వెలమ పోయి రెడ్డి వచ్చినట్లు జరగొద్దన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేలు, డబ్బులేవనే నేపంతో బిసిలను పక్కన పెట్టిన కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ తుంగలో తొక్కిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన కార్పొరేషన్ చైర్మన్ల నియామకాల్లోనూ బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. కావున ఈపార్లమెంట్ ఎన్నికల్లోనైనా 9ఎంపి సీట్లు బిసిలకే కేటాయించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతాంగపోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో బిసివిద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, జాజుల లింగంగౌడ్, మధుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల్లో ఔషధాల విక్రయాలు

### అతిక్రమించిన యజమానులపై కఠినచర్యలు తీసుకోవాలి

### సిఎం రేవంత్‌కు రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు డా.ఆకుల సంజయ్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు కాపాడే మందులను కూడా యువత మత్తుకు వినియోగిస్తున్న ఘటనలకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో దగ్గు, నొప్పి నివారణ, డిప్రెషన్, మానసిక రుగ్మతలకు ఉపయోగించే కొన్ని రకాల మాత్రలు, ఇంజెక్షన్లు వైద్యుడి ప్రిస్క్రిప్షన్ మేరకు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రంలోని అధిక శాతం మెడికల్ షాపులు ఈ నిబంధనను పాటించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలను 100 శాతం సాధ్యం కావాలంటే చట్టాలన కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందనీ, ఇందుకు అవసరమైన తనిఖీలు జరగడం లేదని అభిప్రాయపడ్డారు. మెడికల్ షాపుల్లో ఔషధాలను రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ వైద్యుడి ప్రిస్క్రిప్షన్‌పై రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మాత్రమే ప్రజలకు అందించాలనీ, దీనికి సంబంధించి మెడికల్ షాపు యజమాని ఔషధ కొనుగోలు, విక్రయ రికార్డులను భద్రపరచాల్సి ఉందనీ, ఈ వివరాలను ఏ మెడికల్ షాపు యజమాని కూడా పాటించడం లేదని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో డ్రగ్స్ అనే పదం వినపడకుండా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రతీ పాఠశాల, కళాశాల స్థాయిలో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ (ఎస్‌పిసి)ని అమలు చేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు సంజయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రతీరోజూ బిజీ బిజీగా గడుపుతున్న జీవితంలో మనం మన ఆరోగ్యాన్ని పట్టించుకోము. అందులో మన ముఖము, జుట్టుల గురించి అయితే అసలు ధ్యాసే ఉండదు. పలువురితో సాగుతున్న క్రమంలో వీటివలన ఎన్నో సమస్యలను ఎదుర్కుంటూ ఉంటాం. ఇతరులతో హేళనలను భరిస్తూ ఉంటాం. ఇకపై ఇలాంటి వాటికి చెక్ పెట్టేలా ఈ అద్భుతమైన బ్యూటీ టిప్స్ మీ కోసమే...



**బార్లీతో మేని మిలమిల...**
ఒక పాత్రలో బార్లీ గింజల పొడిని తీసుకుని అందులో కొద్దికొద్దిగా గోరువెచ్చటి నీళ్లు పోసుకుంటూ ముద్దలా కలుపుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుచేస్తే మచ్చలు, మృత కణాలు తొలగిపోయి చర్మం ప్రకాశవంతంగా తయారవుతుంది.

**మిరియాలతో చుండ్రుకు చెక్ !...**
మిరియాల ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయని అందరికీ తెలుసు. అయితే ఆరోగ్యానికే కాదు జుట్టు సంరక్షణకు సైతం మిరియాలు ఉపయోగపడతాయి. ముఖ్యంగా చుండ్రు సమస్యను చాలా సులువుగా పోగొట్టే సత్తా మిరియాలకు ఉంది. ఇందుకోసం ఒక


## సమస్యతో బాధపడుతున్నారా !



ఉల్లిపాయను తీసుకుని పొట్టు తీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి వీటితోపాటు టేబుల్ స్పూన్ నల్ల మిరియాలు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇలా గ్రైండ్ చేసుకున్న మిశ్రమంనుంచి జ్యూస్‌ను సపరేట్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ జ్యూస్‌లో టేబుల్ స్పూన్ ఆవనూనె, టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ వేసుకుని అన్నీ కలిసేలా బాగా కలుపుకోవాలి. దీంతో ఒక హెయిర్ టానిక్ రెడీ అవుతుంది. ఈ టానిక్‌ను మాడుకు పట్టించి 10 నిమిషాల పాటు మసాజ్ చేసుకోవాలి. గంట తర్వాత మైల్డ్ షాంపూతో శుభ్రంగా తలస్నానం చేయాలి. ఇలా చేస్తే ఎంత తీవ్రంగా ఉన్న చుండ్రు అయినా మాయం అవడంతోపాటు తెల్ల జుట్టు త్వరగా రాకుండా ఉంటుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

## ‘పిచ్’లో మాట్లాడుతున్నారా?

బంధమేదైనా సుదీర్ఘకాలం అరమరికలు లేకుండా కొనసాగితే గొప్పేకదా! నలుగురిలోనూ మనం గౌరవంగా కనిపించటం కంటే ఆవాల్సింది ఏముంది. ఇవన్నీ మీరూ సొంతం చేసుకోవాలా... కొందరు మాట్లాడితే, పోట్లాడినట్లే ఉంటుంది. మరికొందరు చిన్న విషయాన్నీ పెద్దగా అరుస్తూ చెప్పేస్తుంటారు. వినేవాళ్లకు మాత్రం ఎప్పుడెప్పుడు వీళ్ల సంభాషణ ముగిస్తారా అనిపిస్తుంటుంది. మాట్లాడే తీరు ఇలా ఉంటే ఇక ఎవరైనా స్నేహం చేయడానికీ, ముఖ్యంగా జీవితాన్ని పంచుకోవడానికీ ఎలా ఇష్టపడతారు చెప్పండి. ఎవరైతే మాట్లాడేటప్పుడు లో పిచ్‌లో మాట్లాడతారో అటువంటి వారిని అబ్బాయిలు ఇష్టపడతారట. వాళ్లతో కలిసి నడుద్దామనుకుంటారట. ఇక అమ్మాయిలూ గొంతు దగ్గించి మాట్లాడే అబ్బాయిలను చూసి ఇంప్రెస్ అవుతారని తాజా పరిశోధనల్లో వెల్లడైంది. నలభై ఏళ్ల మగవారూ గొంతు తగ్గించి మాట్లాడితే వారిని గౌరవప్రదమైన వ్యక్తులుగా పరిగణిస్తారట. దీన్నిబట్టి అమ్మాయి, అబ్బాయి, ఎవరైనా సరే నిదానంగా, తక్కువ గొంతుతో మాట్లాడే వారినే



ఇష్టపడతారు. అటువటి వారితోనే స్నేహమైనా, పెళ్లయినా, సామాజిక బంధాలైన సుదీర్ఘకాలం కొనసాగించాలనుకుంటారు. మరి మీరు ఎలా మాట్లాడుతున్నారు?

## పిల్లలు, కెరియర్ సమన్వయం

**మాతృత్వం ఓ మధురానుభూతి. కానీ ఆ ప్రయాణంలో శారీరకంగా, మానసికంగా, భావోద్వేగాలపరంగా,** సామాజికంగా మనం ఎదుర్కొనే సవాళ్లనేకం. ఓవైపు తల్లిగా బాధ్యతలు నెరవేరుస్తూ, మరోవైపు కెరియర్‌నీ సమన్వయం చేసుకోవడం అంత తేలికేం కాదు. అందుకే చాలామంది ఉద్యోగినులు ప్రమోషన్లూ, వేతనాల విషయంలో రాజీపడుతున్నారు. కొంతమందైతే అసలు ఉద్యోగాన్నే వదిలేస్తున్నారు. ఈ పరిస్థితినే ‘మదర్‌హుడ్ పెనాల్టీ’గా అభివర్ణిస్తున్నారు నిపుణులు. తొలి బిడ్డ పుట్టిన మొదటి ఏడాది 24 శాతం మహిళలు ఉద్యోగాల్ని వదిలేస్తుంటే, ఐదేళ్ల



తర్వాతా చేరనివారు. 17 శాతం. పదేళ్లయ్యాకా కూడా చేరని మహిళలు 15 శాతమట. ఇప్పుడిప్పుడే భర్తా.. పిల్లల బాధ్యతల్ని పంచుకోవడం సంతోషించదగ్గ విషయమే అయినా, ఆడవాళ్లు చేసే పనిలో మూడో వంతు మాత్రమే చేస్తున్నారట. ఇప్పటికీ చాలామంది మహిళలపై ఇల్లూ, ఉద్యోగంతో పాటు అదనపు పనిభారం ఉంటూనే ఉంటుంది.

నిజానికి అమ్మకాని మహిళలకూ, తల్లులకూ మధ్య వేతనాల్లో ఉండే తేడా ఆడా, మగా వేతనాల్లో ఉండే భేదం కంటే ఎకునకవట. ఎందుకంటే తల్లయిన మహిళ సమర్థవంతంగా పనిచేయలేదనీ, ఎక్కువగా భావోద్వేగాలకు లోనవుతుంటారనీ భావించడమే అందుకు కారణమట. పిల్లల బాధ్యతలతో ఈ ‘మమ్మీట్రాక్’లో పడి చాలామంది మహిళలు తమ సామర్థ్యాల కంటే తక్కువ ఉద్యోగాల్లో సర్దుకు పోతున్నారు. కెరియర్లో ఎదిగే అవకాశాలు పోగొట్టుకుంటు న్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే నిజానికి ప్రభుత్వ విధానాలు మాత్రమే సరిపోవు. ఇంట్లోనూ, సంస్థల ఆలోచనా విధానాల్లోనూ మార్పు రావాల్సి ఉంది. అప్పుడే సమానత్వం సాధించగలం. అమ్మ మోస్తోన్న ఈ శిక్షను తగ్గించగలం.

## గమ్యానికి గమకం



**ఇహపరాలకు సంబంధించిన** విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుతమంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి.. గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం. జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడిద్వారా ప్రాణశక్తి, గరుడుడికి ద్వారా సూక్ష్మ బుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు.

మనిషి భోక్తానుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితే సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం. సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది- అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగ్యంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం.

ఆధ్యాత్మికం

## స్త్రీల కుటుంబ హింస నుంచి కాపాడుతూ..

ప్రతి స్త్రీలో ఒక దుర్గ ఉంటుంది. కాని ఆ దుర్గను అదిమి పెట్టేలా కుటుంబం, సమాజం ఆమెను తీర్చి దిద్దుతాయి. దాంతో తన మీద ఏ అన్యాయం జరిగినా చెప్పలేని స్థితిని చేరుతుంది. నువ్వు దుర్గవి. పోరాడు’ అని చెప్తారు బెంగళూరులోని ‘దుర్గ ఇండియా’ టీమ్ సభ్యులు, ప్రియా వరదరాజన్ అనే యాక్టివిస్ట్ ఏర్పాటు చేసిన ఈ గ్రూప్ స్త్రీలను కుటుంబ హింస నుంచి.. లైంగిక వేధింపుల నుంచి కాపాడటానికి పని చేస్తోంది. వారి పోరాటానికి శక్తినిస్తోంది.



ప్రతి ఒక్కరూ మార్పు కోసం ఎదురు చూస్తారు. మనమే మార్పు కోసం ప్రయత్నిద్దామని ఎందుకు అనుకోరు.. ఎదురు చూస్తూ కూర్చుంటే మార్పు వస్తుందా? అంటారు ప్రియా వరదరాజన్. బెంగళూరులో ‘దుర్గ ఇండియా’ అనే సంస్థ స్థాపించి స్త్రీల సమస్యలపై పని చేస్తున్న ప్రియ ఇటీవల బెంగళూరు మాల్‌లో ఒక వ్యక్తి స్త్రీలను అసభ్యంగా తాకడం గురించి ప్రస్తావిస్తూ ‘పబ్లిక్ ప్లేసుల్లో- బహిరంగ ప్రదేశాల్లోగాని ఆన్‌లైన్‌లోగాని స్త్రీల గౌరవ మర్యాదలకు భంగం కలిగిస్తే అలాంటి వారిపై చర్య తీసుకునేందుకు బాధిత మహిళకు అండగా ఉంటే కలిగే ధైర్యం వేరు. తోటి మహిళలతో వారు చెప్పుకునేవి వేరు అలాంటి వారికి యోగ్యులైన కౌన్సెలర్లతో కౌన్సెలింగ్ చేయించి దిలాసా ఇప్పిస్తాము. అంతేకాదు బాధితులను వెంటబెట్టుకొని- ఆ స్టేషన్‌కుపో ఈ స్టేషన్‌కు పో అనే బాధ లేకుండా బెంగళూరులో వన్ స్టాప్ సెంటర్స్‌లో ఫిర్యాదు చేయిస్తాము. తోడుగా మేమొస్తే బాధితులు ఫిర్యాదు చేయడానికి జంకరు. ఎటొచ్చీ వారికి తోడు నిలిచే స్త్రీల బృందాలు అన్ని చోట్లా ఉండాలి అంటుంది ప్రియ. మగాడు ఎందుకు అలా చేస్తాడు? .... గతంలో సమాజంలో స్త్రీలకు ఏదైనా సమస్య వచ్చి ఆమె బయటకు చెప్పినప్పుడు- ఆమెలో ఏ దోషం ఉందో అన్నట్టుగా నిందను ఆమె మీదే వేసేవారు ఉండేవారు. వారి భావజాలాన్ని మార్చడమే చేయవలసింది. స్త్రీకి ఏదైనా అన్యాయం జరిగినప్పుడు ఆ మగాడు ఆమెతో అలా ఎందుకు చేశాడు అని ఆలోచించేలా చేస్తే సగం మార్పు వచ్చినట్టే. ఇంట్లో, వీధిలో, ఆఫీసులో స్త్రీలు ఆత్మాభిమానంతో ఉండాలంటే మగాళ్లు మారాలి. అందుకు ఒకరోజు సరిపోదు. ఒకరు పని చేస్తే సరిపోదు. ప్రతి ఒక్కరం ఏదో ఒక మేరకు పని చేయాల్సిందే అంటుంది ప్రియ.

**అందరినీ ‘దుర్గ’లుగా మారుస్తూ...** అన్యాయం జరిగితే వెరవకుండా ప్రతిఘటించమని ప్రియ ఆధ్వర్యంలో ‘దుర్గల’ బృందం చైతన్యం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్కూళ్లలో, కాలేజీలలో, బస్తీలలో తిరుగుతూ స్త్రీలకు తమ హక్కులను చట్టపరమైన రక్షణను, సహాయం చేసే బృందాలను తెలుపుతుంది. నేను ఒంటరిదాన్ని కాను అని స్త్రీ అనుకుంటే చాలు.. ఆమె పోరాడగలదు అంటుంది ప్రియ. ఇంత ప్రయత్నం చేసే ప్రియ లాంటి వారి సంఖ్య ఎంత పెరిగితే దుర్గలకు అంత శక్తి పెరుగుతుంది.

**చెలి చిట్కా** పాతబ్రెడ్ పసందుగా వుండేటట్లు చేసేటందుకు పాలతో దాన్ని తుడవండి 15 నిమిషాల సేపు ఒక మితమైన వేడిగల ఓవెన్‌పై పెట్టండి పైపొర పెళపెళ లాడుతుంది రుచిగా ఉంటుంది.

## పోషకాల ఖర్జూరాలు..

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో ‘ఖర్జూరాలు’ తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.



- పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్త పడచ్చు.
- ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.
- ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి, బరువు అదుపులో ఉంచుకోవచ్చు.
- ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ ‘ఎ’ కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.
- క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్ వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.
- ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునేవారికీ మంచి ఫలితాన్నిస్తాయి.
- ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.
- మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.
- ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.
- ఖర్జూరాల్లో ఉండే విటమిన్ ‘బి6’ వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
- శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.
- మూత్రపిండాల్లో ఏర్పడిన రాళ్లు కరగాలంటే ఖర్జూరాల్ని తరచూ తినాలి. అలాగే కొంతమందికి మూత్రం సరిగ్గా రాకపోవడం, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు.. తదితర సమస్యలుంటాయి. ఇవన్నీ ఖర్జూరం తినడం వల్ల తగ్గే అవకాశం ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు.

## వంటలో జాగ్రత్తలు ..

కొన్ని రకాల కూరగాయలు, మాంసం వండే విషయంలో.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకో చూడండి మరి..



**బంగాళాదుంపలు :...** బంగాళా దుంపల్ని మరీ చిన్న చిన్న ముక్కలుగా కోసి ఉడికించకూడదు. అలా చేస్తే వాటిలోని పోషక విలువలు పోతాయి. అందుకే బంగాళాదంపల్ని బాగా కడిగి మధ్యలో చిన్నగా కోసి పొట్టుతో ఉడికించాలి. అలా చేయడం వల్ల దుంపల పొట్టులో ఉండే పీచు పోదు. ఇతర పోషకాలూ అందుతాయి.

**క్యాబేజీ :...** చాలామంది క్యాబేజీని ఉడికించి కూర చేస్తారు. ఇలా ఉడికించినప్పుడు అందులో శరీరానికి మేలు చేసే గుణాలన్నీ వృథాగా పోతాయి. అందుకే దీన్ని ఉడికించేటప్పుడు నీళ్లలో నూనె లేదా కాస్త వెన్న వేయాలి. అప్పుడే పోషకాలు పోవు. క్యాబేజీని అతిగా ఉడికించినా, వేయించినా సల్ఫర్ విడుదలై దాని రుచి మారే ప్రమాదముంటుంది.

**ఉల్లిపాయలు..** సలాడ్లు, బర్గర్లు, శాండ్‌విచ్ వంటి వాటిల్లో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేస్తుంటాం. నిజానికి ఇది మంచి పద్ధతి. పచ్చి ఉల్లిపాయల్లో సల్ఫర్ ఉంటుంది. ఇది జీవక్రియ రేటును పెంచుతుంది. కాబట్టి వాటిని వేయంచకూడదు. వీటిని ఎక్కువ మంట మీద ఉడికిస్తే అందులో ఉండే మాంసకృత్తులు నశించిపోతాయి. ఆరోగ్యానికి హాని చేసే కార్సినోజెనిక్ కాంపౌండ్లు, హెటరో సైక్లిక్ అమైన్స్ విడుదలవుతాయి. అందుకే తక్కువ మంట మీద ఉడికించాలి.

## పావుగంటలో ఛాట్ మసాలా ..



ఛోలే, భేల్‌పురి, ఆలూ ఛాట్, ఫ్రైట్ ఛాట్, సలాడ్, పకోడీలు.. అలా అనేక పదార్థాల్లో ఛాట్ మసాలా వేస్తాం. ఆ రుచీ, వాసన ఎంతగా నోరూరిస్తుందో మనందరికీ తెలిసిందే! ఇంతకీ దాని కొనుక్కోకుండా ఇంట్లోనే చేయలేమా అంటే సంతోషంగా చేసుకోవచ్చు. ఛాట్ మసాలా పౌడర్ చేసేందుకు ధనియాలు, జీలకర్ర పావు కప్పు చొప్పున, ఎండుమిర్చి రెండు, డ్రై జింజర్ పౌడర్ చెంచా, మిరియాలు రెండు టేబుల్ స్పూన్లు, ఏడెనిమిది లవంగాలు, సగం జాజికాయ, ఆమ్‌చూర్ పౌడర్ పావు చెంచా, ఇంగువ అరచెంచా, పుదీనా ముప్పావు కప్పు, చెంచా ఉప్పు తీసుకోవాలి. కడాయిలో పుదీనా ఆకులు వేసి సన్న సెగ మీద వేయించి పళ్లెంలోకి తీయాలి. అదే కడాయిలో జీలకర్ర, ధనియాలు వేయించాలి. అవి తీసి.. మిరియాలు, లవంగాలు, జాజికాయ ఎండు మిర్చి వేసి వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు వీటిని కూడా తీసి పళ్లెంలో వేయాలి. చల్లారాక అన్నిటినీ మిక్సీ జార్‌లో వేసి.. డ్రై జింజర్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, ఇగువ, ఉప్పు జతచేసి గ్రైండ్ చేస్తే ఘుమఘుమలాడే ఛాట్ మసాలా పౌడర్ రెడీ.

## చెరకు రసంతో చర్మ కాంతి !

ఎండగా ఉన్నప్పుడు రోడ్డు పక్కన కనిపించే చెరకు రసం బండిని చూస్తే అమృతం దొరికినంత ఆనందమేస్తుంది కాస్తంత అల్లం, నిమ్మరసం తగిలించిన తాజా చెరకు రసం తాగితే అలసట, నీరసం మాయమై శరీరం శక్తిని పుంజుకుంటుంది. ఇలా ఆరోగ్యానికే కాదు. అందానికి, కేశ సౌందర్యా నికి కూడా రసం మేలు చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు.

★ చెరకురసంలో ముల్తానీ మట్టిని కలిపి పేస్ట్‌లా చేసుకుని ముఖానికి పట్టిస్తే చర్మంపై ఉన్న నల్లమచ్చలు తొలగిపోతాయి. ఇందులో ఉండే సమ్మేళనాలు చర్మకణాలను పునరుత్తేజితం చేస్తాయి.
★ చెరకు రసంలో తేనె కలిపి పావుగంట పాటు చర్మానికి మర్దన చేయాలి. తర్వాత ఇరవై నిమిషాల పాటు ఉంచి కడిగేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది.
★ కాఫీపొడికి కాస్త చెరకురసాన్ని చేర్చి స్క్రబ్‌లా ఉపయోగిస్తే చర్మం కాంతులీనుతుంది.
★ నిమ్మరసం, యాపిల్ జ్యూస్, ద్రాక్ష రసం, కొబ్బరి పాలు, చెరకు రసం.. వీటన్నింటినీ సమపాళ్లలో తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉన్న మొటిమలు, మచ్చలు తొలగిపోయి మేనికి మెరుపు వస్తుంది.



★ చర్మాన్ని యవ్వనంగా, బిగుతుగా ఉంచడానికి మామూలు ఐస్‌క్యూబ్‌ల కన్నా చెరకు రసంతో తయారు చేసుకున్న ఐస్ క్యూబ్‌లను వాడితే రెట్టింపు ఫలితాలుంటాయి.
★ బొప్పాయి గుజ్జులో చెరకు రసాన్ని కలిపి పట్టించడం వల్ల చర్మం బిగుతుగా తయారవుతుంది.
★ నాలుగు చెంచాల చెరకు రసానికి రెండుచెంచాల నెయ్యి చేర్చి, చర్మానికి మర్దన చేస్తే ఎండ వల్ల కమిలిన చర్మం తిరిగి కొత్త నిగారింపును సంతరించుకుంటుంది.
★ లీటరు నీటిలో గుప్పెడు పుదీనా ఆకులు, పావు లీటరు చెరకు రసం కలిపి, మరిగించి ఆవిరి పట్టుకుటే చర్మం తేటగా తయారవుతుంది.
★ ఎటువంటి పదార్థాలూ కలపకుండా ప్యూర్ చెరకు రసాన్ని ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు చర్మానికి పట్టిస్తే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.

**కురులకు కొత్త కళ..**
★ ప్రతిరోజూ చెరకు రసం తాగడం వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.
★. చెరకు రసాన్ని కుదుళ్లకు పట్టించి గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే పొడిబారిన జుట్టు తిరిగి పట్టులా మెరుస్తుంది.
★. చెరకు రసం జుట్టుకు సహజమైన కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.

## కారం ఎక్కువ తింటే?

కారం బాగా తగ్గించండి. లేదంటే అల్సర్లు, ఎసిడిటీ లాంటి సమస్యలు వస్తాయనే హెచ్చరికలు విని భయపడుతుంటాం కదూ! అందులో నిజం లేదని కాదు. కానీ హార్వర్డ్స్ టి.హెచ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఏడేళ్ల దాదాపు 5 లక్షల మంది మీద జరిపిన అధ్యయనంలో స్పైసీ ఫుడ్ తినేవారికి ఆయుర్దాయం ఎక్కువని తేలింది. అలాగని మరీ ఎక్కువ కారం తిని సమస్యలు కొనితెచ్చుకోకండి.



# గవాస్కర్ ట్రోఫీలో పెరిగిన మరో టెస్టు




## బిసిసిఐ, క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం

## ఈ యేడాది నవంబరు చివరిలో టెస్టు సిరీస్‌కు అవకాశం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** క్రికెట్ హిస్టరీలోనే రెండు దేశాల మధ్య జరిగే టెస్ట్ సిరీస్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటువంటి సిరీస్‌లలో విజయం సాధించడం అంటే ఆయా దేశాల క్రికెట్ జట్లు ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. అటువంటి సిరీస్‌కు చెందిన భారత్-ఆస్ట్రేలియా మధ్య ఈ ఏడాది చివర్లో జరిగే మార్క్యు బోర్డర్ గవస్కర్ ట్రోఫీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకూ భారత్-ఆస్ట్రేలియా మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగేవి. కాని తాజాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), క్రికెట్ ఆస్ట్రేలియా సంయుక్తంగా ఈ సిరీస్‌పై కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక నుండి ఈ సిరీస్ రింద 4 మ్యాచ్‌లు కాకుండా అదనంగా మరో మ్యాచ్‌తో కలిపి మొత్తం 5 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించాయి. దీంతో 1991-92 సీజన్ తర్వాత మొదటిసారిగా ఈ ఏడాది చివర్లో భారత్, ఆస్ట్రేలియా సిరీస్‌లో భాగంగా ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. 2024-25 సిరీస్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే విడుదల కానుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు చేసిన పోస్టులో 1991-92 తర్వాత మొదటిసారిగా, ఆస్ట్రేలియా, భారత్ టెస్టుల సిరీస్‌లో పోటీపడతాయని పేర్కొంది. బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ఎక్స్‌టెండెట్ సిరీస్ 2024-25 హోమ్ సమ్మర్ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని వెల్లడించింది. ఇక భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు జెక్రటరీ జే షా, క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ మైక్ బైర్డ్‌లు సంయుక్తంగా మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో 'మేము అత్యంత గౌరవంగా భావించే భారత్ క్రికెట్ జట్టు, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు మధ్య జరిగే టెస్ట్ క్రికెట్ గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడంలో అకింత భావంలో స్థిరంగా ఉందన్నారు. టెస్ట్ క్రికెట్ అభివృద్ధికి, మరింత ప్రాధాన్యం కల్పించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా, బిసిసిఐ కలిసి కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగానే బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పెంచాం. టెస్టు క్రికెట్ లెగసీని విస్తరించడానికి, దాని వారసత్వాన్ని నిలబెట్టడానికి కృషి చేస్తున్నాం, మా రెండు గొప్ప క్రికెట్ దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ ఉత్సాహం కారణంగా బోర్డర్ గవస్కర్ ట్రోఫీని ఐదు టెస్టులకు పొడిగించినందుకు సంతోషంగా ఉన్నాం' అని స్పష్టం చేశాయి. కాగా 2018-19, 2020-21లో ఆడిన చివరి నాలుగు సిరీస్‌లలో టీమ్ ఇండియా విజయం సాధించింది. ఇందులోరెండు సార్లు ఆస్ట్రేలియా గడ్డపైనే కంగారూలను ఓడించడం విశేషం. అయితే గత ఏడాది లండన్‌లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆసిస్ భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రారంభ టెస్టుకు పెర్త్ ఆతిధ్యం ఇవ్వనుంది. క్రికెట్ ఆస్ట్రేలియా పూర్తి షెడ్యూల్ ఇంకా ప్రకటించ లేదు. కానీ ఈ సంవత్సరం నవంబరు నెల చివరిలో సిరీస్ ప్రారంభమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.



# తొలి టీమిండియా ప్లేయర్‌గా కోహ్లీ

## అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న రికార్డ్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17లో దూకుడుగా ఆడిన కోహ్లీ మరో రెండు రికార్డులను సాధించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచుతోనే అత్యధిక క్యాచ్‌లు అందుకున్న టీమ్ ఇండియా ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ దంచేశాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. బెయిర్ స్టో బాదిన క్యాచ్‌ను అందుకోవడంతో ఈ మార్కును సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అత్యధికంగా 173 క్యాచ్‌లు అందుకున్న టీమిండియా ప్లేయర్‌గా అవతరించాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్ మరో క్యాచ్‌ను కూడా పట్టుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డ్ టీమ్ ఇండియా మాజీ ప్లేయర్ సురేశ్ రైనా పేరిట ఉండేది. టీ 20 క్రికెట్‌లో అతడు 172 క్యాచ్‌లు పట్టుకున్నాడు. అయితే ఇప్పుడు తాజా మ్యాచ్‌తో సురేశ్ రైనా ఆల్ టైమ్ రికార్డును విరాట్ బ్రేక్ చేసినట్లయింది. ఇక రైనా తర్వాత హిట్ మ్యాన్ రోహిత్ శర్మ 167 క్యాచ్‌లు పట్టుకున్న మూడో వ్యక్తిగా ఉన్నాడు. కాగా టీ 20లో అత్యధికంగా 100 సార్లు 50 ప్లస్ రన్స్ చేసిన తొలి టీమ్ ఇండియా క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా ప్రపంచ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన జాబితాలో కోహ్లీ మూడో స్థానంలో నిలిచాడు. తొలి స్థానంలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (110) ఉండగా, ఆ తర్వాతి స్థానంలో డేవిడ్ వార్నర్ (109) కొనసాగుతున్నాడు.

# ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరే జట్లు ఇవే




## పాయింట్ల పట్టికలో తొలి ఐదు జట్లు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, సీజన్ 17కు సంబంధించి ఆరు మ్యాచ్‌లు ముగిశాయి. అన్ని జట్లూ ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఒక రకంగా చెప్పాలంటే మంగళవారం నుండి రెండో రౌండ్ ఆరంభమవుతున్నట్లే. ఈ పరిస్థితుల మధ్య ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌పై అంచనాలను వేస్తున్నారు. ఒక్కో జట్టు ఒక్కో మ్యాచ్ అడిన నేపధ్యంలో అవి ఆడిన తీరు, గెలిచిన విధానం, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాల్లోనూ ఆయా జట్ల ప్లేయర్లు చూపిన ప్రతిభ ఆధారంగా ప్లే ఆఫ్స్ చేరే జట్ల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయని అంచనాలు కడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ పూర్తయిన మ్యాచ్‌ల్లో లీగ్స్ దశ ముగిసే సరికి పాయింట్ల పట్టికల్లో జట్లు పరిస్థితి ఎలా ఉందనేది వెల్లడవుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌పై పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌పై రాజస్థాన్ రాయల్స్, మ ఉంబై ఇండియన్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించాయి. వీటిని ఆధారంగా చేసుకుని పాంట్ల పట్టిక ఎలా ఉందనే విషయానికి వస్తే రాజస్థాన్, చెన్నై, పంజాబ్, గుజరాత్, కోల్‌కతా జట్లు ఒక్కో మ్యాచ్ గెలిచినప్పటికీ మెరుగైన రన్ రేటు కారణంగా రాజస్థాన్ రాయల్స్ జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుతానికి +1 నెట్ రన్ రేటు ఒక్క రాజస్థాన్‌కు మాత్రమే ఉంది. +0.77 రన్ రేటు ఉన్న చెన్నై రెండో స్థానంలో, +0.45 రన్ రేటు ఉన్న పంజాబ్ మూడో స్థానంలో, +0.30 రన్ రేటు ఉన్న గుజరాత్ నాలుగో స్థానంలో, +0.20 రన్‌రేటు ఉన్న కోల్‌కత్తా ఐదో స్థానంలో ఉన్నాయి. ఈ ఐదు జట్లు ఖాతాలో రెండేసి పాయింట్ల చొప్పున ఉన్నాయి. ఇక ఆ తర్వాత ఆరో స్థానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఏడో స్థానంలో ముంబై ఇండియన్స్, 8వ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్, 9వ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, చివరిదైన 10వ స్థానంలో లక్నో సూపర్ జెయింట్స్ ఉన్నాయి. ఈ ఐదు జట్లు తమ తొలి మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాయి. కాగా రానున్న మ్యాచ్‌ల ఫలితాలను బట్టి పాయింట్ల పట్టికలో మార్పులు జరగనున్నాయి.



# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో దీప్తికి పసిడి పతకం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** భారత ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు అథ్లెట్ జి వాంజీ దీప్తి పసిడి పతకంతో మెరిసింది. బెంగుళూరు వేదికగా జరుగుతున్న 6వ పారా అథ్లెటిక్స్ ఇండర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణలోని ఖమ్మంకు చెందిన యువ అథ్లెటిక్ దీప్తి 400 మీటర్ల పరుగును 1 నిముషం 2 సెకన్లలో పూర్తి చేసి ప్రధమ స్థానంలో నిలిచింది. దీప్తికి ఇది వ్యక్తగత అత్యుత్తమ ప్రదర్శన. ఇదే రేసులో పోటీపడ్డ ఒడిశాకు చెందిన జయంతి బెహెర్ రజతం, హరియాణా అథ్లెటిక్ భువీ అగర్వాల్ కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. కాగా పురుషుల డిస్కస్‌త్రో ఎఫ్ 37 విభాగంలో రవికిరణ్ కాంస్య పతకం దక్కించుకున్నాడు.

# వాణిజ్యం

# 'వృద్ధి'లో పొరబాట్లు చేస్తున్న భారత్: రఘురామ్ రాజన్

**ముంబై, మార్చి 26:** భారత్ తన ఆర్థిక వ్యవస్థకు సంబంధించి అతిగా ప్రచారం చేస్తూ, దాని హైప్‌ను నమ్మి చాలా పొరపాటు చేస్తుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బలమైన ఆర్థిక వ్యవస్థగా మారడానికి ముందు భారత్ గణనీయమైన నిర్మాణసమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఎదుర్కోవాల్సిన అతిపెద్ద సవాలు, శ్రామికశక్తి, నైపుణ్యాలను మెరుగుపరచడం అని రాజన్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. 1.4 బిలియన్ జనాభాలో సగానికి పైగా 30 యేళ్లలోపు ఉన్న దేశంలో యువత ఉపాధి కోసం ఎక్కువగా కష్టపడుతున్నారు. భారత్ చేసే పెద్ద తప్పు ఏమిటంటే హైప్‌ను నమ్మడం. చాలా సంవత్సరలు కష్టపడితేనే భారత్ బలమైన అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా మారుతుందని ఆయన అన్నారు. అలాగే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని కొట్టిపారేశారు. దేశంలో యువ జనాభా పెరుగుతుంది. ముందుగా వారు ఉపాధి పొందడానికి కావాల్సిన సదుపాయాలు అందించాలి. ఆ తర్వాత శ్రామికశక్తికి ఉద్యోగాలు కల్పించాలని ఆయన అన్నారు. కరోనా కారణంగా భారతీయ పాఠశాల పిల్లలచదువు సామర్థ్యం 2012 కంటే ముందు స్థాయికి పడిపోయింది. మూడో తరగతి విద్యార్థులలో 20.5 శాతం మంది మాత్రమే రెండో తరగతి పాఠాన్ని చదవగలరని ఆయన అన్నారు. భారత దేశంలో అక్షరాస్యత రేట్లు వియత్నాం వంటి ఇతర ఆసియా దేశాల కంటే తక్కువగా ఉన్నాయి. దీనిని పెంచడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే భారత్ స్థిరమైన ప్రాతిపదికన 8శాతం వృద్ధిని సాధించడానికి చాలా ఎక్కువ కష్టపడాల్సి ఉందని రాజన్ అన్నారు. బడ్జెట్‌లో ఉన్నత విద్య కోసం కంటే చిప్‌ల తయారీకి రాయితీలపై ఎక్కువ ఖర్చు చేయాలని మోడీ ప్రభుత్వం చేసిన విధానాలు తప్పు అని రాజన్ అన్నారు. భారత్‌ను సెమీ-కండక్టర్‌ను గమ్యస్థానంగా మార్చడానికి వ్యాపారాలకు 760 బిలియన్ రూపాయలు రాయితీలు ఇవ్వగా, అదే ఉన్నత విద్య కోసం మాత్రం 476 బిలియన్ రూపాయలను కేటాయించారు. విద్యా వ్యవస్థను చక్కదిద్దే పని చేయకుండా చిప్‌ల తయారీ వంటి ఉన్నతమైన ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఉన్నత విద్య ద్వారా ఆ పరిశ్రమలకు అవసరమైన మంచి ఇంజినీర్లను తయారు చేయవచ్చని ఆయన అన్నారు. విద్యను మెరుగుపరచడంతో పాటు, అసమానతను తగ్గించడం, శ్రమతో కూడిన ఉత్పత్తిని పెంచడం వంటి అనేక విధాన ప్రాధాన్యతల ద్వారా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా రాజన్ అన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 361పాయింట్లు నష్టపోయి 72,470 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 92 పాయింట్లు కోల్పోయి 22,004 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, ఎల్అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5శాతం తగ్గగా, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్ 0.5-1శాతం పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం పెరిగి స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ బోర్డు నిర్మాణాత్మక మంత్లీ మేనేజ్‌మెంట్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌నుసంస్థాగతీకరించింది. 3ఎం ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం ఎండి అండ్ సిఇఒ ప్రతిపాదించిన 20శాతం ఎబిటా మార్జిన్‌తో సహా కీలక పనితీరు కొలమానాలను సాధించడానికి నిర్వహణ బృందానికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిసింది. యూకే డాలరుతో రికవరీ, ముడి చమురు ధరల పెరుగుదల అంచనాలతో రూపాయి ప్రతికూల వాతావరణం నెలకొంది.



# అదానీ చేతికి గోపాల్‌పూర్ పోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 26:** గోపాల్‌పూర్ పోర్టును అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్‌కు విక్రయించినట్లు షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మంగళవారం ప్రకటించింది. తమ ఆస్తుల నగదీకరణ ప్రణాళికలో భాగంగా రూ.3,350 కోట్ల విలువ వద్ద దీన్ని అమ్మినట్లు చెప్పింది. ఒడిశాలో నిర్మాణ దశలో ఉన్న ఈ నౌకాశ్రయాన్ని ఎస్‌పి గ్రూప్ 2017లో కొనుగోలు చేసింది. గోపాల్‌పూర్ పోర్టు వార్షిక సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులు. గ్రీన్‌ఫీల్డ్ ఎల్ఎన్‌జి రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ ఏర్పాటుకు ఇటీవలే పెట్రోనెట్ ఎల్ఎన్‌జితో ఈ రేవు ఒప్పందం కుదుర్చుకుంది. దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో నగదు ప్రవాహాన్ని సమకూరుస్తుందనే అంచనాలున్నాయి. గత కొన్ని నెలల్లో నౌకాశ్రయాల నుంచి ఎస్‌పి గ్రూప్ పెట్టు బడులను ఉపసంహరించుకోవడం ఇది రెండోసారి. గతంలో మహారాష్ట్రలోని ధరమ్‌తర పోర్టును రూ.710 కోట్లకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కు విక్రయించింది. దీన్ని 2015లో కొనుగోలు చేసి వార్షిక సామర్థ్యాన్ని ఒక మిలియన్ టన్నుల నుంచి 5 మిలియన్ టన్నులకు పెంచింది. రుణాలను తగ్గించుకొని కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడంలో ఈ పెట్టుబడుల ఉపసంహరణలు కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నామని ఎస్‌పి గ్రూప్ అధికార ప్రతినిధి తెలిపారు. తద్వారా భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా తమ కీలక వ్యాపారాలపై దృష్టిసారించే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ గ్రూప్‌పై దాదాపు 20వేల కోట్ల రూపాయల రుణభారం ఉందని అంచనా.



# గెయిల్ తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ షురూ!

**ముంబై, మార్చి 26:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని సహజ వాయువు కంపెనీ గెయిల్ ఇండియా లిమిటెడ్ తన మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. సంబంధిత వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, ఇది ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విజయపూర్ కాంప్లెక్స్‌లోని గ్రీన్-హైడ్రోజన్ ఉత్పత్తి యూనిట్ కోసం 10 మెగావాట్ల ప్రోటాన్ ఎక్ఛేంజ్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్‌ను కెనడా నుంచి దిగుమతి చేసుకున్నట్లు వారు తెలిపారు. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్న తరుణంలో వాటిని కూడా పూర్తి చేసిన తర్వాత వచ్చే నెలలో ఉత్పత్తి ప్రారంభిస్తామని వారు అన్నారు. ఈ ప్లాంట్ నుంచి రోజుకు సుమారు 4.3 మిట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇది విలువలో 99.999 శాతం స్వచ్ఛత, పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తుంది. భారత్ 2030 నాటికి వార్షిక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 మిలియన్ టన్నులకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# వేసవిలో దేశీయంగా వారానికి 24,257 విమాన సర్వీసులు

**ముంబై, మార్చి 26:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విమానయాన సంస్థలు భారీ స్థాయిలో సర్వీసులు అందించడానికి సిద్ధమయ్యాయి. మార్చి 31 నుంచి అక్టోబరు 26 వరకు 2024 యేడాదికిగాను సమ్మర్ షెడ్యూల్‌ను ప్రకటించాయి. దేశీయంగా ఈ నెల 31 నుంచి వారానికి 24,275 చొప్పున విమాన సర్వీసులు నడపనున్నట్లు ప్రకటించాయి. గతంతో పోలిస్తే ఇది 6శాతం అధికమని ఏవియేషన్ రెగ్యులేటర్ డిజిసిఎ వెల్లడించింది. ఇండిగో, ఎయిరిండియా, విస్తారాలు అత్యధికంగా విమానసర్వీసులు నడవనుండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసుల సంఖ్యను తగ్గించుకుంటుంది. ఈ సమ్మర్ సీజన్‌లో దేశీయ విమానయాన సంస్థలు అమెరికాతోపాటు బ్రిటన్, ఉబ్బెకిస్తాన్, మాల్దీవ్స్, జార్జియా వంటి ఇతర దేశాలకు విమాన సర్వీసులు నడపనున్నట్లు తెలిపాయి. దేశంలోని 27 విమానాశ్రయాల నుంచి అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు అందుబాటులో ఉంటాయి. వారానికి 1,922 అంతర్జాతీయ సర్వీసులు ప్రయాణికులకు సేవలందిస్తాయి. అందులో భాగంగా ఈ నెల 28 నుంచే ఆకాశ ఎయిర్ అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు ప్రారంభించనుంది. ఇండిగో ఈ సీజన్‌లో 13,050 విమాన సర్వీసులను నడపబోతున్నట్లు తెలిపింది. ఎయిరిండియా 2,278, విస్తారా 2,324, ఆకాశ ఎయిర్ 903 సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. అంతర్జాతీయ రూట్‌లో ఎయిరిండియా 455 విమానాలు నడపనుండగా, ఇండిగో 731, విస్తారా 184కి పెంచుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసులను 1,657కి కుదించింది. ఈ సీజన్ నుంచి కొత్తగా అజామ్‌గఢ్, అలిగఢ్, చిత్రకూట్, గోండియా, జలగాన్, మోరదాబాద్, పిథోర్‌గర్ విమానాశ్రయాలు అందుబాటులోకి రానున్నట్లు తెలిసింది.



# భారతీ హెగ్జాకామ్ రూ.4,275 కోట్ల సమీకరణ

**న్యూఢిల్లీ, మార్చి 26:** భారతీఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ 'భారతీ హెగ్జాకామ్' ఐపిఒ ధరల శ్రేణిని రూ.542-570గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.4,275 కోట్లు సమీకరించనుంది. ఈ పబ్లిక్ ఆఫర్ ఏప్రిల్ 3న ప్రారంభమై 5న ముగియనున్న విషయం విదితమే. యాంకర్ ఇన్వెస్టర్లు ఏప్రిల్ 2న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీ హెగ్జాకామ్ ఐపిఒనే మొదటిది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద జరగనుంది. దీంతో ఐపిఒ ద్వారా సమీకరించే నిధులేమీ కంపెనీకి చెందబోవు. ఒఎఫ్ఎస్‌లో భాగంగా 7.5 కోట్ల షేర్లను వాటాదారు 'టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా' (టిసిఐఎల్) విక్రయించనుంది. ఈ సంస్థలో 70 శాతం వాటా భారతీ ఎయిర్‌టెల్‌కు, 30శాతం టిసిఐఎల్‌కు ఉన్నాయి. ఐపిఒలో 75శాతం షేర్లను అర్హతగలసంస్థాగత కొనుగోలుదారులకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820తో 26 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోకంపెనీ ఆదాయం రూ.6,719.20 కోట్లుగా, పన్నేతర లాభం రూ.549 కోట్లుగా నమోదైంది. రాజస్థాన్, ఈశాన్యరాష్ట్రాల టెలికం సర్కిళ్లలో భారతీ హెగ్జాకామ్ మొబైల్, ఫిక్స్డ్ లైన్ టెలిఫోన్, బ్రాడ్ బ్యాండ్ సేవలు అందిస్తోంది. ఐపిఒ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, యాక్సిస్‌కేపిటల్, బిఒబి కేపిటల్ మార్కెట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ వ్యవహరిస్తున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.